అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శనివారం 10-2 -2018
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 4 సంచిక : 43 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar, Mahaboobnagar, Warangal | www.navatelangana.com | 12 + 16 పేజీలు వెల : 5.00

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

ఆరోగ్య సూచీలో
కేరళదే అగ్రస్థానం



అన్నింటికన్నా చివర యూపీ

- 'నిటి ఆయోగ్' వెల్లడి
- తెలంగాణకు 11వ, ఏపీకి 8వ స్థానం
- జూన్‌లో జిల్లా హాస్పిటల్స్ ర్యాంకులు

న్యూఢిల్లీ : మనిషి ఏది సాధించాలన్నా ముందు ఆరోగ్యవంతుడై ఉండాలి. ఆరోగ్యవంతమైన సమాజం అన్నింటా ముందుకు నడుస్తుంది. ఈ విషయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు కేరళ ఆదర్శంగా నిలుస్తోంది. నిటి ఆయోగ్ విడుదల చేసిన ఆరోగ్య సూచీలో కేరళ మొదటిస్థానంలో నిలబడింది. ఆ తర్వాత స్థానాల్లో పంజాబ్, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలున్నాయి. ప్రజారోగ్యంలో అన్నింటికన్నా ఉత్తరప్రదేశ్ దారుణంగా వెనుకబడి ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా 8, 11 స్థానాల్లో ఉన్నాయి. రాజస్తాన్, బీహార్, ఒడిశా రాష్ట్రాలో ప్రజా ఆరోగ్య వ్యవస్థ దారుణంగా దెబ్బ తిన్నదని, ఆరోగ్య సూచీలో ఈ రాష్ట్రాలు ఆఖరున నిలబడ్డాయని 'నిటి ఆయోగ్' తాజా నివేదిక వెల్లడిచేసింది. 'హెల్తీ స్టేట్స్, ప్రోగ్రెసీవ్ ఇండియా : రిపోర్ట్ ఆన్ ర్యాంక్ ఆఫ్ స్టేట్స్, యూటీ' పేరుతో శుక్రవారం నివేదికను విడుదల చేశారు. నవజాత శిశుమరణాల రేటు, ఐదేండ్లలోపు పిల్లల మరణాల రేటు తక్కువగా ఉన్న రాష్ట్రాలకు, ఇమ్యునైజేషన్ 9లో



గుంజుకున్నరు



భూమికి పరిహారం ఇవ్వకుండానే సబ్‌స్టేషన్ పనులు

భూమి గుంజుకుని.. ఉపాధిని దెబ్బతీసి నోటికాడి బువ్వ లాగేసుకున్నరు.. పరిహారం ఇవ్వకుండానే సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు మొదలెట్టారు.. బావుల్ని పూడ్చేసి, తోటల్ని ధ్వంసం చేసి, పంట చేన్లను తొలగించారు. ట్రాన్స్‌కో భూపరిహారం నిధులు ఇచ్చినా తమ వద్దే అట్టిపెట్టుకున్న రెవెన్యూ అధికారులు.. నిర్వాసితులకు మాత్రం నెల రోజుల్లో చెల్లిస్తామని నమ్మబలికి.. ఇప్పుడేమో అసైన్డ్ భూములపై ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చాకే అంటూ నాన్చుతున్నారు. దీంతో కడుపుమండిన నిర్వాసితులు పనులను అడ్డుకుంటే పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదీ జనగామ జిల్లా కేంద్రంలో సబ్‌స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన పేదల దీనస్థితి.



- ట్రాన్స్‌కో జమచేసినా.. రెవెన్యూ శాఖ కాలయాపన
- 'అసైన్డ్'పై క్లియరెన్స్ వచ్చాకే..: అధికారులు
- పనులను అడ్డుకొని భూనిర్వాసితుల ఆందోళన
- పోలీసులచే భయభ్రాంతులకు గురిచేసే యత్నం

నవతెలంగాణ-జనగామ ప్రతినిధి

జనగామ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో వడ్లకొండ శివారు చంపక్‌హిల్స్ వద్ద గల సర్వే నెంబర్127,128లో పేదల భూములున్నాయి. ఇక్కడ రూ.800 కోట్లతో 400 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. సబ్ స్టేషన్ నిర్మాణ పనుల్ని టిఎస్ ట్రాన్స్‌కో కంపెనీ దక్కించుకుంది. పై రెండు సర్వే నెంబర్లలో 95 ఎకరాల భూమిని సేకరించారు. ఈ భూముల విలువ ఎకరాకు రూ.10లక్షలకు పైగానే ఉంది. అయితే, 95 ఎకరాల్లో 81 ఎకరాలు అసైన్డ్ భూమి. దీనిని 40 ఏండ్ల కిందటే ప్రభుత్వం పేదలకు ఇవ్వగా వారు సాగులో ఉన్నారు. బావులు తవ్వుకొని, బోర్లు వేసుకొని పంటలు పండిస్తున్నారు. భూములపై రుణాలూ పొందారు. అయితే, భూనిర్వాసితులకు పరిహారం చెల్లించడం కోసం రాష్ట్ర విద్యుత్ శాఖ 7కోట్ల 14లక్షల 56వేల రూపాయలు రెవెన్యూ శాఖ పేర డిపాజిట్ చేసింది. అసైన్డ్ భూముల కావడం వల్ల పరిహారం ఇవ్వాలా? వద్దా అనేది తేల్చాలని రెవెన్యూ 9లో

'నీట్' ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

- ఆన్‌లైన్‌కు ఆఖరుతేదీ మార్చి 9
- మే 6న పరీక్ష

న్యూఢిల్లీ : జాతీయ అర్హత పరీక్ష (నీట్) ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారి www.cbseneet.nic.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ ఏడాది నీట్ పరీక్ష మే 6న నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ మార్చి 9, రాత్రి 11.50 గంటలవరకూ ఉంటుందని సీబీఎస్ఈ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. మార్చి 10, 9లో





పాస్ పుస్తకాలపై నా ఫొటో వద్దు

- ముదురు ఆకుపచ్చ రంగులో పాస్ పుస్తకాలు: సీఎం



వివరాలు 9లో

రైతుకు అండగా..

ఏప్రిల్ 1 నుంచి మే 15 వరకు

- మారిన పెట్టుబడి పథకం చెక్కుల పంపిణీ షెడ్యూల్: మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ ఏడాది రాబోయే ఖరీఫ్ సీజన్ పురస్కరించుకొని ఏప్రిల్1 నుంచి మే 15 వరకు పెట్టుబడి రాయితీ పథకం కింద ఎకరానికి రూ.4వేల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రబీ సీజన్‌లో మరో 4 వేల రూపాయలను అందించనున్నారు. తొలుత మే 2 నుంచి రైతులకు ఈ ప్రోత్సాహకం అందించాలనుకున్నప్పటికీ రైతుల సౌకర్యార్థం ఇంకా ముందుగా ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో వ్యవసాయ శాఖ సహకారంతో సీఐఐ ఆధ్వర్యంలో అగ్రిటెక్ సౌత్ 2018 పేరిట మూడు రోజులపాటు జరగనున్న 2వ దక్షిణాది సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ వి. ప్రవీణ్‌రావు, అగ్రిటెక్ సౌత్


మంత్రి పోచారం

చైర్మెన్ అనిల్‌కుమార్, సీసీఐ జాతీయ నీటి వనరుల కమిటీ చైర్మెన్ రమేష్‌దాట్ల, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, విశ్రాంత శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి రైతులు, యువరైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం మంత్రి పోచారం అగ్రిటెక్ సౌత్ యాంత్రిక ప్రదర్శనను ప్రారంభించారు. ఏర్పాటైన 100కుపైగా స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి వ్యవసాయ పంట గింజకు లాభసాటి ధర లభించే రీతిలో కేంద్రం కనీస 9లో

అక్రమాలు నిజమే..

స్పోర్ట్స్‌కోటాలో మెడికల్ సీట్ల వ్యవహారం

- పనిఒత్తిడితోనే తప్పుచేశారట..!
- సర్కారుకు నివేదిక ఇచ్చిన విచారణ కమిటీ
- నివేదికను తొక్కిపెట్టిన ఉన్నతాధికారులు

నవతెలంగాణ ఎఫెక్ట్



వివరాలు 9లో

ఇది రాజకీయ అహం

మీలా మేమూ మాట్లాడగలం...కానీ...

- ఎదుటి వారిని చులకన చేస్తే ఉన్నతులు కాబోరు : కేటీఆర్‌కు జానా చురకలు
- ఎవరెన్ని సవాళ్లు విసిరినా అధికారం కాంగ్రెస్‌దే...
- కొత్త రాజకీయ పార్టీలను స్వాగతిస్తున్నాం


జానారెడ్డి

వివరాలు 9లో

త్రిపురలో సీపీఐ(ఎం) కార్యాలయంపై దాడి

- దౌర్జన్యం వెనుక బీజేపీ హస్తం
- ఐదుగురికి గాయాలు

వివరాలు 6లో


సురవరం

తెలంగాణకు న్యాయం జరిగేలా పోరాడండి

- టీఆర్ఎస్ ఎంపీలకు సురవరం సూచన
- విభజన హామీలపై స్పష్టతలేని మోడీ ప్రసంగం

వివరాలు 9లో

సిట్ దర్యాప్తు చేయాలి

- జస్టిస్ లోయా మృతిపై కాంగ్రెస్, సీపీఐ(ఎం) సహా 15 పార్టీల డిమాండ్
- రాష్ట్రపతిని కలిసిన 114మంది ఎంపీల బృందం

వివరాలు 2లో



ఈ ఆగ్రహ జ్వాలలు చల్లారాకా ఫోన్ చేయండి.. తిరిగి వచ్చేస్తా..బాయ్..టాటా..!!

మంత్రికి చేదు అనుభవం


జైట్లీతో లక్ష్మారెడ్డి, ఎంపీలు

లాబీలో లక్ష్మారెడ్డికి అపాయింట్‌మెంట్

- ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ నిర్వాకం
- ఎయిమ్స్‌కు నిధులు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

తెలంగాణకు ఏడాది కిందట ప్రకటించిన ఎయిమ్స్‌కు నిధులు కేటాయించాలని విన్నవించేందుకు హస్తినకు వచ్చిన వైద్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డికి ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్ లాబీలో అపాయింట్‌మెంట్ ఇవ్వటం చర్చనీయాంశమైంది. సాధారణంగా ఎంపీలు సైతం తమ రాష్ట్ర అంశాలను నివేదించేందుకు వస్తే పార్లమెంట్‌లోని మంత్రుల కార్యాలయంలో కలవడం ఆనవాయితీ. కానీ అందుకు విరుద్ధంగా ఒక రాష్ట్ర మంత్రిని జైట్లీ లాబీలో కలవడం గమనార్హం. రాష్ట్ర పెండింగ్ అంశాలను నివేదించేందుకు ఢిల్లీ వస్తున్న రాష్ట్ర మంత్రులకు కేంద్రమంత్రులు సరైన గౌరవం ఇవ్వడం 9లో

కేంద్రం ముందు అడుక్కోం..: కేకే

వివరాలు 9లో



నిండుసభలో ప్రధానమంత్రే...

- దేశంలో స్త్రీల పరిస్థితి ఊహించుకోవచ్చు : కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరీ

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

ఎన్డీయే పాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దేశ ప్రధానమంత్రే నిండు సభలో మహిళా సభ్యులను కించపరిచే దుస్థితి నెలకొందని కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరీ విమర్శించారు. 'మహిళలను కించపరిచేందుకు సిగ్గుండాలి. ప్రధానమంత్రి, మంత్రులు మహిళలకు మర్యాద ఇవ్వడం నేర్చుకోవాలి' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో ప్రధానమంత్రి సమాధానం చెబుతూ ఎంపీ రేణుకాచౌదరీపై అసందర్భ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై శుక్రవారం రేణుకాచౌదరీ స్పందించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో ప్రధానిపై, కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుపై ఆరోపణలు గుప్పించారు. అంతకముందు ఏపీ, తెలంగాణ అంశంపై మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారితే పార్లమెంట్‌లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయరా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ బడ్జెట్‌లో గిరిజనుల అభివృద్ధికి చాలా తక్కువ శాతం నిధులు కేటాయించారని విమర్శించారు. రైతులకు చాలా చేస్తున్నామన్న కేంద్రమంత్రుల వ్యాఖ్యలను తప్పుపట్టారు. 'అసలు మీకు ఎంఎస్‌పీ అంటే తెలుసా' అని ప్రశ్నించారు. ఏసీ గదుల్లో కూర్చొనే బీజేపీ నేతలకు రైతుల సమస్యలు ఏం తెలుస్తాయని అన్నారు. దేశంలో రైతులు ఆగ్రహంగా ఉన్నారని, 2019 ఎన్నికల్లో వారి ప్రతాపం తెలుస్తుందని అన్నారు. ఈ బడ్జెట్‌లో కౌలు రైతులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని చెప్పారు. అలాగే నిర్భయ నిధుల్లోనూ కోత విధించారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని తనపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆరోపణలు గుప్పించారు. సభలో ప్రధానమంత్రే ఓ మహిళను అగౌరవపరిచారని అన్నారు. ఇక రోడ్లపై మహిళల స్థితి ఏంటో ఊహించుకోవచ్చని అన్నారు.

హైదరాబాద్‌కు రోబో 'సోఫియా'



హైదరాబాద్: మానవరూప రోబో సోఫియా భారత్‌కు రెండోసారి రాబోతున్నది. దేశంలో మొదటిసారిగా హైదరాబాద్‌లో జరగనున్న వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(డబ్ల్యూసీఐటీ)కి సోఫియా రానున్నది. ఈ నెల 19నుంచి 21వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి పుల్లెల గోపీచంద్, జగ్గీ వాసుదేవ్, పీడబ్ల్యూసీ ఇండియా చైర్మెన్ శ్యామల్ ముఖర్జీ, అడాబ్ సిస్టమ్ సీఈవో శాంతాను నారాయణ్ హాజరుకానున్నారు. దాదాపు 150మంది అంతర్జాతీయ నాయకులు ఇందులో పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమానికి సోఫియా హాజరై ప్రసంగించనున్నదని డబ్ల్యూసీఐటీ హైదరాబాద్ అంబాసిడర్ సుమన్ రెడ్డి తెలిపారు. ఈ రోబో సృష్టికర్తలూ హాజరు కానున్నారని వెల్లడించారు. సౌదీ అరేబియా పౌరసత్వాన్ని పొందిన ఈ రోబోను హాంగ్‌కాంగ్‌లోని హాన్సన్ రోబోటిక్స్ రూపొందించింది. కెమెరాలు, మైక్రోఫోన్‌లను అమర్చిన ఈ రోబో కండ్లతో గుర్తించి మాట్లాడగలిగే కృత్రిమ మేధా(ఏఐ) సాఫ్ట్‌వేర్‌తో పనిచేస్తుంది.

ఈసీ, గోవా స్పీకర్‌లకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ: గోవా వైద్యశాఖ మంత్రి విశ్వజిత్ రానేపై అనర్హత వేటు వేయాలని కోరుతూ కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో దానిపై స్పందన కోరుతూ ఎన్నికల కమిషన్, గోవా అసెంబ్లీ స్పీకర్‌లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం పై విధంగా ఆదేశాలు జారీ చేస్తూ 6 వారాల్లోగా తమ స్పందనలు తెలియ జేయాలని కోరింది. తమ పార్టీ నుంచి రానే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని, గతేడాది మార్చి 17న అసెంబ్లీలో మనోహర్ పారికర్ ప్రభుత్వం తన మెజారిటీని నిరూపించునే ముందు ఆయన రాజీనామా చేశారని కాంగ్రెస్ తన పిటిషన్‌లో పేర్కొంది. అలాగే బలపరీక్షకు ముందు నిబంధనలకు విరుద్ధంగా స్పీకర్ రానే రాజీనామాను అంగీకరించారని తెలిపింది.

గూఢాచార్యం కేసులో ఐఏఎఫ్ అధికారి అరెస్టు

న్యూఢిల్లీ : సైన్యానికి సంబంధించి కీలక సమాచారాన్ని పాక్ ఐఎస్‌ఐకి చేరవేశాడన్న ఆరోపణలతో భారత వైమానికదళంలోని ఓ ఉన్నతాధికారిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. పాక్ గూఢాచార సంస్థ ఐఎస్‌ఐ వేసిన వలలో (ట్రాప్)పడిపోయిన ఐఏఎఫ్ అధికారి అరుణ్ మార్వాహా (51) భారత సైన్యానికి సంబంధించి కీలక పత్రాలను చేరవేసినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో అతన్ని అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ కింద ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అరెస్టు చేసి విచారణ జరుపుతోంది.

చీఫ్ జస్టిస్‌గా మాజీ సీఎం కూతురు


- మణిపూర్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా అభిలాష

ఇంఫాల్: మణిపూర్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అభిలాష కుమారి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ అభిలాష కుమారి హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ కుమార్తె. మణిపూర్ హైకోర్టు తొలిమహిళా ప్రధాన న్యాయమూర్తి అభిలాషే కావడం గమనార్హం. గవర్నర్ నజ్మా హెప్తుల్లా ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ సీఎం బీరెన్ సింగ్, డిప్యూటీ సీఎం జాయ్ కుమార్, అసెంబ్లీ స్పీకర్ ఖేమ్‌చంద్, డిప్యూటీ స్పీకర్ రబీంద్రో, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి కోటీశ్వర్, ప్రతిపక్ష నాయకులు ఇబోబీ సింగ్, ఇతర ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు. అభిలాష కుమారి 1984లో న్యాయవాద వృత్తిలో చేరి హిమాచల్ ప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీసు చేశారు.

భూ వివాదంలో దళిత బాలిక హత్య

బల్లియా: భూ వివాదంలో దళిత బాలిక(8)ను చంపేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో విష్ణుపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మేకలను మేపడానికి వెళ్లిన బాలిక గురువారం రాత్రి 8గంటల ప్రాంతంలో హత్యగావించబడినట్టు ఎస్పీ అనిల్‌కుమార్ తెలిపారు. హత్య చేయడానికి భూవివాదమే కారణమై ఉండొచ్చని ఆయన వివరించారు. మృతురాలి తండ్రి ఇద్దరు అనుమానితులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి పంపించామని అన్నారు.

చిన్నారి ప్రాణం తీసిన చిరుత



చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. నాలుగేండ్ల చిన్నారిపై చిరుత దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన గురువారం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పొల్లాచి ప్రాంతానికి చెందిన ఓ చిన్నారి ఇంటి వద్ద అడుకుంటూ సమీపంలోని తేయాకు తోటలోకి వెళ్లింది. అక్కడికి వచ్చిన చిరుత ఆ చిన్నారిపై దాడి చేయడం ప్రారంభించింది. అక్కడున్న వారు చిన్నారిని రక్షించడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చిరుత ఆమెను దూరంగా లాక్కెళ్లింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అటవీశాఖ సిబ్బంది సహా ఘటనాస్థలానికి చేరుకున్నారు. చిన్నారి కోసం గాలించగా శుక్రవారం తెల్లవారుజామున తల లేకుండా ఉన్నా మొండెం లభ్యమైంది. ఆ చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు పోలీస్ అధికారి ఒకరు తెలిపారు.

ఆ భవనాలను నైట్ షెల్టర్లుగా మార్చండి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశం




న్యూఢిల్లీ: దేశంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను నైట్ షెల్టర్లుగా మార్చే విషయమై చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ ప్రక్రియ చేపడితే.. డబ్బు ఆదా కావడమే కాక.. ఇండ్లు లేని వారికి షెల్టర్ల కోసం కొత్తగా భవనాలు ఏర్పాటు చేసే పని తప్పుతుందని న్యాయమూర్తులు ఎంబి లోకూర్, దీపక్ గుప్తాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లోనే దాదాపు 10 లక్షల మందికి నివాసాలు లేవని, వీరికి తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అభిప్రాయపడింది. కాగా.. ధర్మాసనం ప్రతిపాదనపై మధ్యప్రదేశ్, బెంగాల్ ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాయి. నైట్ షెల్టర్ల కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఇప్పటికే గుర్తించామని తెలిపాయి. 2011 గణాంకాల ప్రకారం.. దేశంలో ఇండ్లు లేని వారు దాదాపు 17.73 లక్షల మంది ఉన్నారు. వీరిలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్(ఉమ్మడి), గుజరాత్ నుంచే 65.3 శాతం మంది ఉండటం గమనార్హం.



లెఫ్ట్ అభ్యర్థులకు మద్దతుగా అగర్తలలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తున్న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్

సిట్ దర్యాప్తు చేయాలి

- జస్టిస్ లోయా అనుమానాస్పద మృతిపై.. కాంగ్రెస్, సీపీఐ(ఎం)సహా 15 పార్టీల డిమాండ్
- రాష్ట్రపతిని కలిసిన 114మంది ఎంపీల బృందం



న్యూఢిల్లీ: సీబీఐ కోర్టు న్యాయమూర్తి బిహెచ్ లోయా అనుమానాస్పద మృతిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరిపించాలని కాంగ్రెస్, సీపీఐ(ఎం)సహా 15 ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ను డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాలకు చెందిన 114మంది ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతిని కలిసి ఈమేరకు విజ్ఞాపన పత్రం అందించారు. జస్టిస్ లోయాతోపాటు మరో ఇద్దరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, తమ విజ్ఞప్తిపై రాష్ట్రపతి సానుకూలంగా స్పందించారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తెలిపారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం ప్రతిపక్ష పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. సీబీఐ లేదా ఎన్ఐఏ దర్యాప్తుపై తమకు విశ్వాసం లేదని ప్రతిపక్షాలు రాష్ట్రపతికి స్పష్టం చేశాయి. రాష్ట్రపతికి విజ్ఞాపన అందించిన పార్టీల్లో ఎన్‌సీపీ, డీఎంకే, ఆర్‌జేడీ, ఆప్, టీఎంసీ, ఎస్పీ, సీపీఐ ఉన్నాయి.

బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా నిందితుడిగా ఉన్న సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసుపై విచారణ జరుపుతున్న సమయంలో జస్టిస్ లోయా 2014, డిసెంబర్ 1న నాగపూర్‌లో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన విషయం తెలిసిందే. సోహ్రాబుద్దీన్ కేసు విచారణకూ తన సోదరుడి మృతికీ సంబంధం ఉన్నదంటూ గతేడాది నవంబర్‌లో జస్టిస్ లోయా సోదరి మీడియా ముందు అనుమానాలు వ్యక్తం చేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఇదే అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. జస్టిస్ లోయా మృతిపై సిట్‌తో దర్యాప్తు జరిపించాలన్న పిటిషన్‌పై విచారణను ఈ నెల 12కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

ఛత్తీస్‌గఢ్‌లో బలవంతంగా భూసేకరణ

- పతంజలి, ఇతర ప్రయివేటు సంస్థల కోసం.. ఫుడ్ పార్క్

న్యూఢిల్లీ : పతంజలి ఆయుర్వేద సంస్థ, ఇతర ప్రయివేటు కంపెనీల కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూమి సేకరించటం వివాదాస్పదమైంది. ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు, రామ్‌దేవ్ బాబా 'పతంజలి' సంస్థ కోసం రాష్ట్రంలోని రాజ్‌నందన్ జిల్లాలో బిజితాలా గ్రామంలో ప్రభుత్వం 'ఫుడ్ పార్క్'ను ప్రకటించింది. ఇందుకోసం భూ సేకరణ జరపాలని నిర్ణయించింది. అయితే ఇక్కడి రైతులెవ్వరూ భూమిని అమ్మడానికి ఇష్టపడటం లేదు. ప్రభుత్వం తమనుంచి భూమిని లాక్కుంటే, మొత్తం కుటుంబ జీవనాధారమే పోతుందని రైతులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు పెద్ద ఎత్తున ఇక్కడికి పెట్టుబడులు వస్తాయని అధికార పార్టీ నాయకులు రైతులకు ఆశచూపెడుతున్నారు. మూడు ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలు ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, పతంజలీ రూ.671 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎవరు ఎన్ని చెప్పినా, ఆశలు చూపినా మెజార్టీ రైతుల్లో భయాందోళన పోలేదు. తమకు డబ్బు వద్దు, ఏమీ వద్దూ అంటూ వందలాది రైతులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మొత్తం గ్రామమంతా ఈ ఫుడ్ పార్క్‌కు వ్యతిరేకంగా ఉందని, ప్రభుత్వ పెద్దలు బలవంతం మీద కొంతమంది ఒప్పుకున్నారని స్థానిక రైతు పోషాన్ లాల్ పటేల్ చెప్పారు.

గుజరాత్‌లో క'న్నీటి' కష్టాలు

ఎన్నికల్లో ఓట్ల కోసం.. నీరు వదిలేయటం వల్లే..

- బీజేపీ రాజకీయ లబ్ది.. అన్నదాత కండ్లలో నీటి సుడులు

రాజకీయాల్లో ఓటమి అంచుకు చేరుతున్నామని గుర్తించిన బీజేపీ హైకమాండ్ గుజరాత్‌లో ఉరుకులు పరుగులు పెట్టింది. ఎన్నో పథకాలకు శిలాఫలకాలు వేసింది. సర్దార్ సరోవర్ ఆనకట్టను అఘామేఘాలమీద పూర్తి చేసింది. ఓట్ల వేటలో ప్రాజెక్టు గేట్లు ఎత్తి ఉన్న నీటినంతా వదిలేసింది. ప్రస్తుతం వేసవికాలం రానేలేదు. అప్పడే నర్మదా సరోవర్‌లో జలాలు అడుగంటిపోయాయి. తాగటానికి చుక్కనీరు దొరకటంలేదు. రైతన్నల పరిస్థితి అగమ్యగోచరం. వారి కండ్లలో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి.

గుజరాత్ రాజధాని అహ్మదాబాద్‌కు సమీపంలోని ఓ చిన్న గ్రామం అడ్రోడా. గత ఏడాది సెప్టెంబర్ 17న సర్దార్ సరోవర్ ఆనకట్ట పూర్తయిన తర్వాత దానిని ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మాట్లాడుతుండగా ఆ గ్రామ రైతు భూపాత్ లకుమ్ టీవీకి అత్తుకుపోయి కూర్చున్నాడు. ఆ ఆనకట్ట 138.68 మీటర్ల ఎత్తులో నిర్మించారు. మోడీ ప్రసంగం వింటూంటే.. ఆ రైతు ఆనందంతో పరవసించిపోయాడు. సాగునీటికి, త్రాగునీటికి ఇక ఇబ్బందులు ఉండవని లకుమ్ ఆశించాడు. లకుమ్ ఒక్కడే కాదు.. ఆ ఊరి ప్రజలందరూ ఇక తమకు ఇక నీటి కష్టాలు తీరినట్టేనని భావించారు.

గతేడాది డిసెంబరులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. తన 60 బిగాల భూమిలో భూపాత్ లకుమ్ వరి పంట సాగును ప్రారంభించాడు. తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని ఒకపక్క కాంగ్రెస్ హామీ ఇస్తే, తాము తిరిగి అధికారంలోకి వస్తే.. గుజరాత్ మొత్తం సాగునీటికి నర్మదా నదీ జలాలతో నింపేస్తామని బీజేపీ వాగ్దానం చేసింది. నీటి కటకట ఇక తీరినట్టేనని రైతులందరూ అనుకున్నారు.



సర్దార్ సరోవర్ డ్యామ్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని (ఫైల్)

కానీ.. ఆ రైతులంతా తప్పులో కాలేశారని అర్థం చేసుకోవడానికి ఎంతో కాలం పట్టలేదు. వరుసగా ఆరోసారి గుజరాత్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నెల రోజులు గడిచిందో లేదో.. ముఖ్యమంత్రి నుంచి రైతులకు ఓ విజ్ఞప్తి వచ్చింది. ఈ వేసవిలో ఏ పంటను సాగుచేయవద్దని ఆయన రైతులను కోరారు. కారణం : సాగునీటికి సరఫరా చేసేందుకు నర్మదా నదిలో నీరులేదన్నారు. ప్రత్యామ్నాయ వనరులను చూసుకోవాల్సిందిగా పారిశ్రామికవేత్తలకు కూడా విజ్ఞప్తి చేశారు. స్థానిక జలాశయాల ద్వారా తాగునీటి కొరతను నివారించుకోవాలని స్థానిక సంస్థలను ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్చి మధ్య నుంచి సాగునీటికి తాము ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లూ చేయలేమని కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. నీటి కొరతకు నర్మదా పరీవాహక ప్రాంతంలో పేలవమైన ఋతుపవనాలే కారణమని పాలనా యంత్రాంగం చెబుతున్నది.

'సర్దార్ సరోవర్ ఆనకట్టలో అందుబాటులో ఉన్న నీరు కేవలం తాగునీటి సరఫరాకు మాత్రమే సరిపోతుంది. మార్చి 15 తర్వాత సాగునీటికి సరఫరా ఉండదు. అందువల్ల కొత్త పంటలు సాగు చేయరాదని రైతులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది' అని ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్ అన్నారు. నర్మదా డ్యామ్‌లో నీటి నిల్వలు 45 శాతం తగ్గాయి.

"సాధారణంగా.. 9 మిలియన్ ఎకరాల అడుగుల (ఎంఏఎఫ్) నీరు రాష్టానికి అందుతుంది. ఇందులో, 0.20 ఎంఏఎఫ్‌ను పారిశ్రామికావసరాలకు కోసం ఉపయోగిస్తాం. అయితే, ఈ ఏడాది రాష్ట్రంలో కేవలం 4.71 ఎంఏఎఫ్ నీరు మాత్రమే అందింది' అని చీఫ్ సెక్రటరీ జెఎన్ సింగ్ చెప్పారు.

'ప్రభుత్వ ప్రకటన చాలా ఆలస్యమైంది... తాము ఇప్పటికే పంటల సాగును ప్రారంభించాం. అసలే నష్టాల్లో కూరుకుపోతున్న మేము ఇప్పుడు నీరు లేకపోతే మరింత ఊబిలో కూరుకుపోతాం' అని రైతులు వాపోతున్నారు. వేరుశెనగ, వరి, నువ్వులు, పప్పుధాన్యాల వంటి వేసవి పంటలు రాష్ట్రంలో 1.5 మిలియన్ హెక్టార్లలో సాగుచేస్తారు.

'మా గ్రామాల్లో బోరుబావులున్నాయి. కానీ, వాటి నుంచి గరిష్టంగా నాలుగు నుంచి ఐదు బిగాల భూమి వరకే సాగు నీరు అందుతుంది. నేను 75 బిగాల భూమిలో విత్తులు నాటాను. విత్తులు నాటటం పూర్తయిన తర్వాత ప్రభుత్వ ప్రకటన వచ్చింది. ఇప్పుడు నీరు లేకపోతే నా శ్రమ అంతా బూడిదలో పోసినట్టే' అని కోచరియా గ్రామ రైతు భగవాన్ కోలి పటేల్ వాపోతున్నారు.



డ్యామ్‌లో వద్ద ఉన్న కొద్ది నీటికి పోలీసు పహారా

ఎన్నికలకు ముందు నీటిని విపరీతంగా వదిలేశారని భూపాత్ లకుమ్ చెబుతున్నారు. 'తగినంత రుతుపవనాలు లేవనీ, అవసరమైనదాంట్లో సగం మాత్రమే నీరు వచ్చిందని మరి అధికారులకు అప్పుడు తెలియదా? ఓట్ల కోసం అప్పుడు నీటిని ఇష్టమొచ్చినట్టు వదిలారు.. సాగు కోసం ఇప్పుడు నీరు లేదంటున్నారు..' అని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు, ఇతర ఖర్చులు కాకుండా, విత్తనాలపై ఒక్కో బిగాకు రూ.700 ఖర్చు చేశాననీ అన్నారు. ఇప్పుడు ఏం చేయాలో రైతులకు పాలుపోవడంలేదని లకుమ్ అన్నారు.

'నర్మదా కమాండ్ ప్రాంతం పరిధిలోకి రాని దక్షిణ, మధ్య, ఉత్తర గుజరాత్ జిల్లాలలో గత ఏడేండ్లుగా స్థానిక నీటిపారుదల పథకాలను నర్మదా కాలువతో అనుసంధానించటం ద్వారా నీటి సరఫరా జరుగుతున్నది. నీటి సరఫరాను ఆ ప్రాంతాలకు ఇప్పటికే నిలిపివేశారు. నీరు లేక రైతులు నెత్తీ నోరూ కొట్టుకుంటున్నారు.. మా పరిస్థితి ఏమిటి?' అని మధ్య గుజరాత్‌లోని కతేట్ సంఘర్ష్ సమితికి ప్రాతినిధ్యం వహిస్తున్న బల్వంత్‌సింగ్ పధేరియా చెప్పారు. ఏప్రిల్ చివరి వరకు కనీసం వరిపంటకైనా సాగునీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కానీ నర్మదా ఇంకిపోయింది. ఉన్న కొద్ది పాటి నీటిని కాపాడటానికి పోలీసులతో పహారా పెట్టింది గుజరాత్‌లోని బీజేపీ సర్కారు. నీరు చూపించి ఓట్లు దండుకున్నారు. కానీ ఇప్పుడు మాకు చుక్కనీరు లేకుండా పోతోందని ఊహించలేదని గుజరాత్ జనం ఇప్పుడు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

గిరిజనుల ఆరోగ్యానికి 'లెఫ్టే' రక్ష

అభివృద్ధి లేదంటూ అసత్య ప్రచారం

- త్రిపురలో అవసరమైనవారి కంటే అధికంగా వైద్యులు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో డాక్టర్ల కొరత




నవతెలంగాణ-జనరల్ డెస్క్

పాతికేండ్లుగా వామపక్షాల పాలన కారణంగా రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. తాము అధికారంలోకి వస్తే.. త్రిపురను మాణిక్యం నుంచి డైమండ్ చేస్తాం.

– త్రిపుర ఎన్నికల ప్రచారంలో మోడీ

బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రాలతో త్రిపురను ఒక్కసారి పోల్చి చూసుకుంటే... అసలైన అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో..ప్రధాని మోడీ బృందానికి అర్థమయ్యి ఉండేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అబద్ధాలు వల్లెవేయడం బీజేపీ అధిష్టానానికి పరిపాటిగా మారిందనటానికి ఎన్నో ఉదాహరణలు. కానీ త్రిపురనూ తమ ఆధీనంలోకి తెచ్చుకోవటానికి ఎత్తుగడలు అన్ని ఇన్నీకావు. అసలింతకీ.. గిరిజనులకు భూ పంపిణీలో బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే అగ్రస్థానంలో ఉన్న త్రిపుర.. వారికి ఆరోగ్య సేవలను అందించడంలో ప్రథమస్థానంలో ఎలా నిలబడింది..? ఇలాంటి విషయాలు సమగ్రంగా..

గిరిజనులకు రక్షకులం తామేనని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో త్రిపుర ప్రజలు వామపక్ష కూటమిని ఓడించాలని, బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమికి అధికారాన్ని కట్టబెట్టాలని బీజేపీ చెబుతున్నది. ఇతర విషయాలతోపాటు, లెఫ్ట్‌ఫ్రంట్ అధికారంలో ఉన్నందువల్లే ఇక్కడ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ విజయవంతం కాలేదని బీజేపీ పెద్దలు విమర్శలు సంధిస్తున్నారు. ఇది కఠోర అబద్ధమని కేంద్ర ఆరోగ్య శాఖ స్వయంగా విడుదల చేసిన గణాంకాలే స్పష్టంచేస్తున్నాయి. దేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలతో పోలిస్తే... త్రిపుర విభిన్నంగా కనపడుతున్నది. దశాబ్దకాలంగా అక్కడ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో వైద్యం విస్తృతంగా విస్తరించింది. 2005-06 నుంచి 2015-16 మధ్య గ్రామస్థాయి ఆరోగ్య ఉప కేంద్రాలు, క్లస్టర్ల స్థాయి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు రెట్టింపు అయ్యాయి (జాతీయ ఆరోగ్య మిషన్ గణాంకాలు ఆధారంగా). ఆరోగ్య సిబ్బంది సమస్యను విజయవంతంగా పరిష్కరించుకున్న ఒకే ఒక్క రాష్ట్రం త్రిపుర అని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.




మారుమూల ప్రాంతాలు, ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అనేక రాష్ట్రాల్లో చాలా తక్కువగా ఉన్నారు. భౌతిక మౌలికావసరాలను ఏర్పాటుచేసినప్పటికీ, ఈ కీలకమైన వైద్య సిబ్బంది కొరతతో మొత్తం వ్యవస్థ కూలిపోతున్నది. ఇందుకు త్రిపుర పూర్తిగా మినహాయింపు అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గ్రామీణ ఆరోగ్య గణాంకాలు-2017 తెలుపుతున్నాయి. భారతీయ ఆస్పత్రుల ప్రమాణాల ప్రకారం త్రిపురలోని గిరిజన ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో 47 మంది వైద్యులు అవసరం. త్రిపురలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ (సీహెచ్‌సీ)లలో మొత్తం 87 మంది వైద్యులున్నారు. మరోవైపు త్రిపురతో సమానంగా గిరిజన జనాభా ఉన్న బీజేపీ పాలిత నాలుగు రాష్ట్రాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌లు వైద్యుల కొరతను ఎదుర్కొంటున్నాయి. దీర్ఘకాలంగా బీజేపీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది.

నర్సింగ్ సిబ్బందిలోనూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కొరతే..

త్రిపురలోని గిరిజన ప్రాంతాల్లో 103 మంది నర్సులు అవసరం కాగా, ప్రస్తుతం 341 మంది నర్సులను ఆ ప్రాంతాల్లో త్రిపుర ప్రభుత్వం నియమించింది. బీజేపీ పాలిత గుజరాత్‌లో వారి సంఖ్య కొద్దిగా అంటే 11 శాతం ఎక్కువగా ఉండగా, 2016 వరకూ అక్కడ కొరతనే ఎదుర్కొన్నది. మిగిలిన మూడు రాష్ట్రాలు మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లు నర్సింగ్ సిబ్బంది కొరతతో రోగులు తనువు చాలిస్తున్నారు.

త్రిపురలోని ప్రభుత్వాస్పత్రుల్లో జనరిక్ మందుల పంపిణీకి విస్తృత వ్యవస్థ ఉన్నది. అక్కడ ఫార్మాసిస్టులు అవసరం ఎక్కువ. 55 మంది అవసరంకాగా, త్రిపురలోని గిరిజన ప్రాంతాల్లోని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో 75 మంది ఫార్మసిస్టులు పనిచేస్తున్నారు. 55 మంది ల్యాబ్ టెక్నీషియన్లు అవసరం ఉండగా, ప్రస్తుతం 52 మంది ఉన్నారు. బీజేపీ పాలిత ఆ నాలుగు రాష్ట్రాల్లో ఈ తరహా సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది. జార్ఖండ్‌లో అత్యధికంగా 69 శాతం ఫార్మాసిస్టులు, 52 శాతం టెక్నీషియన్ల కొరతను ఎదుర్కొంటున్నది.

ఈ గణాంకాలన్నీ త్రిపుర సర్కార్ ఇచ్చిన గణాంకాలు కాదు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల నుంచి సేకరించినవే. బీజేపీ పాలిత గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ప్రభుత్వాలకంటే త్రిపురలోని ప్రజాతంత్ర సంఘటన గిరిజనులకు మంచి వైద్య సదుపాయాలను కల్పించిందని ఈ ఆరోగ్య సూచీలు స్పష్టం చేస్తున్నాయి. గిరిజనులకు ఆరోగ్య కల్పనలో లెఫ్ట్ ఫ్రంట్ అద్భుతం సృష్టించిందనడంలో ఎలాంటి సదేహంలేదని విశ్లేషకులు చెబుతున్నారు.



బోధకాలు వ్యాధిగ్రస్తులకు పింఛన్

రూ.వెయ్యి చెల్లించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం

- ఆశాలు, రెండో ఏఎన్ఎంలకు పెరగనున్న వేతనాలు
- విలేజ్ హెల్త్ అసిస్టెంట్లుగా ఆశాలు
- కేసీఆర్ కిట్స్ పథకాన్ని ప్రయివేటుకు వర్తింపజేయం : ప్రగతిభవన్‌లో వైద్యారోగ్యశాఖ సమీక్షలో వెల్లడి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బోధకాలు వ్యాధిగ్రస్తులకు ప్రతీ నెలా వెయ్యి రూపాయల పింఛన్ చెల్లించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. రాష్ట్రంలోని సుమారు 47వేల మంది బాధితులకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పింఛన్ అందించేందుకు వీలుగా వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు వెల్లడించారు. ప్రివెంటివ్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అనే మాటను తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో పెట్టదలుచుకున్నదని, దీనికోసం గ్రామం యూనిట్‌గా ప్రజలందరికీ ప్రభుత్వ ఖర్చుతోనే రోగ నిర్ధారక పరీక్షలు చేయించాలని కూడా సీఎం నిర్ణయించారు. గ్రామస్థాయిలో పనిచేసే వైద్య అధికారులు, సిబ్బంది సేవలను మరింత ప్రభావవంతంగా వినియోగించుకునేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆశ వర్కర్లకు మరోసారి జీతాలు పెంచాలని నిర్ణయించిన సీఎం, రెండో ఏఎన్ఎంలకు కూడా జీతాలు పెంచనున్నట్టు ప్రకటించారు. ప్రయివేటు ఆస్పత్రులకు కూడా కేసీఆర్ కిట్స్ పథకం వర్తింపచేయాలనే వినతులు వస్తున్నాయని..ఇందుకు ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. వైద్య, ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్ రావు, శాంతకుమారి, కమిషనర్ వాకాటి కరుణ, డీహెచ్ లలితకుమారి, సీఎంఓ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరావు, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కార్పొరేషన్ల చైర్మన్లు శేరి సుభాష్ రెడ్డి, గ్యాదరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల, కవిత చొరవతో కదలిక

తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో బోధకాలు బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారు కాలు తీసి కాలు వేయలేని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని ఆదుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ ఎంపీ కవిత సీఎంకు విన్నవించారు. ప్రభుత్వం వారికి అండగా నిలవాలని, సరైన వైద్యం అందించాలని, వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరిన విషయాన్ని సీఎం వివరించారు. వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు, ఇతర వైద్య సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణ వ్యాప్తంగా బోదకాలు బాధితుల సమగ్ర సర్వే నిర్వహించాలని, గ్రామాల్లో వారి వివరాలు తీసుకోవాలని సీఎం కోరారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతీ ఒక్కరు ఎప్పటికప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటారని, తెలంగాణలో కూడా ప్రతీ ఒక్కరికి అలాంటి ఆరోగ్య అవగాహన అలవాటు చేయించాలని సీఎం చెప్పారు. 'అవగాహన ఉన్నవారు, ఆర్థిక స్థోమత కలిగిన వారు పరీక్షలు చేయించుకుంటున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాలో ఉన్నవారు, ముఖ్యంగా పేదలు రోగమొచ్చినప్పుడు తప్ప ఆస్పత్రులకు వెళ్ళరు. వైద్య పరీక్షలు చేయించుకోరు. దీనివల్ల చాలా వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి మొదటి దశలోనే గుర్తిస్తే నయం చేయడం తేలిక అవుతుంది. ముదిరిన తర్వాత నయం చేయడం చాలా కష్టం. బోధకాలు కూడా అలాంటిదే. ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు. కానీ ముదిరే దాక గుర్తించరు. చాలా రోగాల విషయాల్లో ఇలాగే జరుగుతుంది. ఇకపై అలా జరగడానికి వీలులేదు. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వమే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిస్తుంది. రక్త నమూనాలు సేకరించి, అన్ని రకాల రోగ నిర్ధారక పరీక్షలు చేయించాలి. రోగం గుర్తించిన వెంటనే ప్రభుత్వ పరంగానే చికిత్స చేయాలి. మందులు అందించాలి. దీనికోసం ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడడం కన్నా మించిన ప్రాధాన్యత ప్రభుత్వానికి ఏదీ లేదు. ముందస్తు పరీక్షలు చేయడంతోపాటు వివిధ రకాల రోగాలు ప్రబలకుండా ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్యం తీరు మారింది. ప్రభుత్వ ఆస్పత్రులు మెరుగయ్యాయి. కేసీఆర్ కిట్స్ పథకం మంచి ఫలితాలను ఇస్తున్నది. కేంద్రం కూడా ప్రశంసించింది. రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ మరణాలు తగ్గాయి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ

ప్రభుత్వ ఉద్యోగాలు, టెండర్లు ఇప్పిస్తామంటూ టోకరా

- 15 రోజుల్లో మూడు కేసులు
- రూ.లక్షల్లో వసూళ్లు.. నిందితుల అరెస్టు



నవతెలంగాణ - సిటీబ్యూరో

తమకు చీఫ్ సెక్రెటరీ నుంచి సీనియర్ ఐఏఎస్ అధికారులు, మంత్రుల దాకా బాగా తెలుసని, ప్రభుత్వ ఉద్యోగాలు, టెండర్లు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న వారిని టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి నకిలీపత్రాలు, స్టాంపులతో పాటు కారు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లో డీసీపీ రాధాకిషన్‌రావుతో కలిసి నగర పోలీస్ కమిషనర్ వివి.శ్రీనివాసరావు విలేకర్లకు వివరించారు.

ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన కె.రామకృష్ణ చంద్రశేఖర్ (27) ప్రయివేటు సంస్థలో పని చేస్తున్నాడు. బీఫార్మసీ పూర్తిచేసిన చంద్రశేఖర్ రెండు రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు సీనియర్ రాజకీయ నాయకులతో పరిచయాలు పెంచుకున్నాడు. వారితో దిగిన ఫొటోలు ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో పలువురికి షేర్ చేసేవాడు. అమాయకులను టార్గెట్ చేసుకుని పలానా మంత్రి వద్ద పీఏగా పనిచేస్తున్నానంటూ ప్రచారం చేసుకునేవాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోని సచివాలయాల్లో పనిచేస్తున్న వారు మనవారేనంటూ.. ఎలాంటి పనైనా చేసి పెడ్తానంటూ చెప్పేవాడు. ప్రభుత్వ ఉద్యోగాలు, టెండర్లు కావాలంటే ఇప్పిస్తానంటూ నమ్మించేవాడు. ఈ క్రమంలో కోల్‌కత్తాలో నివాసముంటున్న చంద్రశేఖర్ స్నేహితుడైన కౌసిక్‌కు ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో ముద్రణ కోసం టెండర్లు ఇప్పిస్తానని నమ్మించి రూ.50 లక్షలు తీసుకున్నాడు. టెండర్ ఇప్పించకపోవడంతో మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు హైదరాబాద్ సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు.

తాజాగా తార్నాకాకు చెందిన పల్స్ ఫార్మాసుటికల్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్‌తో పరిచయం పెంచుకున్న చంద్రశేఖర్ తనకు సీనియర్ ఐఏఎస్ అధికారులు తెలుసని నమ్మించాడు. ఎలాంటి పనులైనా చేసిపెడ్తానంటూ చెప్పాడు. ఆయన మాటలు నమ్మిన కంపెనీ డైరెక్టర్ అదే కంపెనీలో చంద్రశేఖర్‌ను లైసెన్స్ ఆఫీసర్‌గా నియమించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వం నుంచి మందుల సరఫరా కోసం టెండర్లు ఇప్పిస్తానంటూ రూ.12.17 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. తెలంగాణ ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె.రామకృష్ణరావు విడుదల చేసినట్టుగా నకిలీ ఆర్డర్ కాపీ తయారు చేసిన చంద్రశేఖర్ ఫార్మాసుటికల్ డైరెక్టర్లకు అందజేశాడు. ఈఎస్ఐకి మందులు సరఫరా కోసం ప్రభుత్వం అడ్వాన్స్‌గా రూ.7,72,50,000 విడుదల చేసిందని, వాటిని మల్లాపూర్‌లోని ఆంధ్రాబ్యాంక్‌లో డ్రా చేసుకోవచ్చని ఆర్డర్ కాపీలో ఉండడంతో సదరు డైరెక్టర్లు బ్యాంక్ అధికారులను సంప్రదించారు. ఆర్డర్ కాపీ నకిలీదని తేలడంతో వారు చంద్రశేఖర్‌ను నిలదీశారు. తర్వాత ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసిన నిందితుడు తప్పించుకుని తిరుగుతుండడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సీఎం కేసీఆర్, ప్రభుత్వ సెక్రెటరీ ఎం.రవీంద్రతో పాటు పలువురి సంతకాలు ఫోర్జరీ చేసినట్టు అంగీకరించాడు. నకిలీ రబ్బరు స్టాంప్‌లు ఉపయోగించి టెండర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినట్టు పత్రాలు సృష్టిస్తున్నట్టు నిందితుడు వివరించాడు.

జీహెచ్ఎంసీ, ప్రసార భారతిలో ఉద్యోగాలు

ఐఏఎస్ అధికారులు, మంత్రులు బాగా తెలుసని ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి అందినకాడికి దోచుకుంటున్న నలుగురిని రెండు వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసినట్టు సీపీ గుర్తుచేశారు. ప్రసార భారతిలో డిప్యూటీ ఇంజినీరింగ్ ఉద్యోగం ఇప్పిస్తామంటూ యాదగిరిగుట్టకు చెందిన డి.రోహిత్‌కుమార్, గాంధీనగర్‌కు చెందిన టి.కేశవ్‌రెడ్డి నిరుద్యోగులను నిండా ముంచారని సీపీ తెలిపారు.

ఇద్దరు నిందితులు ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి గవర్నర్‌గా ఉన్న హరిప్రీత్‌సింగ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ నియామక పత్రాలను నిరుద్యోగులకు అందించారన్నారు. అందుకు నిరుద్యోగుల నుంచి రూ.లక్షల్లో దండుకున్నారని తెలిపారు.

మరో కేసులో రాజేంద్రనగర్‌కు చెందిన రాసా రాజశేఖర్, నాంపల్లికి చెందిన రాసా రామకృష్ణలు ఖైరతాబాద్ జీహెచ్ఎంసీలో ఉద్యోగాలిప్పిస్తామని పలువుర్ని మోసం చేశారని తెలిపారు. స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజేష్‌తివారీతో పాటు డిప్యూటీ మేయర్ బాబా ఫసిమొద్దీన్ సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ నియామకపత్రాలు అందించి బాధితుల నుంచి రూ.4 లక్షలకుపైగా దండుకున్నారని చెప్పారు. నగరంలో కేవలం 15 రోజుల్లోనే మూడు కేసులు నమోదైనట్టు వివరించార. ఉద్యోగాలు, టెండర్లు ఇప్పిస్తామని నమ్మించేవారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీపీ కోరారు.

కౌలు, పోడు రైతులకు
పెట్టుబడి పథకం వర్తింపజేయాలి

తెలంగాణ రైతుసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం ప్రకటించిన ఎకరానికి రూ.4వేల పెట్టుబడి పథకం కౌలు, పోడు రైతులకూ వర్తింపచేయాలని తెలంగాణ రైతు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పేర్కొంది. జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమైంది. సమావేశంలో కమిటీ సభ్యులు టి. సాగర్, పశ్యపద్మ, కెచ్చల రంగయ్య, పల్లపు ఉపేందర్‌రెడ్డి, భూతం వీరన్న, వినాయక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన రెవె న్యూ రికార్డుల ప్రక్షాళనలో కౌలు, పోడు రైతులకు సంబంధించిన వివరా లను చేర్చకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పెట్టుబడి పథకంలో ప్రకటించిన ఎకరానికి రూ. 4వేలు ఈ రైతులకు కూడా అందజేయా లన్నారు. భూమి కలిగి సాగుతో సంబంధం లేకుండా, ఇతర వృత్తులు చేసుకుంటున్న వారికి బ్యాంకు ఖాతాలలో ఉత్పత్తి ప్రోత్సాహక మొత్తాన్ని జమచేయాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. ఇది రైతులను అధిక ఉత్పత్తి ఖర్చులనుండి బయటపడేయటానికి ఏ మాత్రం దోహద పడదన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై పునరాలో చించాలని కోరారు. కౌలు, పోడు రైతులకు కూడా వ్యవసాయోత్పత్తి రాయితీని ఇతర రైతులతోబాటు నేరుగా చెల్లించాలన్నారు. ఈ నెల 15న జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో మార్కెట్ యార్డ్‌లో మరణించిన రైతు కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని, రాష్ట్రంలో సబ్సిడిపై ఇచ్చిన ట్రాక్టర్లపై స్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు రూ.9 వేల కోట్లు ?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యఆరోగ్యశాఖ 2018-19 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.9 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించినట్టు సమాచారం. గత బడ్జెట్లో వైద్యఆరోగ్య శాఖకు రూ.6 వేల కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ సారి మరో రూ.3 వేల కోట్లు అధికంగా ఇవ్వాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌కు రూ.2,500 కోట్లు, వైద్యవిధాన పరిషత్‌కు రూ.1000 కోట్ల వైద్యవిద్య డైరెక్టర్‌కు రూ.2,500 కోట్లు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు రూ.2 వేల కోట్లు, ప్రతిపాదనలు రూపొందించారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, నిమ్స్, ఎంఎన్‌జే, ఆయుష్, ఐపీఎం తదితర విభాగాలకు మరో వెయ్యి కోట్ల వరకు ప్రతిపాదించారు. మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకొని ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు సమర్పించనున్నట్టు తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

రాజ్‌నంద్‌గావ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు..

- దంతెవాడలో లొంగిపోయిన మావోయిస్టు కాల్చివేత

నవతెలంగాణ-భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో శుక్రవారం పలుచోట్ల జరిగిన ఘటనల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ సమీప అడవుల్లో పోలీసులుకు మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఒకరు డిప్యూటీ కమాండర్ కాగా, మరొక సభ్యుడు ఉన్నట్టు సమాచారం. వారి వద్ద నుంచి రెండు ఆయుధాలతో పాటు సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. వారిలో ఒకరిపై రూ.8లక్షలు, మరొకరిపై రూ.2 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. దంతెవాడ జిల్లా పుల్‌పాడ్‌లో లొంగి పోయిన మావోయిస్టు లింగాను కాల్చి చంపారు. ఈ ఘటన సంచలనం రేపింది. బీజాపూర్ జిల్లా అంబేలీ ప్రాంత అడవుల్లో పోలీసు బలగాలు గాలిం పులు చేస్తుండగా తారసపడిన ముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు.

ఆంధ్రా బ్యాంక్ తుక్కుగూడ శాఖ, టెలి: 08414-237947

బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం ప్రకటన

... బంగారు ఆభరణాలు 26.02.2018న సా.4.00గం.లకు ఆంధ్రాబ్యాంక్, తుక్కుగూడ శాఖ, తుక్కుగూడ వద్ద బహిరంగ వేలంలో విక్రయించబడును.

బంగారు రుణ ఖాతా నం.	రుణగ్రహీత పేరు & చిరునామా	స్థూల బరువు	నికర బరువు
145630100024210	[illegible]	44.00grams	37.40grams
145630100024229	[illegible]	39.28grams	35.35grams

సం/- బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రా బ్యాంక్ మధురానగర్ శాఖ, హైదరాబాద్. టెలి: 23421227

బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం ప్రకటన

... బంగారు ఆభరణాలు 21.02.2018న సా.4.00గం.లకు ఆంధ్రాబ్యాంక్, మధురానగర్ శాఖ, హైదరాబాద్ వద్ద బహిరంగ వేలంలో విక్రయించబడును.

బంగారు రుణ ఖాతా నం.	రుణగ్రహీత పేరు & చిరునామా	స్థూల బరువు
171230100050710	వి.వెంకట రావు, ఇ.నం:8-3-229/ఎ/4/ఎ, గురుద్వార్ లైన్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-పిన్:500045	56.00 grams
171230100051083	వి.వెంకట రావు, ఇ.నం:8-3-229/ఎ/4/ఎ, గురుద్వార్ లైన్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-పిన్:500045	94.80 grams
171230100050729	వి.వెంకట రావు, ఇ.నం:8-3-229/ఎ/4/ఎ, గురుద్వార్ లైన్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-పిన్:500045	115.00 grams

సం/- బ్రాంచ్ మేనేజర్

hmda హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ ... హైదరాబాద్ - 500 007.

హెచ్ఎండిఏ చట్టం 2008 యొక్క సెక్షన్ 15 (3) క్రింద బహిరంగ ప్రకటన

(లేఖ నం.000076/... /2018 తేది: 08.02.2018) ... జి.ఓ.ఎం.ఎస్.నం.33, ఎం.ఎ & యుడి తేది: 24.01.2013 ... సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున, హెచ్ఎండిఏ

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పత్తర్‌గట్టి బ్రాంచ్: 22-7-269/1, మొదటి అంతస్తు, నూర్ మహల్ కాంప్లెక్స్, దేవన్ దెవ్డి, పత్తర్‌గట్టి, హైదరాబాద్ - 500002. ఫోన్: 040-23468825/8826

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) Appendix - IV (Rule8(1)) ... తేది: 07-02-2018 ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎఆర్ఎమ్‌బి (ARMB) ... హైదరాబాద్-500 020. ఫోన్: 040-23468807/836, email : iob2582@iob.in

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన ... తేది: 09-02-2018 సం/- అధీకృత అధికారి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

SHALIMAR AGENCIES LIMITED

Contact No.: +91 9030057374 E-mail id: shalimaragenciesltd@gmail.com CIN No.: L51226TG1981PLC114084 Website: www.shalimaragencieslimited.com

31 డిసెంబర్, 2017తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకొరకు ఆడిటెడ్ స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు

వివరాలు	31-12-2017 ఆడిట్‌చేయని	30-09-2017 ఆడిట్‌చేయని	31-12-2016 ఆడిట్‌చేయని
[illegible]	410.58	96.70	593.40
[illegible]	1.62	3.89	-19.08
[illegible]	1.62	3.89	-19.08
[illegible]	1.62	3.89	-19.08
[illegible]	1.62	3.89	-19.08
(రూ.10/- ...)	300.10	300.10	300.10
(రూ.10/- ...)	300.10	300.10	300.10
[illegible]	0.05	0.13	-0.64
[illegible]	0.05	0.13	-0.64

1. ... 09.02.2018 ...
2. ...
3. SEBI (LODR) రెగ్యులేషన్స్, 2015 ... i.e.,www.bseindia.com, మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.shalimar agencieslimited.com పై అందుబాటులో ఉంటాయి.

For SHALIMAR AGENCIES LIMITED
ప్రదేశం: హైదరాబాద్ తేది: 09-02-2018 (DIN: 02405217)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SBI

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) ... తేది: 06.02.2018, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సిండికేట్ బ్యాంక్ ... ఫోన్ నెం. 040-23314831, 23314799

సవరణ ... తేది: 11.02.2018 ... 15.02.2018 ...

కార్పొరేషన్ బ్యాంక్ పంజాగుట్ట బ్రాంచ్, 3476-3/17/11, ద్వారకాపురి కాలనీ, సాయిబాబా టెంపుల్ రోడ్, పంజాగుట్ట, హైదరాబాద్-500 082. ఫోన్: 040-2335 4435, 23354435.

బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన

... 19.02.2018 ... CADL/1/140175 ... CADL/1/160201 ... సం/- అధీకృత అధికారి, కార్పొరేషన్ బ్యాంక్

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED

SHORT TENDER NOTIFICATION TS. No. 21/17-18 of SE/MP/Hyd

Sealed bids are invited from eligible and experienced Bidders in sealed covers for the work of "Conversion of over head line to UG cable on 33kV Jubilee Hills - Golconda feeder including dismantlement of M+6 tower due to construction of 6lane flyover crossing 7 to MBS junction (Shaikpet), Film Nagar Junction, OU Colony Junction and Whisper valley Junction". Sale starts on 10-02-2018, 12:00 Hrs. Last date for Sale of tenders is upto 12:00Hrs, 19-02-2018 and for submission of sealed copies is upto 19-02-2018, 15:00 Hrs and tender opening is at 16:00 Hrs on the same day.

NOTE: The details regarding cost of schedule is available on the website www.tssouthernpower.com. Phone: 040-23431324.

Sd/- SUPERINTENDING ENGINEER, MASTER PLAN CIRCLE, HYD


https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

సంపాదకీయం

మోసం - అవకాశవాదం

పార్లమెంట్‌లో ప్రధాని ప్రసంగం ఫక్తు రాజకీయోపన్యాసాన్నే తలపించింది తప్ప ప్రభుత్వ జవాబుదారీ తనాన్ని ఏకోశానా ప్రతిబింబించలేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బుధవారంనాటి ఆయన ప్రసంగం అడుగడుగునా ఆయన ప్రభుత్వ వైఫల్యాలనే ప్రతిబింబించింది. తాము చేసిందేమిటో, చేయబోయేదేమిటో చెప్పడానికి బదులు గత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలపై విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను మోడీ కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రజలు అది గుర్తించారు గనుకనే కాంగ్రెస్‌ను ఓడించారు. మరి గడిచిన నాలుగేండ్లలో మోడీ ప్రభుత్వం చేసిందేమిటన్నదే ప్రశ్న..! కాంగ్రెస్ దేశాన్ని అవినీతిమయం చేసిందని ప్రధాని దుయ్యబట్టారు. అదీ నిజమే. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ..? నేడు కేంద్రంలో అధికారంతో పాటు అత్యధిక రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి. వీటిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనని ప్రభుత్వమేదైనా ఉందా..? రాజస్థాన్‌లో వసుంధర రాజే ప్రభుత్వం మొదలు మధ్యప్రదేశ్‌లో శివరాజ్ చౌహాన్ ప్రభుత్వం వరకూ అవినీతి మరకలు అంటని బీజేపీ ప్రభుత్వాలెన్ని..!? లలిత్‌మోడీని రక్షిస్తున్న దెవరు? విజయ్‌మాల్యాను సురక్షితంగా దేశం దాటించిందెవరు..? కాంగ్రెస్ వైఫల్యాల ఫలితాన్ని దేశం అనుభవిస్తుందనడంలో ఎవరికీ సందేహం లేదు. కానీ బీజేపీ దానికి ఏవిధంగా భిన్నమో ప్రధాని చెప్పలేకపోయారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో గత ప్రభుత్వాల వైఫల్యాల గురించి మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. కానీ తమ పాలనా కాలం ముగుస్తున్న సమయంలో కూడా అదే విషయాల్ని పదే పదే వల్లించి పబ్బం గడుపుకోజూడటం ముమ్మాటికీ మోడీ ప్రభుత్వ వైఫల్యమూ, ప్రజలను పక్కదారి పట్టించడమూ అని చెప్పక తప్పదు.

మన రాష్ట్ర ప్రభుత్వాలేమో మొదటి నుండీ దీనిపై కేంద్రంతో పోరాడటానికి బదులు అవకాశవాద వైఖరితో రాజీ పడుతూ వచ్చాయి. తీరా పుణ్యకాలం కాస్తా పూర్తయ్యాక ఆఖరి బడ్జెట్‌లో కూడా అన్యాయమే జరిగిందని ఇప్పుడు ఆవేదన ప్రకటిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకుల అవకాశవాద ఫలితమే ఇది.



బీజేపీ ఏ విధంగానూ కాంగ్రెస్ విధానాలకు భిన్నమైంది కాదని ప్రజలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారని ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి. అవినీతికి తోడు తీవ్రమవుతున్న మతోన్మాదాన్ని కూడా ప్రజలు, ప్రతిపక్షాలతో పాటు ఎన్‌డీయే పక్షాలు కూడా గమనిస్తున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తిని మంటగలుపుతూ, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బీజేపీ అనుసరిస్తున్న అహంకార పూరిత ధోరణి, ప్రధాని ఒంటెత్తు పోకడలు ఆలోచింపజేస్తున్నాయి. అందుకే ఎన్‌డీఏ కూటమిలో లుకలుకలు బయల్దేరాయి. బీజేపీ మిత్రపక్షాలేవీ దానితో మనస్ఫూర్తిగా కలిసి నడవలేని స్థితే ఇందుకు నిదర్శనం. 18మంది ఎంపీలతో ఎన్‌డీఏలో భాగస్వామిగా ఉన్న శివసేన మొదటి నుండీ బీజేపీ వైఖరిపై తన అసంతృప్తి వెళ్లగక్కుతూనే ఉంది. మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో వేరుగా పోటీ చేయడమే గాక, గుజరాత్‌లో సైతం బీజేపీకి వ్యతిరేకంగా తన అభ్యర్థులను నిలిపింది. కేంద్ర మంత్రి ఉపేంద్ర కుషావహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ బీహార్‌లో బీజేపీ ప్రత్యర్థి అయిన ఆర్‌జేడీతో కలిసి ఆందోళనలకు దిగుతోంది. కాశ్మీర్ పట్ల బీజేపీ అనుసరిస్తున్న వైఖరి వల్ల పీడీపీతో విభేదాలు రోజు రోజుకు తీవ్రమవుతున్నాయి. నాగాలాండ్‌కు చెందిన నాగాపీపుల్స్ ఫ్రంట్ ఇప్పటికే బీజేపీకి మద్దతు ఉపసంహరించు కుంది. మరో మిత్రపక్షమైన అకాలీదళ్ కూడా బీజేపీతో తెగతెంపులకే ప్రయత్నిస్తోంది. అంతెందుకు. మోడీ, షా ద్వయంపై స్వంత పార్టీలోనే అసంతృప్తికి కొదువలేదనే విషయం కూడా అందరికీ తెలిసిందే..! తాజాగా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అమలుపరచకపోవడంపై టీడీపీ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుండగా, దానికి ఇతర ఎన్‌డీయే పక్షాల మద్దతు పెరుగుతుండటం గమనార్హం.

కానీ ప్రధాని మోడీ మాత్రం వీటన్నిటి నుండి ప్రజల దృష్టి మళ్లిస్తూ ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు ప్రజలపై అపారమైన ప్రేమ కురిపిస్తూ, వారికి జరిగిన అన్యాయాన్ని జపించి న్యాయం చేస్తానని ఒక్కమాట మాత్రం చెప్పలేకపోయారు. తెలుగు రాష్ట్రాలు విభజన హామీల గురించి అడుగుతుంటే.. ఆయన దేశ విభజన గురించి మాట్లాడుతారు..! ఆఖరి బడ్జెట్‌లో కూడా అన్యాయమే జరిగిందన్న తెలుగువారి ఆవేదనను, ఆందోళనలనూ పట్టించుకోకుండా కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలకు పూనుకుంటారు. తెలుగువారిని అవమానించడం కాంగ్రెస్ అలవాటు అంటారు. కానీ వీరు మాత్రం చేసిందేమిటీ..? ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అపాయింట్‌మెంట్ నిరాకరించడం అవమానం కాదా..!? పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిన హామీలను తుంగలో తొక్కడం తెలుగువారిని అవమానించడం కాదా..!? నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అడుగుతున్న అనేక అంశాలపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యసభలో లిఖితపూర్వక హామీ ప్రకటిస్తే.., మేం అధికారంలోకొస్తే వాటిని కచ్చితంగా అమలు పరుస్తామని బీజేపీ తన మానిఫెస్టోలో ప్రకటించింది. ఇప్పుడేమో దానికి చట్టబద్ధత లేదని కట్టుకథలు చెపుతున్నారు. ఇది మోసపూరితం. మన రాష్ట్ర ప్రభుత్వాలేమో మొదటి నుండీ దీనిపై కేంద్రంతో పోరాడటానికి బదులు అవకాశవాద వైఖరితో రాజీ పడుతూ వచ్చాయి. తీరా పుణ్యకాలం కాస్తా పూర్తయ్యాక ఆఖరి బడ్జెట్‌లో కూడా అన్యాయమే జరిగిందని ఇప్పుడు ఆవేదన ప్రకటిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకుల అవకాశవాద ఫలితమే ఇది.

మెయిల్ @ నవతెలంగాణ

గురివింద గింజలు...

గుడ్డొచ్చి.. పిల్లని ఎక్కిరించిందంట..! అదిగో సరిగ్గా అలా ఉంది ప్రధాని మోడీ త్రిపురలోని మాణిక్‌సర్కార్ ప్రభుత్వంపై పేలిన అవాకులూ చవాకులూ. త్రిపురలో ఈనెల 28న జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారానికి అగర్తలా వెళ్లిన నరేంద్రమోడీ త్రిపురలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమనీ మాణిక్‌సర్కార్ పాలన నుండి త్రిపురను విముక్తి చేయాలనటం ఆయన హ్రస్వ దృష్టికి నిదర్శనం. గురివింద గింజ తన నలుపును అసలే ఎరగదట. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మనుషుల మనుగడకే ప్రమాదం ఏర్పడిన విషయాన్ని ప్రపంచం ఓ కంట గమనిస్తూనే ఉంది. దేశమంతటా మహిళలకూ, మైనారిటీలకూ రక్షణ ప్రశ్నార్థకంగా మారిందనే విషయం జగద్విత‌మే..!!

2015లో భద్రతా దళాలకు ప్రత్యేక అధికారాలను చట్టం తొలగించి దేశానికే ఒక ఉదాహరణగా నిలిచింది త్రిపురలోని మాణిక్‌సర్కార్ ప్రభుత్వం. విద్యకు ప్రత్యేకించి ప్రభుత్వ విద్యకు ప్రముఖ స్థానం కల్పించింది. సెప్టెంబర్ 8, 2013 విద్యలో 94.65శాతం అభివృద్ధి సాధించి దేశానికే త్రిపుర రాష్ట్రం తలమానికంగా నిలిచింది. 2011 లెక్కల ప్రకారం పురుషులలో విద్యావంతులు 92.18శాతం ఉండగా, 83.14శాతం మహిళలు ఉండటం అభినందించదగిన అంశం. కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా వల్లెవేస్తున్న 'బేటీ బచావో.. బేటీ పడావో' సూత్రాన్ని త్రిపుర ప్రభుత్వం ఇప్పటికే సంపూర్ణంగా ఆచరించి దేశానికి దారి చూపింది. అంతేకాదు. గత రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి 21.33శాతం వాటాను కేటాయించి అగ్రస్థానంలో నిలిచింది. 2005-06లో 51శాతంగా ఉన్న శిశు మరణాల సంఖ్య 2014-15 నాటికి 20శాతానికి తగ్గింది. ఇది మరో గొప్ప విజయం.


ఎక్కడైతే శాంతీ రక్షణా జమిలిగా ముందుకెళతాయో ఆ రాష్ట్రం స్థూల ఉత్పత్తిలో కూడా ముందే ఉంటుంది. దేశంలో జీడీపీ 5శాతానికి అటూ ఇటుగా ఉన్నకాలంలోనే 2014-15 నాటికి 10శాతానికి పెరిగింది. అంతే కాదు, మోడీకి గుర్తు చేయాల్సిన మరో నిజం.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు గాను వరుసగా ఆరేండ్లు దేశంలోనే మాణిక్‌సర్కార్ ప్రభుత్వం ముందు పీఠిన నిలిచింది. దేశం మొత్తం సగటున 40నుండి 50 రోజులు ఉపాధి ఉండగా త్రిపురలో 2015-16లో 94 రోజులు గరిష్టంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి బడ్జెట్‌ను తగ్గించినా, తన స్వంత బడ్జెట్‌తో విజయవంతంగా కొనసాగించి గ్రామీణ యువతకు త్రిపుర ప్రభుత్వం ఉపాధి కల్పించడం గమనార్హం. అనుసరణీయం.

ఇప్పుడు చెప్పండీ..! త్రిపుర రాష్ట్రానికి కావలసింది రత్నం లాంటి మాణిక్‌సర్కార్ ప్రభుత్వమా లేక రాయికన్నా రాయిలాంటి కసాయి బీజేపీ ప్రభుత్వమా? అందుకే అంటారు ఏనుగులు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయనీ..! ఎవరు ఏంటనేది విజ్ఞులైన త్రిపుర ప్రజలు తొందరలోనే తీర్పునిస్తారు.

- పద్మశ్రీ, హైదరాబాద్.

మార్క్సిస్టు, అంబేద్కరిస్టుల భాగస్వామ్యంతో

కొత్త ప్రయోగం టీ-మాస్



కంచ ఐలయ్య

వివిధ సామాజిక ఉద్యమాల సంఘటిత రూపం తెలంగాణ మాస్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్స్ దీని పూర్తి పేరు. ఈ సంస్థను టీ-మాస్ అని పిలుస్తున్నారు. అంబేద్కరిస్టులు, ఫులే వాదులు, కమ్యూనిస్టులు, హ్యూమనిస్టులు, మహిళా వంటి సంఘాలతో కూడిన సంస్థ ఇది. స్థూలంగా మహాత్మ ఫులే, అంబేద్కర్, కార్ల్‌మార్క్స్‌ల తాత్విక దృక్పథంతో ఇది పని చేస్తోంది. అందుకే టీ-మాస్ బేనర్లపై ఈ ముగ్గురి ఫోటోలుంటాయి. వీటితో పాటు సావిత్రిబాయి ఫులే ఫోటో కూడా ఉండాల్సిందేమో! ఆధిపత్య వర్గాలను ఎదిరించి శూద్ర అతిశూద్రులకు అందులోనూ బాలికలకు చదువు నేర్పడానికి 19వ శతాబ్దంలోనే నడుం బిగించిన స్త్రీ మూర్తి ఆమె. టీ-మాస్‌కు ఆమె కూడా ఒక స్ఫూర్తిదాత.

అంబేద్కరిస్టుల ఏకైక రాజకీయ పార్టీ బీఎస్‌పీకి అధినేతగా ఉన్న మాయావతి మార్క్సిస్టులతో కలిసి పని చేయడానికి తగినంత చొరవ చూపడం లేదు. హిందూత్వ శక్తుల నుండి ప్రాథమిక హక్కులకు ముంచుకొస్తున్న ప్రమాదాన్ని ఆమె గమనించాలి. కమ్యూనిస్టు సంఘాలు అంబేద్కరిస్టు, సామాజిక సంఘాలతో కలిసి తెలంగాణలో చేస్తున్న ప్రయోగం దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించాలి.

సీపీఐ(ఎం) తెలంగాణ కమిటీతో పాటు పలు అంబేద్కరిస్టు, ఫులేవాదుల సంస్థలు, గద్దర్, కాకి మాధవరావు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి దళిత చీఫ్ సెక్రెటరి) కంచ ఐలయ్య షెపర్డ్, విమలక్క (ప్రఖ్యాత ఓబీసీ విప్లవ గాయిని, అరుణోదయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు) ప్రొ॥ పిఎల్.విశ్వేశ్వరరావు (ప్రముఖ ఓబీసీ విద్యావేత్త, ఉస్మానియా విశ్వ విద్యాలయం), యు.సాంబశివరావు (ఓబీసీ సామాజిక నాయకుడు), జెబి రాజు (ప్రముఖ అంబేద్కరిస్టు సామాజిక నాయకుడు) తదితర ప్రముఖుల కృషితో టీ-మాస్ ఆవిర్భవించింది.

పుట్టిన ఆర్నెల్ల వ్యవధిలోనే వందలాది వామపక్ష సామాజిక సంఘాల అండదండలు సంపాదించుకొని టీ-మాస్ ఒక బలమైన సామాజిక ఉద్యమంగా ముందుకొచ్చింది. జనవరి 2018 నాటికి తెలంగాణలో 10,434 గ్రామాలుండగా ఆరు వేల గ్రామాల్లో గ్రామకమిటీలు ఏర్పడ్డాయి. 584 మండలాలకు గాను 400 మండలాల్లో మండల కమిటీలు ఏర్పడ్డాయి. అన్ని జిల్లా మహాసభలు జరిగి విస్తృత ప్రాతిపదికన జిల్లా కమిటీలు ఏర్పడ్డాయి. గణనీయ సంఖ్యలో జనం ఈ జిల్లా సభలలో పాల్గొన్నారు. ఈ సభల్లో, ప్రదర్శనల్లో ఎర్ర జెండాలు, నీలి జెండాలు, ఆకుపచ్చ జెండాలు ధగధగలాడుతూ బహుజనులను ఉత్తేజపర్చాయి. అనేక కులాల కళాకారులు ప్రదర్శనల్లో తమ సాంప్రదాయ వాయిద్యాలను మోగిస్తూ సంఘీభావశక్తిని చాటాయి. గతంలో తెలంగాణ సాధన కోసం పోరాడిన కులాలే నేడు టీ-మాస్ లక్ష్యమైన సామాజిక న్యాయం కోసం నినదిస్తూ వీధుల్లో ప్రతి ధ్వనించాయి.

తెలంగాణ ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం దళిత, గిరిజన, మైనారిటీలదే 93శాతం జనాభా. అయినా దురదృష్టవశాత్తూ వారికి ప్రభుత్వంలో ఎలాంటి పాత్రలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన ఫ్యూడల్ శక్తులకు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్న ఆసక్తిగానీ చిత్తశుద్ధిగానీ లేవు. రాష్ట్ర విభజన డిమాండ్‌ను అధ్యయనం చేసి నివేదికనిచ్చిన శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ ప్రభుత్వంలో ఓబీసీ/ఎస్సీ/ఎస్టీ వర్గాలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని భావించింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ సామాజిక వర్గాల ఆశలను మట్టిలో కలిపింది.

తెలంగాణ సాయుధ పోరాటంతో సహా అనేక కమ్యూనిస్టు ఉద్యమాలు, 1980 దశకంలోని నక్సలైట్ ఉద్యమం తెలంగాణలో సాగాయి. అయినా తెలంగాణ ఏర్పడిన వెంటనే ఫ్యూడల్ శక్తులు కొత్త రాష్ట్రాన్ని తమ కబంధహస్తాల్లోకి తీసుకొన్నాయి. ప్రతి రంగంలోనూ ఫ్యూడల్ శక్తులు ఓబీసీ దళిత వ్యతిరేక చర్యలను చేపట్టాయి. కేరళలో అక్కడ ఒకసారి ఓడితే రెండోసారి వామపక్ష ప్రభుత్వాలు అధికారంలోకి వస్తూ ప్రజాస్వామ్యాన్ని బలవత్తరం చేశాయి. కానీ తెలంగాణలో పరిపాలన నేటికీ ఫ్యూడల్ రాక్షస పిడికిలి నుండి బయటపడలేదు. అందుకే సామాజిక న్యాయంతో పాటు అనేక అంశాల్లో కేరళకంటే తెలంగాణ చాలా వెనకబడి ఉంది. ఇద్దరు బీసీ (అచ్యుతానందన్, పినరయి విజయన్)లు సీపీఐ(ఎం) నుండి అక్కడ ముఖ్యమంత్రులు కాగలిగారు. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక్కరంటే ఒక్క బీసీ కూడా ముఖ్యమంత్రి కాలేకపోయారు. తెలంగాణ ఏర్పడితే తాము ముఖ్యమంత్రులం కాగలమని బీసీ ఎస్సీలు కలలుకన్నారు. తెలంగాణ పాలకులు ఆ కలలను నిద్రలోనే చెదరగొట్టారు.

అంబేద్కరిస్టులతో ఇతర సామాజిక సంస్థలతో చేతులు కలిపి సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ప్రారంభించిన ఉద్యమానికి ప్రజల నుండి గొప్ప మద్దతు లభించింది. 2016 చివరిలో తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా సాగిన మహాజన పాదయాత్రకు బీసీ,, ఎస్సీ, ఎస్టీల నుండి అద్భుతమైన సానుకూల స్పందన లభించింది. పాదయాత్ర ముగింపు సందర్భంగా 2017 మార్చిలో హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రసంగిస్తూ. లాల్-నీల్ ఐక్యత మా లక్ష్యం. జై భీమ్-లాల్ సలాం మా నినాదం అని ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టుల్లో ఉన్న గొప్ప లక్షణం ఏమిటంటే, వారు ఏ నేపథ్యం నుండి వచ్చినా సరే, ఏదైనా ఒక సిద్ధాంతంతో తాము అంగీకరించపోతే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్తారు. తమ కార్యకలాపాలను కొనసాగిస్తారు. బీజేపీ అలాంటిది కాదు. అంబేద్కరిజమే తన సిద్ధాంతమని బీజేపీ



చెప్తుంది. కానీ ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుంది. ఇటీవలి కాలంలోని అనేక సంఘటనలు దీన్ని రుజువు చేస్తున్నాయి. ఈ తేడాను కాలక్రమంలో ప్రజలు గుర్తించారు.

కమ్యూనిస్టులు అప్పుడూ ఇప్పుడూ దళితులూ, బీసీల కోసం పోరాడుతున్నప్పటికీ గతంలో వారు అంబేద్కర్ గురించి చెప్పలేదు. 1990 మండల్ ఉద్యమం తర్వాత మార్క్సిస్టుల వైఖరి అంబేద్కరిజానికి వ్యతిరేకమైందేమోనని అంబేద్కరిస్టులు సందేహించారు. కాగా నేడు తెలంగాణలో సీపీఐ(ఎం) చేస్తున్న ప్రయోగం మార్క్సిస్టులు, అంబేద్కరిస్టుల మధ్య విశ్వాసపూరిత సంబంధాలు నెలకొల్పడానికి దోహదపడింది.

టీ-మాస్ ఒక సామాజిక సాంస్కృతిక విప్లవోద్యమానికి బాట వేసింది. "కుల నిర్మూలన" పుస్తకంలో అంబేద్కర్ చెప్పినట్టు ఓటు ద్వారా సామాజిక న్యాయసాధన లక్ష్యం గల రాజకీయ విప్లవానికి మార్గం వేస్తోంది.

భారత రాజ్యాంగం పట్ల కమ్యూనిస్టుల అవగాహనలో నేడు మౌలిక మార్పు వచ్చింది. ఒక దశలో వారు భారత రాజ్యాంగాన్ని బూర్జువా ఫ్యూడల్ రాజ్యాంగంగా కొట్టేశారు. అనాగరికమైన మనుస్మృతిని భారత రాజ్యాంగం ఎలా పక్కకు నెట్టిందో వారు ఆ రోజుల్లో గమనించలేదు. ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని రక్షించడం ఒక ముఖ్యమైన విప్లవ కర్తవ్యంగా వారు భావిస్తున్నారు.


భారత రాజ్యాంగాన్ని హిందూత్వ శక్తులు ధ్వంసం చేస్తుంటే, కమ్యూనిస్టుల మద్దతు లేకుండా దాన్ని రక్షించడం సాధ్యం కావని బీఎస్‌పీతో సహా అంబేద్కరిస్టులందరూ అర్థం చేసుకోవాలి. తమను తాము రక్షించుకోవడానికి కూడా నేడు అంబేద్కరిస్టులకు కమ్యూనిస్టుల మద్దతు అవసరం. వర్గ-కుల అణచివేతను క్రమంగా రద్దు చేయడానికి తోడ్పడే ఒక లీగల్ డాక్యుమెంట్‌గా సాధ్యమైనంత మేరకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.

ఎన్నికల్లో అంబేద్కరిస్టులు, మార్క్సిస్టుల మధ్య ఐక్యత ఏర్పడడానికి ముందు దేశవ్యాప్తంగా ఇద్దరి భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమాలు సాగాలి. మహారాష్ట్ర లోని భీమా-కోరేగాం పోరాటంలో ఇది కన్పించింది. ఈ మార్గంలో దేశవ్యాప్త ఉద్యమానికి తెలంగాణలో మాదిరిగా ఒక నిర్మాణ స్వరూపం కూడా ఏర్పడాలి.

ఇలాంటి దీర్ఘకాలిక ఐక్యత ఏర్పడటానికి అంబేద్కరిస్టులు, మార్క్సిస్టుల నుండి ఎక్కువగా రచనలు రావాలి. చర్చాగోష్ఠులు సాగాలి. చాలా కృషి అనంతరం తెలంగాణలో టీ-మాస్ ఏర్పడింది. దేశంలో ఈరోజు ప్రజాస్వామిక, లౌకిక, సోషలిస్టు విలువలకు ప్రమాదం దూసుకొస్తుండగా మార్క్సిస్టు, అంబేద్కరిస్టుల మధ్య పూర్తిస్థాయిలో ఈ ప్రయత్నం అవసరం.

దురదృష్టవశాత్తు నెహ్రూవాదుల్లో కొందరు అవినీతి ఊబిలో కూరుకుపోయి ప్రభుత్వాన్ని హిందూత్వ శక్తులకు అప్పగించారు. కమ్యూనిస్టులు సుదీర్ఘకాలం బెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పటికీ అవినీతికి పాల్పడలేదని మనం గమనించాలి. ఆ రాష్ట్రాల్లో నరమేధాలు కూడా జరగలేదు. కానీ అంబేద్కరిస్టుల ఏకైక రాజకీయ పార్టీ బీఎస్‌పీకి అధినేతగా ఉన్న మాయావతి మార్క్సిస్టులతో కలిసి పని చేయడానికి తగినంత చొరవ చూపడం లేదు. హిందూత్వ శక్తుల నుండి ప్రాథమిక హక్కులకు ముంచుకొస్తున్న ప్రమాదాన్ని ఆమె గమనించాలి. కమ్యూనిస్టు సంఘాలు అంబేద్కరిస్టు, సామాజిక సంఘాలతో కలిసి తెలంగాణలో చేస్తున్న ప్రయోగం దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరించాలి. ■

రైతు పంట పండేనా ?



కొండూరు వీరయ్య

బడ్జెట్ కూడా రానురాను సుపరిపాలన లాంటి భావనగా మారుతోంది. సుపరిపాలన అన్నది. ఫీల్ గుడ్ లాంటిది. ఆర్థిక సంస్కరణ ల్లాంటిది. ఈజ్ ఆఫ్ డూయింగ్ లైఫ్ లాంటిది. (మీ బతుకులు బాగు చేస్తున్నామన్న భరోసా). నూట పాతిక కోట్లమందికి నూటపాతిక కోట్ల రూపాల్లో కనిపిస్తుంది. ప్రతిఫలిస్తుంది. అటువంటి భావనలు ముందుకు తెచ్చినపుడే ఎవరికి వారు ఇది మనకోసమే అనుకునే అవకాశం కలుగుతుంది. బడ్జెట్ ఉద్దేశ్యాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారినుద్దేశించి బీజేపీ శ్రేణులు 'ప్రభుత్వం ప్రజల బాగుకోసం పని చేస్తుంటే ఓర్వలేకపో తున్నారన్న' వ్యాఖ్యలు కూడా విన్నాం. అరచేతిలో వైకుంఠం చూపి ఈ బడ్జెట్‌లో అర్థంకాని పీటముడులు అనేకం. అందులో ఒకటి సాగు వ్యయంపై 50శాతం అదనపు ఆదాయం వచ్చేలా వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించి అమలు చేస్తున్నామన్న బడ్జెట్ ప్రకటన.

2014 ఎన్నికల ప్రణాళికలో బీజేపీ రైతాంగాన్ని సంక్షోభం బారి నుండి కాపాడటం కోసం వ్యవసాయానికి అయ్యే ఖర్చుకు అదనంగా 50శాతం జోడించి మరీ మద్దతు ధర నిర్ణయిస్తామని వాగ్దానం చేసింది. ఎన్నికల వాగ్దానాలు నీటిమీద రాతల కన్నా దారుణంగా మారాయన్న వాస్తవం మరో సారి మోడీ సర్కార్ రుజువు చేసింది. 2016లో స్వరాజ్ అభియాన్ స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు సమాధానమిస్తూ ఎన్నికల ప్రణాళిక వాగ్దానాన్ని అమలు చేస్తే దేశంలో ధరల కల్లోలం చెలరేగుతుందనీ, నిత్యావసర వస్తువులు పేదలకు అందుబాటులో లేకుండా పోతాయని అందువల్ల సదరు వాగ్దానం ఆచరణ సాధ్యం కాదని నిర్మొహమాటంగా వెల్లడించింది. మరి 2018 బడ్జెట్‌లో తాము ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని, ఈ పాటికే రైతాంగానికి సేద్యపు ఖర్చు కంటే అదనంగా 50శాతం రొక్కం దక్కేలా వ్యవసాయోత్పత్తుల ధరల విధానాన్ని నిర్ణయించి అమలు చేస్తున్నామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతేకాదు. కనీస మద్దతు ధరకు, మార్కెట్ అమ్మకం ధరకు మధ్య వ్యత్యాసాన్ని కూడా ప్రభుత్వం రైతుకు జమ చేస్తుందని కూడా ప్రకటించారు. ఇక్కడ నన్ను తొలుస్తున్న ప్రశ్న ఒక్కటే.

ఎన్డీయే అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ఈ వాగ్దానం అమలు జరుగుతుంటే మరి కేంద్ర ప్రభుత్వ అత్యున్నత న్యాయాధికారి (సొలిసిటర్ జనరల్)కు ఈ విషయం తెలియదా? సుప్రీం కోర్టులో పై సమాధానం దాఖలు పర్చేటప్పుడు ఆర్థిక, వ్యవసాయ, న్యాయశాఖలకు సంబంధించిన అధికారులు సంప్రదించు కున్నారా లేదా? ఒక వేళ సంప్రదించుకుంటే కనీసం న్యాయాధికారి సంగతి పక్కన పెట్టి వ్యవసాయ, ఆర్థిక శాఖ అధికారులకన్నా ఈ విషయం తెలీదా? తెలిస్తే మరి అటువంటి తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయటానికి న్యాయాధికారి ఎలా సాహసించారు? ఇవన్నీ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించిన తర్వాత కూడా ఆర్థిక మంత్రి పార్లమెంట్ సాక్షిగా 40కోట్ల రైతాంగం చెవిలో పూలు పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారా అన్న ప్రశ్నలు తొలుస్తున్నాయి.

మరో అంశాన్ని కూడా మనం పరిశీలించాల్సి ఉంది. ఆర్థిక మంత్రి ప్రకటించినట్టు రైతాంగానికి వ్యవసాయ ఖర్చు కంటే అదనంగా 50శాతం

' ఈ బడ్జెట్‌లో పైన ప్రస్తావించిన విషయాలకు సంబంధించి చర్చ గానీ, సమాధానం గానీ, విధానాల ఉపసంహరణ ప్రకటన గానీ ఏ మాత్రం ప్రస్తావించకుండా వ్యవసాయానికి అయ్యే ఖర్చుకు యాభై శాతం అదనంగా జోడించి రైతుల పంట పండిస్తామని ప్రభుత్వం ప్రకటించటం ఎన్నికల సమయంలో చేసే బూటకపు వాగ్దానంగానే మిగులుతుంది తప్ప ఆచరణలోకి రాదు. '

మద్దతు ధరల రూపంలో దక్కుతున్నపుడు మరి మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలో - అన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలే - రైతాంగం రోడ్లమీదకు ఎందుకు వచ్చినట్టు? రోడ్లెక్కితిరి పో... మరి ఆందోళనకారులుగా మారిన రైతాంగంపై పోలీసు కాల్పులకు బదులు ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంతో సమాధానం చెప్పి ఆందోళనలు విరమింపచేసి ఉండొచ్చు. కానీ అలా జరలేదు. పైగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఎంతో కొంత రాయితీ ఇస్తున్నామని చెప్పుకోవటానికి ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. గుజరాత్‌లో అధికారం మత్తు తలకెక్కినందున బీజేపీ ప్రభుత్వం ఆ ప్రయత్నం చేయలేదు. ఫలితంగా రైతాంగం ఆధిపత్యపు ఓటింగ్ కలిగిన అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ తుడిచిపెట్టుకు పోయింది. ఎన్డీయే అధికారంలో ఉన్న నాలుగేళ్లల్లో మూడేండ్లు కరువుబారిన పడ్డాయి. ఈ పరిస్థితుల్లో వ్యవసాయం



దివాళా తీసింది. రైతులు అప్పుల పాలయ్యారు. నగదు లావాదేవీలు ఆన్‌లైన్ సేవలుగా మారటంతో ఈ బరువు మరింత భారమైంది. ఈ సంవత్సరం జరిగే ఎన్నికల్లో బీజేపీకి కీలకమైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఎదురుపడితే ఆకాశంలో ఎగురుతున్న మోడీ గాలిబుడగ పంచరు కాక తప్పదు.

బడ్జెట్‌లో ధరలకు సంబంధించి మరో మోసపు కోణం. ఆర్థిక శాఖ అభిప్రాయంలో రైతాంగానికి మద్దతు ధరలు అందిస్తే, సాగు ఖర్చుకు అదనంగా యాభైశాతం ఆదాయం గ్యారంటీ చేస్తే దేశంలో ధరలు ఆకాశాన్నంటుతాయి. గత నాలుగేండ్లలో ధరలను అదుపులో పెట్టగలిగామని, బీజేపీ ప్రభుత్వం సాధించిన అతి గొప్ప విజయాల్లో అదొక్కటనీ బీజేపీ టముకు వేసుకొంటోంది. మరి బడ్జెట్ ఉపన్యాసం నిజమైనదే అయితే, ఆర్థికశాఖ అంచనాల ప్రకారం వినిమయ ధరల సూచీ పెరుగుతూ పోవాలి. కనీస మద్దతు ధరల విధానం ఏడాదికి రెండు సార్లు నిర్ణయవుతుంది. ఈ ఆర్థికశాఖ సూత్రం, న్యాయాధికారి అవగాహన సరైనదే అయితే ఏడాదికి రెండు సార్లు మాత్రమే వ్యవసాయంతో ముడిపడి ఉన్న వినియోగవస్తువుల ధరలు మారాలి. కానీ ఆర్థిక శాఖ టోకు ధరల సూచీ, వినియోగ ధరల సూచీ వారానికి ఒకసారి విడుదల చేస్తుంది. నెలసరి సగటు లెక్కించి ప్రభుత్వోద్యోగుల భత్యాన్ని నిర్ణయిస్తారు. మరి ఈ సూత్రం కూడా సరైన పాలనా సూత్రమైతే వారానికి ఒకసారి వినియోగ ధరల సూచి, టోకు ధరల సూచి ఎందుకు మారుతున్నట్టు?

ప్రభుత్వం బాకాగా మారిన వ్యవసాయ ధరల నిర్ణాయక కమిషన్ సరికొత్త వాదనలు ముందుకు తెస్తోంది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయాన్ని గిట్టుబాటైన వ్యాపకంగా మార్చాలని సిఫార్సు చేసింది. ఏ ప్రాతిపదిక అనుసరించాలన్న అంశం అపరిష్కృతంగానే ఉంది. బడ్జెట్ ప్రవేశపెట్టాక ఆర్థిక మంత్రి విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ ధరలకు, మద్దతు ధరలకు మధ్య తేడాను కూడా రైతులకు జమ చేస్తామన్న వాగ్దానం కూడా కీలకమైనది. ఈ ప్రకటన చేయటం ద్వారా మద్దతు ధర, మార్కెట్ ధర ఒకటి కాదు అన్న వాస్తవాన్ని ప్రభుత్వం అంగీకరించింది. సుదీర్ఘకాలంగా రైతు ఉద్యమాలు ఈ వాదన ముందుకు తెస్తున్నాయి. ప్రత్యేకించి ఆర్థిక సంస్కరణలు, వ్యవసాయోత్పత్తుల దిగుమతుల సరళీకరణ అమలైన ఈ 30ఏండ్లలో మార్కెట్ ధరలకు, మద్దతు ధరలకు మధ్య అంతరం బాగా పెరిగిపోతుందన్న విషయం విదితమే.


ఈ పరిస్థితుల్లోనే వ్యవసాసయోత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ నిర్ణయించే విధానం అమల్లోకి వచ్చింది. ఈ బోనస్ ధర ప్రధానంగా ఎఫ్‌సీఐ, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా లెవీ ధాన్యానికి వర్తించి అమలు జరిగేది. మద్దతు ధరకు జోడించిన బోనస్ ధర వల్ల రైతాంగానికి ఏటా వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం దక్కేది. కానీ బీజేపీ అధికారానికి వచ్చిన తొలి నెల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన బోనస్ ధరను ఎఫ్‌సీఐ, లేదా కేంద్ర ప్రభుత్వ వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ సంస్థలు చెల్లించబోవని కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ద్వంద్వంగా ప్రకటించింది. తదనుగుణంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆ బోనస్ ధర భారం మోయటానికి సిద్ధం కాకపోవటంతో మొత్తంగా బోనస్ ధర విధానానికే ప్రభుత్వాలు స్వస్తి చెప్పాయి. ఇదే విషయాన్ని ఎఫ్‌సీఐని ప్రయివేటీకరించటానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన శాంతాకుమార్ కమిటీ నిర్ధారించింది. ఈ కమిటీ సిఫార్సులను ఒకవైపు అంగీకరిస్తూనే మార్కెట్ ధరలకు మద్దతు ధరలకు మధ్య తేడాను రైతులకు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించటం పచ్చిబూటకం

ఈ బడ్జెట్‌లో పైన ప్రస్తావించిన విషయాలకు సంబంధించి చర్చ గానీ, సమాధానం గానీ, విధానాల ఉపసంహరణ ప్రకటన గానీ ఏ మాత్రం ప్రస్తావించకుండా వ్యవసాయానికి అయ్యే ఖర్చుకు యాభై శాతం అదనంగా జోడించి రైతుల పంట పండిస్తామని ప్రభుత్వం ప్రకటించటం ఎన్నికల సమయంలో చేసే బూటకపు వాగ్దానంగానే మిగులుతుంది తప్ప ఆచరణలోకి రాదు. నాటి యూపీఏ ప్రభుత్వం రైతాంగానికి రుణమాఫీ పథకాన్ని ఎన్ని లోపాలతోనైనా అమలు చేసింది. ఈ పథకం అమలు కారణంగా ఎంతో కొంత మేర రైతుల చేతుల్లో రొక్కం కనబడింది. తదుపరి పంటలకు పెట్టుబడిగా మారింది. ఎన్డీయే ప్రతిపాదించిన ఈ చివరి బడ్జెట్ దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది. రైతాంగం ఆదాయ, వ్యయాలను మార్కెట్ గానుగకు కట్టేసి రైతాంగపు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించటం అంటే ప్రభుత్వం రైతాంగాన్ని మరోమారు మోసం చేయటానికి సిద్ధంకావటమే తప్ప మరోటి కాదు.

సెల్: 9871794037

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

మానవి
నవతెలంగాణ
manavi@navatelangana.com



స్వప్న డిగ్రీ పూర్తి చేసింది. బీఎడ్ చేసి డిఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగం సంపాదించింది. డిగ్రీ చేసేటప్పడే రమేష్‌తో ప్రేమలో పడింది. స్వప్నకు జాబ్ వచ్చిన ఏడాది తర్వాత అతనికి కూడా ఉద్యోగం వచ్చింది. అతనూ గవర్నమెంట్ టీచరే. ఇద్దరూ ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత పెద్దలకు చెప్పి పెండ్లి చేసుకున్నారు. పెండ్లి తర్వాత స్వప్నకు కష్టాలు మొదలయ్యాయి. ఇన్ని కష్టాలు పడుతున్న ఆమె ఒక్క ఫోన్ కాల్‌తో తన జీవితాన్ని మార్చేసుకుంది. నిత్యం వేధించే భర్తను దారికి తెచ్చుకుంది. అదెలా జరిగిందో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చదవండి...

ఒక్క ఫోన్ కాల్ ఆమె జీవితాన్ని మార్చేసింది

రమేష్‌కు అనుమానం ఎక్కువ. భార్య ఎవరితో మాట్లాడినా భరించలేడు. అది పైకి కనిపించకుండా మొదట్లో జాగ్రత్తపడేవాడు. నిత్యం స్వప్నను వెంబడించేవాడు. ఆమె పని చేసే స్కూలు సిటీకి కాస్త దూరంగా ఉంటుంది. దాంతో రోజూ రెండు ఆటోలు, బస్సు మారి స్కూల్‌కి వెళ్ళాలి. ఆమె వెళ్ళిన తర్వాత వెనకే వెళ్ళి ఆమె ఎవరితో మాట్లాడుతుంది, ఏం చేస్తుంది ఆరాలు తీసేవాడు.

మొదట్లో ఇవేవీ స్వప్నకు తెలియదు. ఒకసారి తెలిసిన వారు రమేష్‌ను చూశామని చెప్పినా ఆమె వాళ్ళ మాటలు నమ్మలేదు. ఒకరోజు భర్త తన వెనకే రావడం స్వయంగా చూసింది. సాయంత్రం ఇంటికి వెళ్ళిన తర్వాత నిలదీస్తే "నేనెప్పుడు వచ్చాను. అది నేను కాదు. నువ్వు ఎవరినో చూసి నన్ననుకున్నావు' అంటూ బుకాయించాడు.

గతంలో ఇద్దరు టీచర్లు రమేష్‌ను చూశామని చెప్పడం, తర్వాత స్వయంగా తనే చూడడం... ఇవన్నీ భర్తపై ఆమెకు అనుమానం వచ్చేలా చేశాయి. అయితే కొన్ని రోజులు ఆమె ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయింది. భర్త స్కూల్‌కి సరిగా వెళుతున్నాడో లేదో అడిగింది. రోజూ అతను స్కూల్‌కి ఆలస్యంగా వస్తున్నాడని తెలుసుకుంది. ఆ సమయంలో రమేష్ తన వెనకే వచ్చి చూసి పోతున్నాడని తెలిసి బాధపడింది.

తనలో తను బాధపడుతూ కూర్చోకుండా రమేష్‌ని గట్టిగా నిలదీసింది. దాంతో అసలు నిజం చెప్పాడు. 'నువ్వు నాకంటే చాలా అందంగా ఉంటావు. అందరితో కలివిడిగా ఉంటావు. ఎవరితో పడితే వాళ్ళతో చనువుగా మాట్లాడుతుంటావు. అందుకే నాకు భయం. నువ్వు నన్ను ఎక్కడ వదిలి వెళ్ళిపోతావో అని ఇలా చేస్తున్నాను' అని చెప్పుకొచ్చాడు.

ఐద్వా అదాలత్
సెల్ : 9490098024

భర్త మాటలకు ఎలా స్పందించాలో స్వప్నకు అర్థం కాలేదు. తనపై అతనికి ఉన్న అనుమానాన్ని ఎలా తొలగించాలో తెలియక సతమవుతుంటే తెలిసిన వారు ఐద్వా లీగల్‌సెల్‌కు వెళ్ళమంటే వచ్చి తన బాధంతా చెప్పుకుంది.

స్వప్న బాధను తెలుసుకున్న లీగల్‌సెల్ సభ్యులు రమేష్‌కు లెటర్ పంపారు. కానీ అతను రాలేదు. దాంతో సభ్యులు ఫోన్ చేస్తే "మేడమ్ నాకు ఎక్కడికీ రావాలని లేదు. భార్యను అనుమానించడం తప్పే. ఇకపై అలా చేయను. ఇప్పుడు మీ దగ్గరకు రావడానికి నాకు సెలవులు కూడా ఇవ్వరు. కొన్ని రోజులు సమయం ఇవ్వండి. తర్వాత వస్తాను" అన్నాడు.

దాని సభ్యులు ఫోన్లోనే 'మీరు చదువుకున్న వారు. బాధ్యత కలిగిన టీచర్ వృత్తిలో ఉన్నారు. అలాంటి మీరు ఇలా ప్రవర్తిస్తే ఎలా? స్వప్న మిమ్మల్ని ఎప్పుడూ తక్కువగా చూడలేదు. అయినా మీరూ ఉద్యోగం చేస్తున్నారు. అంత అభద్రతా భావం ఉంటే ఎలా? మీకంటే అందంగా ఉన్నంత మాత్రాన భార్య మిమ్మల్ని వదిలిపోతుందని ఎలా అనుకుంటారు. పైగా మీరిద్దరూ ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. పెండ్లికి ముందు మీ ఇద్దరికీ ఆరేండ్ల పరిచయమని చెప్పింది స్వప్న. ఆ సమయంలో ఒకరి గురించి ఒకరు ఏం తెలుసుకున్నారు. అనవసరంగా స్వప్నను అనుమానించి సంసారాన్ని నాశనం చేసుకోవద్దు. మీరంటే మీభార్యకు ఎంతో ఇష్టం. మీ ప్రవర్తనతో చిరాకు తెప్పించి ఆమె ప్రేమకు దూరం కావొద్దు' అని చెప్పారు.

దానికి అతను 'మీరు చెప్పింది నిజమే. ఎందుకో ఇప్పటి బయటి పరిస్థితులు చూస్తుంటే అలాగే అనిపిస్తుంది. మా స్కూల్లో ఓ టీచర్ అలాగే చేసింది. అందుకే నాకు భయం. స్వప్న నాకు ఎక్కడ దూరం అవుతుందో అని అనుక్షణం ఆమెను వెంటాడుతున్నాను. ఒక్కోసారి నా ప్రవర్తన నాకే నచ్చడం లేదు. ఎంత సర్దిచెప్పుకుందామన్నా నా మనసు నా మాట వినడం లేదు. ఇప్పుడు నేనేం చేయాలో మీరే చెప్పండి' అంటూ బాధపడ్డాడు.

> మొదట్లో ఇవేవీ స్వప్నకు తెలియదు. ఒకసారి తెలిసిన వారు రమేష్‌ను చూశామని చెప్పినా ఆమె వాళ్ళ మాటలు నమ్మలేదు. ఒకరోజు భర్త తన వెనకే రావడం స్వయంగా చూసింది. సాయంత్రం ఇంటికి వెళ్ళిన తర్వాత నిలదీస్తే "నేనెప్పుడు వచ్చాను. అది నేను కాదు. నువ్వు ఎవరినో చూసి నన్ననుకున్నావు' అంటూ బుకాయించాడు.

'ఇతరుల జీవితంలో జరిగిన సంఘటనలు మీ జీవితంలో కూడా జరుగుతాయేమోనని భ్రమపడితే ఇలాంటి సమస్యలే వస్తాయి. స్వప్న మిమ్మల్ని మార్చుకోవాలనే ఉద్దేశంతో మా దగ్గరకు వచ్చింది. అదే మరో అమ్మాయి అయితే నిజంగానే మిమ్మల్ని వదిలేసి వెళ్ళిపోయేది. ఆమెకు ఉద్యోగం ఉంది, తన కాళ్ళపై తాను నిలబడగలదు. కానీ తనకు మీరు కావాలి. అనవసరంగా మీ పిచ్చి ప్రవర్తనతో ఆమెను ఇబ్బంది పెట్టవద్దు. మీరు వెంటనే ఓ సైకాలజిస్టును కలవండి. ట్రీట్‌మెంట్ తీసుకోండి' అని చెప్పారు.

'సైకాలజిస్టు దగ్గరకు వెళితే అందరూ పిచ్చివాడని అనుకుంటారేమో' అన్నాడు. సైకాలజిస్టు దగ్గరకు వెళితే పిచ్చి వాళ్ల అనుకోవడం పెద్ద పొరపాటు. ముందు ఆ ఆలోచన మీ మనసులో నుంచి తీసివేయండి. చదువుకున్న మీ లాంటి వాళ్ళే ఇలా ఆలోచిస్తే ఎలా? మనకు ఆరోగ్యం బాగోకపోతే డాక్టర్ దగ్గరకు ఎలా వెళతామో మనసు బాగోకపోతే సైకాలజిస్టు దగ్గరకు వెళ్ళడం కూడా అలాగే వెళ్ళాలి. మన మనసులోని భావాలను ఇతరులతో పంచుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి' అని చెప్పారు.

లీగల్‌సెల్ సభ్యులు అంతగా చెప్పిన తర్వాత అతను సైకాలజిస్టు దగ్గరకు వెళ్ళడానికి ఒప్పుకున్నాడు. చెప్పినట్లే ఓ మంచి సైకాలజిస్టును దగ్గరకు కూడా వెళుతున్నాడు. రెండు వారాల తర్వాత స్వప్న లీగల్‌సెల్‌కు ఫోన్ చేసి "మేడమ్ మీరు చెప్పినట్టే మా వారు సైకాలజిస్టు దగ్గరకు వెళుతున్నారు. గతం కంటే ఆయనలో చాలా మార్పు వచ్చింది' అని చెప్పింది.

దానికి సభ్యులు 'వేరెవరికో జరిగిన సంఘటనలు తన జీవితంలో కూడా జరుగుతాయేమోనని నీ భర్త భయపడుతున్నాడు. నువ్వు అతనికి ఎక్కడ దూరమైపోతావో అని ఇలా ప్రవర్తిస్తున్నాడు. అతనితోపాటు నువ్వు కూడా అప్పుడప్పుడు సైకాలజిస్టు దగ్గరకు వెళుతుండు. అప్పుడు అలనికీ ధైర్యం వస్తుంది. మీ ఇద్దరూ కలిసి కొన్ని రోజులు ఎక్కడికైనా వెళ్ళిరండి. అప్పుడు అతని మనసులో ఉన్న భయాలు తొలగిపోతాయి. మీ ఇద్దరూ దగ్గరవ్వడానికి అవకాశం ఉంటుంది' అని చెప్పారు. సభ్యులు చెప్పినట్లే ఆమె చేసింది.

మళ్ళీ రెండు నెలల తర్వాత లీగల్‌సెల్‌కు ఫోన్ చేసి 'అంతా మీరు చెప్పినట్టే చేశాను. మీరు మావారికి చేసిన ఒక్క ఫోన్ కాల్ ఇప్పుడు నా జీవితాన్నే మార్చేసింది. మావారు నాతో చాలా ప్రేమగా ఉంటున్నారు. గతంలో మాదిరిగా ప్రవర్తించడం లేదు. స్కూల్‌కి కూడా మంచిగా వెళుతున్నారు. మావారు ఇక్కడికి రాకపోయినా మీరు ఫోన్ చేసి ఆయనకు అన్నీ వివరంగా చెప్పారు. ఆయన కూడా మీరు చెప్పినట్టు నడుచుకున్నారు. నాకిప్పుడు చాలా సంతోషంగా ఉంది. మరో సంతోషకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు నాకు మూడో నెల. డెలివరీ తర్వాత మీ దగ్గరకు ముగ్గురం కలిసి వస్తాం' అని చెప్పి సంతోషంగా ఫోన్ పెట్టేసింది.

సలీమ

నిల్వ చేస్తున్నారా?



ప్రతిరోజూ బజారుకెళ్లడానికి సమయంలేకనో.. బద్ధకించో ఒకేసారి కొని రిఫ్రిజిరేటర్లలో నిల్వచేస్తుంటారు చాలామంది. ఇలా చేయాల్సిన దాని కంటే అధిక కాలం నిల్వ చేయడం వల్ల పోషకాలు కోల్పోవడంతోపాటు కొన్ని రకాల హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లు వృద్ధి చెందే అవకాశం ఉంది. కాబట్టి ఏయే ఆహారాలు ఎన్ని రోజులు నిల్వ ఉంటాయో తెలుసుకొంటే తాజాదనంతో ఆరోగ్యం కూడా!

- కోడిగుడ్లు గది సాధారణ ఉష్ణోగ్రత వద్ద కన్నా రిఫ్రిజిరేటర్‌లోనే సురక్షితంగా ఉంటాయి. కొన్న తర్వాత అవి రెండు వారాలపాటు తాజాగా ఉంటాయి. ఉడికించినవయితే రెండు రోజుల పాటు నిల్వ ఉంటాయి. పసుపు సొనను నీటిలో ఉంచి రెండు రోజులు పాటు నిల్వ చేయొచ్చు. గుడ్డు సన్నగా కోలగా ఉండే భాగాన్ని కిందికి పెట్టి భద్రపరచడం వల్ల అవి త్వరగా పగలవు.. వండటానికి అరగంట ముందు ఫ్రిజ్ నుంచి తీస్తే సరి. గిన్నెడు నీళ్లల్లో గుడ్డును వేసినప్పుడు అది మునిగితే తాజాగానే ఉన్నట్టు లెక్క.
- ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే వాటి శుభ్రత.. నిల్వల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. పాలకూర, తోటకూర, కొత్తిమీర వంటి వాటిని నేరుగా వండి తినేయడం కాకుండా ముందుగా వాటిపై చల్లిన కీటకనాశన రసాయనాలను ఉప్పు కలిపిన నీటిలో శుభ్రం చేసుకోవాలి. ఇక నిల్వ విషయానికి వస్తే రిఫ్రిజిరేటర్లలో ఇవి రెండు రోజులకు మించి నిల్వ ఉండవు. పాలకూర వంటివి త్వరగా కుళ్లిపోతాయి. చల్లని నీటిలో కడిగి నీరు మొత్తం పోయిన తర్వాత గాలిచొరని డబ్బాలో పెట్టి, ప్రత్యేకంగా ఇచ్చిన అరలో పెట్టాలి.
- పాలు, పాల ఉత్పత్తులను నిల్వచేసే విషయంలో పరిశుభ్రత.. పాశ్చురైజేషన్ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. పాశ్చరైజేషన్ చేసిన పాలను మూడు రోజుల పాటు వాడుకోవచ్చు. దాంతో పాటు ప్యాకెట్‌పై ముద్రించిన కాలపరిమితిని పరిశీలించడం తప్పనిసరి. పెరుగు, చీజ్ వంటివి నాలుగు రోజులు నిల్వ ఉంటాయి.
- వండిన కూరలని, పండ్లని ఫ్రిజ్‌లో ఉంచితే ఎన్నిరోజులయినా నిల్వ ఉంటాయి అనుకొంటారు చాలామంది. కానీ ఇది పొరపాటు. వాటికీ ఒక పరిమితి ఉంది. వండిన కూరలు రెండు రోజులకు మించితే తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. అలాగే పండిన నిమ్మ జాతి పండ్లు ఫ్రిజ్‌లో పదిరోజుల వరకు ఉంటే... యాపిల్, పియర్స్ పండ్లు మూడు నెలల వరకు నిల్వ ఉంటాయి. టమాటాని ఎక్కువ రోజులు నిల్వ ఉంచితే టమాటాలు పగిలిన చోట బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. అందుకే వాటిని శుభ్రంగా కడిగి వంటకు ఉపక్రమించడం మేలు.
- మాంసాన్ని నిల్వ ఉంచే కొద్దీ బ్యాక్టీరియా రెట్టింపు వేగంతో వృద్ధి చెందుతుంది. ఇక చేపలు, రొయ్యలు వంటివి డీప్‌ఫ్రిజ్‌లో చిల్లర్‌లో భద్రపరచడం వల్ల కొన్ని వారాలు పాటు నిల్వ ఉంటాయి. రొయ్యలనయితే పొట్టు తీసి ప్రత్యేక పాలిథీన్ బ్యాగుల్లో ఉంచాలి. చేపలను కూడా పొలుసు తీసి శుభ్రం చేసి చిల్లర్‌లో ఉంచితే రెండు మూడు రోజులు నిల్వ ఉంటాయి. కానీ కొన్ని రకాల టాక్సిన్లు విడుదలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి ఎక్కువ నిల్వ పనికిరాదు.
- చీజ్, కేక్, గుడ్లు వంటి వాటిని ఐదు నుంచి ఎనిమిది డిగ్రీల వద్ద ఉంచాలి. పాల ఉత్పత్తులను నాలుగు డిగ్రీల వద్ద ఉంచితే సరి. కాయగూరలు, ఆకుకూరలు, క్యాలీఫ్లవర్, యాపిల్, వంటి వాటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరలో ఎనిమిది నుంచి పది డిగ్రీల మధ్యలో ఉంచాలి. శీతల పానీయాలను పది నుంచి పదిహేను డిగ్రీల మధ్య ఫ్రిజ్ తలుపులో ఉంచాలి.

❄

'మానవి' మీ స్పందన

'మానవి' పేజీలు మీకెలా ఉన్నాయి? ఇంకా ఏం కావాలనుకుంటున్నారు? మీ కుటుంబ సభ్యుల, మిత్రుల స్పందన ఎలా ఉంది? 'నవతెలంగాణ' కార్యాలయానికి రాయండి. మీ సూచనలు, సలహాలు ఇ-మెయిల్ navamaanavi@gmail.com కు తెలియ జేయండి.

మా చిరునామా

మానవి, నవతెలంగాణ దినపత్రిక,
ఎం.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, 1-8-664, అజామాబాద్, ఆర్.టి.సి. కళ్యాణ మండపం సందు, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 020. లేదా 94900 99016కు ఫోన్ చేయండి. ఇప్పటికే మా ప్రయత్నాలను అభినందిస్తూ స్పందిస్తున్న వారికి కృతజ్ఞతలు.



బరువు తగ్గడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారా! అయితే బ్లడ్ గ్రూప్ (రక్తం రకం) ను బట్టి డైట్ ను అనుసరిస్తే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. ప్రతిరోజు తీసుకునే ఆహారాన్ని బట్టే శరీరం, రక్తంలో రసాయనిక చర్యలు జరుగుతాయి. ఈ ప్రభావం బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది. జీర్ణక్రియ శక్తిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఆహారం తీసుకోవాలో అర్థం అవుతుంది. ఏ బ్లడ్ గ్రూప్ వారు ఏ రకమైన ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం...

బ్లడ్ గ్రూప్‌ను బట్టి...



'ఓ' గ్రూప్ : 'ఓ' బ్లడ్ గ్రూప్ ఉన్నవారు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకుంటే మంచిది. వాటిలో చేపలు, మాంసం, కూరగాయలు, గింజలు, బీన్స్, ఆకుకూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. శరీర బరువులో సహజంగా మార్పులు వస్తాయి. ఈ రకమైన ఆహారం తీసుకుంటున్న సమయంలో కడుపులో ఏదైన ఇబ్బందిగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

'ఏ' గ్రూప్ : 'ఏ' బ్లడ్ గ్రూప్ ఉన్నవారు చాలా బలహీనంగా ఉంటారు. దాంతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా తక్కువగా ఉంటుంది. 'ఏ' గ్రూప్ వారు నాన్ వెజ్‌కు దూరంగా ఉండటం మంచిది. బరువు తగ్గాలంటే 'ఏ' గ్రూప్ వారు పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, బీన్స్, గింజలు, చిరుధాన్యాలు, చేపలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బరువు తగ్గడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

'బి' గ్రూప్ : ఈ రకమైన రక్తం ఉన్నవారు ఆకుకూరలు, గుడ్లు, తక్కువ కొలెస్ట్రాల్ ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. 'బి' బ్లడ్ గ్రూప్ ఉన్నవారు కార్న్, టమాటాలు, గింజలు, నువ్వులు తక్కువ మోతాదులో తీసుకోవాలి. 'బి' గ్రూప్ వాళ్లకు సహజంగా జీవక్రియ తక్కువగా ఉంటుంది. కాబట్టి పైన చెప్పబడిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. 'బి' రక్తం గ్రూప్ వాళ్లు త్వరగా అలసిపోతారు, ఆహారం తీసుకున్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుదల కనిపిస్తుంది. కాబట్టి సమయానికి భోజనం చేయాలి. ముఖ్యంగా 'బి' గ్రూప్ వాళ్లు ఈ విధమైన డైట్‌ను ఫాలో అయితే శరీర బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.

'ఏబీ' గ్రూప్ : ఈ రకమైన బ్లడ్ గ్రూప్ ఉన్నవారు ఆకుకూరలు, చేపలు, పాలు వంటివి ఆహారంతో చేర్చుకోవాలి. ఈ గ్రూప్ వాళ్లకు కడుపులో ఆమ్లతత్వం తక్కువగా ఉంటుంది. కాబట్టి ఆమ్ల గుణాలున్న పదార్థాలను ఎక్కువగా తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ❄

ఇట్లా చేద్దాం

అల్లం, వెల్లుల్లి పేస్టు ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే దాంట్లో ఒక చెంచా వేడి వంట నూనెను కలిపి ఫ్రిజ్‌లో పెట్టాలి.

వంట సోడాతో...



వంట సోడా చర్మ సౌందర్యానికి ఎంతగానో సహాయపడుతుంది. ఇది మొటిమలు, పాదాలు అందంగా తయారు చేయడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. వంట సోడా వల్ల కలిగే లాభాలను గురించి తెలుసుకుందాం...

- చర్మం మృదువుగా, అందంగా కనిపించాలంటే సహజ సిద్ధమైన పదార్థాలను ఉపయోగించాల. దాంతో పాటు ఎనిమిది గంటలు నిద్ర పోవడం, పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఒక చెంచా వంట సోడాలో తాజాగా ఉన్న రెండు చెంచాల నారింజ రసాన్ని కలపాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి, మెడకు 15 నిమిషాలు పట్టించాలి. ఆ తర్వాత గోరు వెచ్చటి నీటితో కడగాలి. ఇలా వారం రోజు ల పాటు చేయడం వల్ల చర్మపై ఉండే మృత కణాలు పూర్తిగా తొలగిపోయి చర్మం కాంతివంతంగా తయారవుతుంది.
- మొటిమల సమస్యను దూరం చేయడంలో వంట సోడా బాగా పని చేస్తుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటుంది. ఒక చెంచా వంట సోడాలో కొద్దిగా నీటిని కలిపి పేస్టులా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మొటిమలు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ఉన్న చోట రాసుకోవాలి. పేస్టు పూర్తిగ ఆరిన తర్వాత గోరు వెచ్చటి నీటితో కడగాలి. ముఖం శుభ్రంగా కడిగిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకుంటే చర్మం తాజాగా కనిపించడంతో పాటు మొటిమల బాధ నుంచి విముక్తి పొందవచ్చు.
- ఒక చెంచా వంట సోడాలో చెంచా వెనిగర్, కొద్దిగా నీళ్లు కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక స్ప్రే బాటిల్ లో నింపుకొని ముఖాన్ని కడగాలి. ఇది మంచి క్లెన్సర్ లా పని చేస్తుంది. ఇలా ముఖాన్ని శుభ్రంగా కడిగిన తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ రాసుకుంటే మంచిది. ❄

ఇన్ఫెక్షన్ నుంచి విముక్తి..



చలికాలంలో జలుబు, గొంతు నొప్పి, ఇన్‌ఫెక్షన్లు బాగా ఇబ్బంది పెడుతుంటాయి. వీటిని అధిగమించాలంటే ఇంట్లోనే కొన్ని చిట్కాలు ప్రయత్నిస్తే సరి.

- గొంతు మంట, నొప్పి అనిపిస్తే.. దాల్చిన చెక్క నూనె చెంచా తీసుకొని అందులో మరో చెంచా తేనె కలిపి తాగితే ఫలితం ఉంటుంది.
- వెల్లుల్లిలో యాంటీబ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు అధికం. వెల్లుల్లిని మెత్తగా చేసి అందులో కొంచెం ఉప్పు, కారం కలిపి వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే రుచిగా ఉండటమే కాదు.. గొంతు ఇన్‌ఫక్షన్లు కూడా తగ్గుతాయి.
- గ్లాసు గోరువెచ్చని నీళ్లలో అర స్పూను చొప్పున దాల్చిన చెక్క పొడి, మిరియాల పొడి కలపాలి. కాసేపయ్యాక వడకట్టుకుని పుక్కిలించాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేయడం వల్ల సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.
- కప్పు పాలలో చిటికెడు పసుపు చేర్చి తీసుకుంటే.. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు సమస్యను త్వరగా దూరం చేస్తుంది. అంతేకాదు, వేడినీళ్ళలో తేనె వేసుకొని పుక్కిలించినా చాలు. ❄

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

ఢిల్లీలో సీఎం కేసీఆర్..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యక్తిగత పనుల నిమిత్తం ముఖ్యమంత్రి కేసీఆర్.. శుక్రవారం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. గతంలో అక్కడే కంటికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. మరోసారి వైద్యుల్ని కలిసేందుకు వెళ్లినట్టు ముఖ్యమంత్రి కార్యాయల వర్గాలు తెలిపాయి. ఇదే సమయంలో ఆయన ప్రధాని మోడీని కలవాలని భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్నందున.. ఆయన వచ్చేదాకా ఢిల్లీలోనే మకాం వేయాలని తసీఎం భావిస్తున్నట్టు తెలిసింది. మోడీ వచ్చిన తర్వాత ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయి.. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరి చేయాలంటూ కోరతారని సమాచారం. రైల్వే ప్రాజెక్టులు, పసుపు కర్మాగారం తదితరాంశాలను కూడా కేసీఆర్ ఏకరువు పెట్టాలని భావిస్తున్నట్టు అధికారవర్గాలు వివరించాయి.

ఫార్మా-డీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మా-డీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, కార్యదర్శి కోట రమేష్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫార్మా-డీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ వెంటనే స్పందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పది రోజులుగా ఫార్మా-డీ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 30 పడకల ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో ఫార్మా-డీ విద్యార్థులను క్లినికల్ ఫార్మాసిస్టులుగా నియమించాలని డిమాండ్ చేశారు.

నరబలి కేసులో వీడని మిస్టరీ

- తొమ్మిది రోజుల్లో 70 మందిని విచారించిన పోలీసులు
- రాజశేఖర్ ఇంట్లో, పరిసరాల్లో సోదాలు
- డీఎన్ఏ పరీక్షలకు రక్త నమూనాలు, చిన్నారి తల భాగం

నవతెలంగాణ - సిటీబ్యూరో/ఉప్పల్

హైదరాబాద్ ఉప్పల్ చిలుకానగర్‌లో శిశువు నరబలి కేసు మిస్టరీ ఇంకా వీడలేదు. తొమ్మిది రోజులుగా విచారణ చేస్తున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. క్యాబ్ డ్రైవర్ రాజశేఖర్‌తోపాటు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జనవరి 31 అర్ధరాత్రి గ్రహణం సమయంలో ఎవరో పూజలు చేసి పాపను బలిచ్చినట్టు పోలీసులను రాజశేఖర్ తప్పుదారి పట్టించాడు. అతని ఇంటిపై పసికందు తల లభించింది. అతడిచ్చిన సమాచారంతో సమీపంలోని నరహరి ఇంట్లో క్షుద్ర పూజలు జరిగినట్టు పోలీసులు ముందుగా అనుమానించారు. ఈ క్రమంలో మెకానిక్ నరహరి, అతని కొడుకు రంజిత్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరానికి పాల్పడినట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదు. మిస్టరీగా మారిన కేసును తొమ్మిది రోజులుగా విచారిస్తున్న పోలీసులు దాదాపు 70 మందికిపైగా అనుమానితులతో మాట్లాడారు. అయితే, ఎలాంటి సమాచారం లభించకపోవడంతో శాస్త్రీయంగా విచారించాలని దృష్టి కేంద్రీకరించారు. మరోవైపు కేసు విషయంలో రాజశేఖర్ వ్యవహార శైలిపై అనుమానం రావడంతో పోలీసులు చిలుకానగర్‌లోని అతని ఇంటితోపాటు పలు ప్రాంతాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. క్లూస్ టీమ్‌తోపాటు జాయింట్ సీపీ తరుణ్‌జోషి, డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలపై ఆరాతీశారు. వీరితోపాటు డాగ్‌స్క్వాడ్, ఎస్‌ఓటీ విభాగాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలంలో కొన్ని రక్త నమూనాలను సేకరించిన పోలీసులు వాటితోపాటు చిన్నారి తల భాగాన్ని డీఎన్ఏ పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. మరోవైపు గతేడాది నవంబర్‌లో పాతబస్తీ బహదూర్‌పురాలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న షనాజ్, బబ్లూ దంపతుల కుమార్తెను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినదానిపై అక్కడ కేసు నమోదైంది. ఆ కేసు మిస్టరీ ఇప్పటికీ వీడలేదు. ఆ పాప వయస్సు మూడునాలుగేండ్ల మధ్య ఉండటంతో నరబలికి గురైన పాప, కిడ్నాప్‌నకు గురైన పాప ఒకటేనా అని పోలీసులు అనుమానిస్తున్నారు.

డ్రగ్స్ ముఠా గుట్టురట్టు


- 20 గ్రాముల కొకైన్, 3 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

నవతెలంగాణ - సిటీబ్యూరో

హైదరాబాద్‌లో గుట్టుచప్పుడు కాకుండా మాదకద్రవ్యాలను అమ్ముతున్న ముగ్గురు నైజీరియన్లను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 20 గ్రాముల కొకైన్, మూడు గ్రాముల హెరాయిన్, రెండు పాస్‌పోర్టులతో పాటు 11 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ రాధాకిషన్‌రావు వివరాల ప్రకారం.. నైజీరియాకు చెందిన అనోల్డ్ మార్టియన్స్ డోనాల్క్ (28), ఓకోరి జాన్ చుక్వు(26), ఓగ్జీ ఫిలిప్ కెలిచుక్వు (27)లు 2016లో స్టూడెంట్, టూరిస్టు వీసాలపై హైదరాబాద్‌కు వచ్చారు. సులువుగా డబ్బులు సంపాదించేందుకు డ్రగ్స్ సరఫరాను ఎంచుకున్నారు. ఈ క్రమంలోనే ఇండియాలోని పలు మెట్రో నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్లతో చేతులు కలిపారు. ముంబాయిలో రెండువేల రూపాయలకు గ్రాము చొప్పున మాదకద్రవ్యాలను కొనుక్కొని వచ్చి హైదరాబాద్‌లో రూ.10 వేలకు గ్రాము చొప్పున విక్రయిస్తున్నారు. మాదక ద్రవ్యాల సరఫరాపై పోలీసులు నిఘాపెట్టి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఎవరెవరికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నదానిపై విచారణ చేస్తున్నామని డీసీపీ తెలిపారు.

'అక్షయపాత్ర'ను రద్దు చేయాలి

- కలెక్టరేట్‌ను ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు
- భారీగా పోలీసుల మోహరింపు
- తోపులాట..నాయకుల ఈడ్చివేత..అరెస్టులు



నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించడాన్ని నిరసిస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం కలెక్టరేట్‌ను పెద్ద ఎత్తున ముట్టడించారు. ఉదయాన్నే తరలొచ్చిన కార్మికులు కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థకు అప్పగించి తమ పొట్టకొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పోలీసులు వారి ప్రదర్శనను అడ్డుకున్నారు. ఈ క్రమంలో కార్మికులు, పోలీసులకు మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మహిళా కార్మికులు, ఆందోళన చేస్తున్న నాయకులను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీసు వ్యాన్‌లల్లో ఎత్తి పడేశారు. అయినా కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు స్పందించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు నాయకులతో చర్చలు జరుపుతామని వారిని ఆహ్వానించడంతో కార్మికులు ఆందోళన విరమించారు. తొలుత కార్మికుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని అయిలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మండే వీరహను మంతరావు, కాంగ్రెస్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవ, బత్తుల వీరయ్య, ఇతర పార్టీల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారా యణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయా పార్టీల నాయకులు ప్రసంగించారు. అధికారు లు మధ్యాహ్న భోజన కార్మికుల పక్షాన స్పందించకుంటే అక్షయపాత్ర రద్దు చేసేంత వరకూ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

భీమవరం సిద్ధం

నేటి నుంచి మూడురోజుల పాటు సీపీఐ(ఎం) 25వ రాష్ట్ర మహాసభలు

- నేడు ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న అఖిలభారత నాయకులు
- 300 మంది వాలంటీర్ల సేవలు
- ప్రత్యేక ఆకర్షణగా భీమవరం ఫెస్ట్



ఏలూరు: సీపీఐ(ఎం) 25వ రాష్ట్ర మహాసభలకు భీమ వరం అరుణశోభితమైంది. ఈ నెల 10 నుంచి మూడురోజులపాటు నిర్వహించనున్న మహా సభల నేపథ్యంలో పట్టణమంతా ఎర్రజెండాల రెపరెపలతో అరుణవర్ణం పులుముకుంది. రాష్ట్రంలోని పదమూడు జిల్లాలకు చెందిన జిల్లా, పట్టణ, మండలాలకు ప్రాతినిధ్యం వహించే 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు కానున్నారు. ఎఎస్ఆర్ నగర్‌లోని అల్లూరి సీతా రామరాజు సాంస్కృతిక కేంద్రంలో మూడు రోజులు ఈ సభలు జరగను న్నాయి. తొలిరోజు శనివారం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభో పన్యాసం చేయనున్నారు. అనంతరం వివిధ వామపక్షాల ప్రధాన నాయకులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రసంగించ నున్నారు. శనివారం మధ్యాహ్నం భీమవరం పాతబస్టాండ్ నుంచి జువ్వలపాలెం రోడ్డు, బొంబాయి స్వీట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, మావుళ్లమ్మ గుడి రోడ్డుగుండా లూథరన్ హైస్కూల్ గ్రౌండ్ వరకూ పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహిం చనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభ జరగనుంది. బహిరంగ సభకు ఏచూరితోపాటు పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, బివి రాఘవులు తదితరులు హాజరు కానున్నారు. ప్రదర్శన, సభకు దాదాపు 50 వేల మంది వరకూ హాజరు కానున్నట్లు అంచనా వేస్తున్నారు. 'ఇంటికో మనిషి, ఊరుకో బండి' భీమవరం తరలిరావాలంటూ సిపిఎం శ్రేణులు కొన్నిరోజులుగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

అమ్మాయిలు బీర్లు కొడుతున్నారు అమ్మో.. నాకు భయమేస్తుంది

- గోవా సీఎం మనోహర్ పారికర్



పనాజీ: అమ్మాయిలూ బీర్లు తాగడం ప్రారంభించా రని అలాంటి వారి గురించి తెలుసుకొని భయపడుతు న్నానని గోవా సీఎం మనోహర్ పారికర్ తెలిపారు. పోర్వోరియంలోని లెజిస్లేచర్ సెక్రటేరియట్ నిర్వహించిన స్టేట్‌యూత్ పార్ల మెంట్ సదస్సులో ఆయన మాట్లా డుతూ.. సహన శక్తి హద్దులు దాటుతుందని చెప్పారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపో యిందన్నారు. ఇటీవల తాను ఐఐటీ- ముంబయికి వెళ్లినప్పుడు మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులను గమనించానని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారిం చేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రధానంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరముందన్నారు.

మూడు దేశాల పర్యటనలో మోడీ

- పాలస్తీనా టూర్‌కు తొలి భారత ప్రధాని

న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడు దేశాల పర్యటనకు బయల్దేరారు. ఈ పర్యటనలో పాలస్తీనాకు వెళ్తున్నారు. పాలస్తీనా వెళ్తున్న తొలి భారత ప్రధాని మోడీ.శుక్రవారం జోర్డాన్ రాజధాని అమ్మాన్ చేరుకోగా,ఆ దేశ రాజు అబ్దుల్లా బిన్ అల్ హుస్సేన్ ఘన స్వాగతం పలి కారు. గత ఏడాది పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ భారత్ పర్యట నలో.. మోడీని కలిసినపుడు తమ దేశాన్ని సందర్శించాల్సిందిగా ఆహ్వానించారు. కాగా మోడీ ఆరునెలల కింద జెరూసలేం వెళ్లారు.ఇపుడు పాలస్తీనా వెళ్లటంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

సింగరేణి సమ్మె వాయిదా

డిఎల్‌సీతో చర్చలు సఫలం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్‌లో ఈనెల 14 నుంచి తలపెట్టిన సమ్మెను వాయిదా వేస్తున్నట్టు నాలుగు జాతీయ కార్మికసంఘాలు ప్రకటించాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోవట్లేదని పేర్కొంటూ జాతీయ కార్మిక సంఘాలు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారంనాడిక్కడి కేంద్ర కార్మికశాఖ కార్యాలయంలో డిప్యూటీ లేబర్ చీఫ్ కమిషనర్ శ్యాంసుందర్ జాతీయ కార్మికసంఘాల నేతలతో చర్చలు జరిపారు. మంద నర్సింహారావు (సీఐటీయూ), గట్టయ్య, వి సీతారామయ్య (ఏఐటీయూసీ), జనక్‌ప్రసాద్, నర్సింహారెడ్డి (ఐఎన్‌టీయూసీ), పులి రాజారెడ్డి (బీఎమ్ఎస్) తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం నుంచి డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్, జనరల్ మేనేజర్ (పర్సనల్) ఆనందరావు, ఐఆర్ నుంచి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. జాతీయ కార్మికసంఘాలు లేవనెత్తిన పలు డిమాండ్లపై అధికారులు సానుకూలంగా స్పందించారు. అయితే నిర్ణయించిన గడువులోపు అమలు చేయకుంటే తిరిగి ఆందోళన బాట పడతామని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరించాయి.

1. డిపెండెంట్ ఉద్యోగాలు - కోర్టు ఆర్డర్‌కు అనుగుణంగా అడ్వకేట్ జనరల్‌తో చర్చించి తదనుగుణంగా అమలు చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది.
2. పది లక్షలపై వడ్డీ - వచ్చే బోర్డు సమావేశంలో ఆమోదించి బ్యాంక్ రుణం పొందిన కార్మికునికి వడ్డీని రీయింబర్స్‌మెంట్ చేయడానికి విధివిధానాలు తయారు చేశామని చెప్పారు.
3. పేర్ల మార్పిడి - చట్టపరమైన అనేక ఇబ్బందుల దృష్ట్యా గెలిచిన సంఘంతో స్ట్రక్చరల్ సమావేశంలో అగ్రిమెంట్ ద్వారా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.
4. కార్మికుల ఇండ్లకు ఏసీ సౌలభ్యం - ప్రస్తుతం అందుబాటులో ఉన్న ట్రాన్స్‌ఫారాలకు అనుకూలంగా ఉన్న ఇండ్లకు తొలి విడతలో 20 శాతం మూడునెలల్లోనూ, మిగతావాటిని 2018 లోపు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.
5. మెడికల్ బోర్డు - ప్రస్తుతం సెలవు పెట్టుకున్నవారు, సగం జీతం (హెచ్‌పీఎల్) పొందేవారికి దీన్ని కొనసాగిస్తూ 2018 మార్చి 31లోపు జేబీసీసీఐ నిర్ణయం ప్రకారం అమలు చేస్తామని, మిగిలిన వారికి, డ్యూటీ చేస్తామనే కార్మికులకు పదిరోజుల్లో నిర్ణయం తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పై అంశాలపై మార్చి 12వ తేదీ మరోసారి జరిగే చర్చల్లో కన్సలేషన్ హామీల అమలు తీరును బట్టి స్పందిస్తామని, అప్పటి వరకు ఈనెల 14వతేదీ తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు జాతీయ కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు.

త్రిపురలో సీపీఐ(ఎం) కార్యాలయంపై దాడి

అగర్తలా : త్రిపురలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంపై ఇండిజెనియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) శ్రేణులు దాడికి దిగాయి. ఈఘటనలో ఐదుగురు సీపీఐ (ఎం) కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఐజీ కేవీ శ్రీజేష్ తెలిపిన వివరాల ప్రకారం...తకార్జాలాలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంపై శుక్రవారం దాడి జరిగింది. ఘటనా స్థలికి చేరుకుని అల్లర్లను అదుపు చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు కానిస్టేబుల్స్ కూడా గాయపడ్డారని ఐజీ తెలిపారు. కాగా, ఈనెల 18న త్రిపురలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన తకర్జాలా అభ్యర్థి రామేంద్ర దెబ్బార్మా, అతని బృందంపై బీజేపీ మిత్రపక్షమైన ఐపీఎఫ్‌టీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని త్రిపుర సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి బిజాన్ ధర్ పేర్కొన్నారు. సీపీఐ(ఎం) కార్యకర్తలపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఈ దాడి వెనుక బీజేపీ కుట్ర దాడి ఉండొచ్చని అన్నారు. ఈ ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగినప్పటికీ పోలీసులు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తకర్జాలా, గోలఘాటి, అంపీనగర్ ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలను మోహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

సీసీఈకి దోస్త్ నిర్వహణ బాధ్యత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం (2018-19)లో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ (సీసీఈ)కి అప్పగించింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ విధానాన్ని 2016-17 విద్యాసంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల ప్రక్రియను సీసీఈ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. గతంలో ఉన్న విధానాన్నే సీసీఈ పాటిస్తుందని తెలిపారు.

ఫీజులు పెంచాలి: ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సంఘం

రాష్ట్రంలో డిగ్రీ, పీజీ కోర్సులకు వంద శాతం ఫీజులను పెంచాలని ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షులు జి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి టి విజయ్‌భాస్కర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. గతేడాది పెంచిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ప్రవేశాలు, ఉమ్మడి పరీక్షల విధానం ఉన్నపుడు ఉమ్మడి ఫీజుల విధానం ఉండాల్సిందేనని తెలిపారు. సరళంగా దోస్త్ నిర్వహణ చేయాలని, మిగిలిన సీట్లు కాలేజీ యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో భర్తీ చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.

యూరోపియన్ ఏఎన్ఎంలకు స్థూలవేతనం ఏది ?

బేసిక్‌ను పెంచడంపై అసంతృప్తి

- ప్రభుత్వం మోసం చేసిందని విమర్శలు
- 18 ఏండ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వం నిర్ణయంపై యూరోపియన్ ఏఎన్ఎంలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వారి వేతనాన్ని రూ.10 వేల నుంచి రూ.21 వేలకు పెంచుతూ ఫైల్‌పై సంతకం చేసిన సంగతి తెలిసిందే. అయితే, తమ డిమాండ్ బేసిక్ పెంచడం కాదనీ.. స్థూలవేతనం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. 18 ఏండ్లుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా ? అని ప్రశ్నిస్తున్నారు.

ఏమిటీ యూరోపియన్..ఏమా కథా?

2001-04 మధ్యకాలంలో 1,962 మంది మహిళలను మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్ఏ)లను ప్రభుత్వం కాంట్రాక్టు ఏఎన్ఎంలుగా నియమించింది. డీఎస్సీ, రోస్టర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన నియమకాలు చేపట్టింది. వారందరికీ వంద శాతం స్థూల వేతనం (గ్రాస్ సాలరీ) నెలకు రూ.7,150 చెల్లిస్తామని 2001 ఫిబ్రవరి 26న జీఓ నెం.217, 2002 మే 22న విడుదల చేసిన జీఓ నెం.459 ఉత్తర్వుల్లో పేర్కొంది. 2008 వరకు రాష్ట్ర ప్రభుత్వమే ఈ మొత్తం చెల్లిస్తూ వచ్చింది. అయితే, 2009లో కేంద్ర ప్రభుత్వం 'యూరోపియన్ కమిషన్' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టింది. రాష్ట్రంలో పనిచేస్తున్న 1,192 మంది (తెలంగాణ 482, ఏపీ 710) కాంట్రాక్టు ఏఎన్ఎంలను ఈ పథకంలో చేర్చుకుంది. అదే వేతనం చెల్లిస్తూ వచ్చిన కేంద్రం ఏడాది తరువాత ఆ పథకాన్ని ఎత్తివేసింది. నాటి నుండి ఏఎన్ఎంలకు కష్టాలు మొదలయ్యాయి. పథకం నుండి కేంద్రం తప్పుకున్న తరువాత కూడా వారిని రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లుగానే గుర్తిస్తూ వస్తున్నది. నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తున్నా తమ పరిధిలో లేరని చెబుతున్నది. దీనిని ఏఎన్ఎంలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తే.. స్కీం వర్కర్లుగా ఎలా గుర్తిస్తారని మండిపడుతున్నారు. కాగా యురోపియన్‌లకు ఏపీలో స్థూల వేతనం చెల్లించేందుకు అక్కడి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదు. స్థూల వేతనం ప్రకారం ఒక్కో ఏఎన్ఎంకు నెలకు రూ.29,350 ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం రెగ్యులర్ ఏఎన్ఎంల బేసిక్‌తో సమానంగా నెలకు రూ.10,020 ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇదే వేతనాన్ని సీఎం కేసీఆర్ ఇటీవల రూ.21 వేలకు పెంచారు.


ఇలా ఉండగా, యూరోపియన్ పథకానికి ముందు మిగిలిన 769 మంది కాంట్రాక్టు ఏఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వ పథకంలోనే కొనసాగడంతో వారందరినీ పర్మినెంట్ చేసింది. యూరోపియన్ పథకంలో పనిచేసిన వారిని పక్కనబెట్టింది. 'మీరు కేంద్ర ప్రభుత్వ పథకం స్కీంలో ఉన్నారు కాబట్టి పర్మినెంట్‌కు అనర్హులు అంటూ' చెబుతున్నది. దీంతో బాధితులు తమకు న్యాయం చేయాల్సిందిగా ఏండ్ల తరబడి మంత్రులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకుండా పోతున్నది.

ఈ నేపథ్యంలో 2016 జూన్ 10న నాటి ఇన్‌ఛార్జీ కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా ఉన్న డాక్టర్ లలితకుమారి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఏఎన్ఎంలు క్రమబద్ధీకరణకు అర్హులేనని, అలా కాకపోతే 2015 పీఆర్సీ ప్రకారం వేతనాన్ని రూ.10,020 నుంచి రూ. 21,230 పెంచాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అయితే, రెగ్యులర్ ఏఎన్ఎం మినిమం టైం స్కేల్ కంటే కాంట్రాక్టు ఏఎన్ఎం వేతనం ఎక్కువగా ఉండరాదని 2016 అక్టోబర్ 13న అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజేశ్వర్ తివారీ మెమో నెం.7624 జారీ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ కొంతమంది ఏఎన్ఎంలు హైకోర్టును ఆశ్రయించారు. స్థూల వేతనం చెల్లించాల్సిందిగా హైకోర్టు బాధితులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. నెలలు గడుస్తున్న తీర్పు అమలు కాకపోవడంతో కొంతకాలంగా ఏఎన్ఎంలు దశల వారీగా ఉద్యమాలు చేస్తున్నారు. రెండు సార్లు ప్రగతి భవన్‌ను ముట్టడించారు. ఉన్నతాధికారుల ఎదుటే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కొంతమందిపై పోలీసులు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. వీటన్నింటినీ నేపథ్యంలో ఇటీవల వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



(ఫైల్)


బేసిక్ కాదు.. స్థూల వేతనం చెల్లించాలి



పోరాటాల ఫలితంగానే సీఎం కేసీఆర్ వేతనాన్ని పెంచారు. కృతజ్ఞతలు. అయితే, సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. నిబంధనల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతున్నాం.

- శశికళ, యూరోపియన్ ఏఎన్ఎం, సరూర్‌నగర్ పీహెచ్‌సీ

హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి



నిబంధనల ప్రకారం నియామకమైన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరి స్తామని సీఎం కేసీఆర్ అనేక సార్లు ప్రకటించారు. యూరోపియన్ విషయంలో హామీని నిల బెట్టుకుంటారని ఆశిస్తున్నాం. వేతనం పెంపును ఆహ్వానిస్తున్నాం. సీఎం, మంత్రి, కమిషనర్‌కు కృతజ్ఞతలు.

- ప్రసన్న, వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగుల సంఘం నాయకురాలు

కాంట్రాక్టర్ల ఒత్తిడితోనే ప్రాజెక్టుల డిజైన్లు

ప్రభుత్వ నియంతృత్వ విధానాలపై పోరాడాలి : పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపు

- మీడియా సమావేశంలో ప్రత్యామ్నాయాలు సూచించిన పాలమూరు ఇంజినీర్ల ఫోరం ప్రతినిధులు



మాట్లాడుతున్న ప్రొ.హరగోపాల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కాంట్రాక్టర్ల ఒత్తిడితోనే రాష్ట్రంలో ప్రాజెక్టుల రూపకల్పన జరుగుతున్నదని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ విమర్శించారు. నీళ్ల విషయంలో నిపుణుల అభిప్రాయాలే తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్టు వ్యవహరించటం అప్రజాస్వామికమన్నారు. పాలమూరు ఇంజినీర్ల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నియంతృత్వ విధానాలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ విషయంలో విస్త ృతంగా చర్చించి వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోలేక పోవటం విచారకరమన్నారు. నీటి కేటాయింపులో పాలమూరు జిల్లాకు అన్యాయం జరిగిందని అనేక సార్లు భిన్నమార్గాల్లో ప్రభుత్వానికి చెప్పినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి ప్రాజెక్టుకు నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి కాకుండా శ్రీశైలం నుంచి మరో మార్గంలో తీసుకోవాలని చెప్పినా ప్రభుత్వం కనీసం ఆలోచించలేదన్నారు. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల మధ్య ప్రభుత్వం కృత్రిమంగా వైరుధ్యం సృష్టిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాలమూరు ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం పున్ణపరిశీలన చేయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాల వినియోగానికి ప్రత్యామ్నాయాలు సూచిస్తున్నట్టు పాలమూరు ఇంజినీర్ల ఫోరం ప్రతినిధులు తెలిపారు. ఫోరం అధ్యక్షుడు ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోనే ఎత్తైన ప్రదేశమైన లక్ష్మీదేవిపల్లికి కృష్ణా, గోదావరి నీటిని తరలించటం ద్వారా అక్కడి నుంచి రంగారెడ్డి, హైదరాబాద్‌లకు నీరందిచవచ్చన్నారు. పాలమూరు జిల్లా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులను మళ్లీ రీడిజైన్ చేయాలని కోరారు. విశ్రాంత ఇంజినీర్ రామకృష్ణా రెడ్డి మూడు ప్రత్యామ్నాయాలను సూచించారు. పాలమూరు జిల్లా కోసం మొదటి దశలో జూరాల నుంచి 30 రోజుల్లో 60 టీఎంసీల నీటిని తీసుకోవాలన్నారు. తద్వారా పడమటి మహబూబ్‌నగర్ జిల్లాలోని మక్తల్, నారాయణపేట, కొడంగల్, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, పూర్వపు రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్ ప్రాంతానికి నీరందించాలని సూచించారు. రెండవ దశ పథకంలో భాగంగా శ్రీశైలం నుంచి 30 రోజుల్లో 60 టీఎంసీల నీటిని తీసుకుని మధ్య, తూర్పు పాలమూరు ప్రాంతంలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు, పూర్వపు రంగారెడ్డి జిల్లాలోని తూర్పు ప్రాంతానికి నీరందించాలన్నారు. నార్లాపూర్ డిండి పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఇది జరగక పోతే కల్వకుర్తి ఆయకట్టు పూర్తిగా దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అవసరాలకు నాగార్జునసాగర్ నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఏఎమ్మార్ పథకం ద్వారా ఫ్లోరైడ్ ప్రాంతాలకు నీరందించటంతో గత పాలకులతో పాటూ ప్రస్తుత పాలకులు కూడా విఫలమయ్యారని విమర్శించారు. 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి అంచేస్తున్నామని పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన నీటి వాటా సాధించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలతో కలసి పోరాటం చేస్తామని తెలిపారు. పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

అమెరికాలో మరోసారి షట్ డౌన్

స్తంభించిన ప్రభుత్వ కార్యకలాపాలు

- ఆర్థిక బిల్లులకు ఆమోదం తెలపని సెనెట్
- ప్రతినిధుల సభలోనూ అదే పరిస్థితి
- ప్రజల్లో తీవ్ర ఆందోళన





వాషింగ్టన్: అమెరికాలో మరోసారి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించాయి. నిర్ణీత గడువులోగా ద్రవ్య వినిమయ బిల్లు కాంగ్రెస్‌లో ఆమోదం పొందకపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తాయి. ఇలా ప్రభుత్వ కార్యకలాపాలు ఆగిపోవడం మూడు వారాల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. రెండేండ్ల వరకు నిధుల వినియోగానికి ప్రభుత్వానికి వీలు కల్పించే ఈ బిల్లు గురువారం అర్ధరాత్రిలోగా ఉభయసభల్లో ఆమోదం పొందాల్సి ఉంది. అయితే, ఖర్చులపై పరిమితి విధించేందుకు తాను ప్రవేశపెట్టిన సవరణపై చర్చించాలంటూ రిపబ్లికన్ సెనేటర్ రాండ్ పాల్ పట్టుబట్టారు. దాంతో సెనేట్‌లో బిల్లుపై ఓటింగ్ ఆగిపోయింది. సెనేట్ ఆమోదించిన తర్వాత మాత్రమే ఆ బిల్లుపై హౌజ్ ఆఫ్ రిప్రెజెంటేటివ్స్‌లో ఓటింగ్ జరిగే వీలుంటుంది. శుక్రవారం ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇలాంటి పరిస్థితులు గతనెలలోనూ తలెత్తిన సంగతి తెలిసిందే. అప్పుడు కూడా యూఎస్‌లో మూడు రోజుల పాటు ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

రాత్రి ఒంటి గంటకు తిరిగి సమావేశమై ప్రభుత్వ ఖర్చులకు సంబంధించిన బిల్లు ఆమోదింపజేసే ప్రయత్నంలో ఉన్నారు. బిల్లును సెనేట్‌లో ఆమోదించిన అనంతరం వెంటనే ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టి తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం కోసం పంపించనున్నారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఈ ప్రక్రియను పూర్తి చేసి షట్‌డౌన్‌ను నిలిపేయనున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందినట్టయితేనే ఆరు వారాల వరకు ప్రభుత్వానికి నిధులు అందుతాయి.

గత నెల 20న అమెరికా షట్‌డౌన్ అయిన సంగతి తెలిసిందే. మూడు రోజుల అనంతరం దేశంలో పరిపాలనను గాడిలో పెట్టేందుకు అధికార పక్షంతో డెమోక్రటిక్ పార్టీ ఒప్పందానికి వచ్చింది. దీంతో ఫిబ్రవరి 8వ తేదీ వరకు జరగాల్సిన ఖర్చులకు సంబంధించిన బిల్లును ఆమోదించారు.

సీపీఎస్ రద్దు కోసం 22న మండలాల్లో ధర్నాలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్టు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సరోత్తంరెడ్డి, చెన్నకేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం పీఆర్‌టీయూ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సరోత్తంరెడ్డి పీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీపీఎస్ రద్దు విషయమై శాసనసభలో తీర్మానం చేయాలనీ, సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపు ఉత్తర్వులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సామల సుశీలమ్మ, బుచ్చిరెడ్డి, పీఎల్ నర్సింహారెడ్డి, నారాయణరావులను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు జనార్ధన్‌రెడ్డి, పూల రవీందర్, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బడుల మూతపై నేడు కీలక సమావేశం

- టీచర్స్ యూనియన్లతో భేటీకానున్న విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సర్కారు పాఠశాలల రేషనలైజేషన్‌పై విద్యాశాఖాధికారులు దృష్టిసారించారు. దీనిలో భాగంగా శనివారం ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేకంగా విద్యాశాఖాధికారులు భేటీ అవుతున్నారు. ఈ విద్యాసంవత్సరం ముగింపులో మూసివేసే పాఠశాలలపై ఈ సమావేశంలో అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీనిలో ప్రధానంగా పాఠశాలల మూసివేతపైనే చర్చించే అవకాశముంది. దీనికితోడు 2018-19 అకాడమిక్ క్యాలెండర్ అమలు, గణితం, ఫిజిక్స్ టీచర్ల పంచాయితీ, ఆప్షనల్ హాలీడేస్ వినియోగం, త్రీఆర్ కార్యక్రమం అమలు తీరు, ప్రైమరీ పాఠశాలల సమయపాలన, సీసీఈ అమలు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాల నేతల అభిప్రాయాలను అధికారులు సేకరించనున్నారు. ఎస్ఎస్ఏ రాష్ట్ర కార్యాలయంలో నేడు సాయంత్రం 4గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానున్నది.

టెన్త్ విద్యార్థులకు టెలీకౌన్సిలింగ్!

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాందోళనను తొలగించేందుకు విద్యాశాఖ వినూత్న కార్యక్రమాన్ని తీసుకుంటుంది. వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో టెలీకౌన్సిలింగ్ విధానాన్ని ప్రారంభించనున్నది.

ఈ మేరకు విద్యాశాఖ టోల్‌ఫ్రీనెంబర్ 1800-425-3525తోనే దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నది. దీనికోసం ప్రత్యేకంగా సైకాలజిస్టులను నియమించనున్నది. విద్యార్థులకు ఇంటా, బయట ఎదురవుతున్న సమస్యలను ఫోన్ చేస్తే వారికి ఫోన్‌లోనే సైకాలిస్టులు కౌన్సిలింగ్ ఇవ్వనున్నారు. వివిధ సబ్జెక్టు ల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని విద్యాశాఖాధికారులు భావిస్తున్నారు.

ప్రిన్సిపల్స్ అధికారాలకు కోత సరికాదు: ఎస్‌టీయూ

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

మోడల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ అధికారాలను విద్యాశాఖ అధికారులు కత్తిరించడం సరికాదని రాష్ట్రోపాధ్యాయ సంఘం పేర్కొన్నది. ఈమేరకు శుక్రవారం ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి భుజంగరావు, జి సదానందంగౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల సెలవు మంజూరు అధికారం ప్రిన్సిపల్స్ నుంచి తొలగించి డీఈఓలకు ఇవ్వడం సరికాదన్నారు. అడ్డదిడ్డమైన నిర్ణయాలతో అందరినీ గందరగోళం చేయవద్దనీ, వెంటనే విద్యాశాఖ ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

దేశంలో తొలి 'మేఘా' విద్యుత్ సరఫరా

యూపీలో ప్రారంభించిన ఎంఈఐఎల్

హైదరాబాద్: మేఘా ఇంజనీరింగ్..ఇప్పుడు సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. 25ఏండ్లుగా హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడి దేశ విదేశాల్లో తన కార్యకలాపాలను విస్తరిస్తూ, మౌళిక వసతుల నిర్మాణ రంగంలో తనదైన ముద్రవేసుకుంటూ వెళ్తున్న మేఘా ఇంజనీరింగ్ కంపెనీ తాజాగా మరో మైలురాయిని అధిగమించింది. నిర్మాణ రంగంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకుంది. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు మొదలైన వాటిలోనే కాకుండా విద్యుత్ సరఫరా రంగంలోనూ తనదైన ప్రతిభను చాటుకుంది. ఎటువంటి ప్రాజెక్టునైనా చాలెంజ్‌గా తీసుకుని సకాలంలో అధునాతన పరిజ్ఞానం, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయగలమని నిరూపించుకునే క్రమంలో వెస్ట్రన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ ద్వారా తన సత్తాను చాటుకుంది.

దేశంలోనే తొలిసారిగా అత్యంత పెద్దదైన విద్యుత్ సరఫరా (పవర్ ట్రాన్స్‌మిషన్) వ్యవస్థ నిర్మాణాన్ని లక్ష్యం మేరకు పూర్తి చేసి జాతికి అంకితం చేసింది. ఈ ప్రాజెక్టు ఎంత పెద్దదంటే 13320 ఎంవీఏ విద్యుత్ సరఫరా చేసేందుకు ఉపయోగపడుతుంది. అంటే దేశంలో 29 రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంతో పోలిస్తే ఈ సరఫరా వ్యవస్థ 5వ స్థానంలో ఉంటుంది.

దేశంలో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం తరువాత ఈ ప్రాజెక్ట్ విద్యుత్ సరఫరా సామర్థ్యం ఉందంటే ఎంత పెద్దదో అర్థం చేసుకోవచ్చు. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సామర్థ్యాలతో సమానంగా వెస్ట్రన్ యూపీ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ సరఫరా సామర్థ్యం ఉంది. అంటే మన తెలుగు రాష్ట్రాల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్ మొత్తం ఈ వ్యవస్థ ద్వారా సరఫరా సాధ్యమవుతుంది.

ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతంలో విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థలను మెరుగు పరిచేందుకు చేపట్టిన ప్రాజెక్టు వెస్ట్రన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ (డబ్ల్యూయూపీపీటీసీఎల్) అంటే పశ్చిమ ఉత్తరప్రదేశ్ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ పనులను ఎంఈఐఎల్ పూర్తి చేసింది. తద్వారా మేఘా సంస్థ దేశంలో విద్యుత్ సరఫరా, సబ్‌స్టేషన్ల నిర్మాణం, నిర్వహణలో ఉన్నతస్థాయి సంస్థగా అందులోనూ ప్రతిష్టాత్మకమైన పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌లాంటి సంస్థల సరసన చేరింది.

ఈ తరహా ప్రాజెక్టులు దేశంలో ఉన్నప్పటికీ అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో మాత్రమే ఉన్నాయి. కానీ ప్రయివేటు రంగంలో ఇంత పెద్దస్థాయిలో ఇదే మొదటిది. ఇతరత్ర కంపెనీలు ప్రయివేటు రంగంలో సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసినప్పటికీ అవి పరిమితంగా ఉన్నాయి.

వెస్ట్రన్ యూపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ లిమిటెడ్ అత్యంత అధునాతన ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో సరఫరా వ్యవస్థను మేఘా ఇంజనీరింగ్ నిర్మించింది. ఇందులో ప్రధానంగా ఉత్తరప్రదేశ్‌లో నే మొట్టమొదటిసారిగా జీఐఎస్ (గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్) నిర్మించిన ఘనత ఈ కంపెనీకే దక్కుతుంది. ఈ కొత్త విధానాన్ని దేశానికి పరిచయం చేసి అధునాతన శాస్త్రసాంకేతిక ప్రగతికి ద్వారాలు తెరిచింది.



INNOCORP LIMITED

CIN : L99999TG1994PLC018364

రిజిస్టర్డు చిరునామా: ప్లాట్ నం: 41, ఐడీఏ, మల్లాపూర్, హైదరాబాద్-500076.

31.12.2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1)(బి)

(రూ. లక్షల్లో)

క్ర. సం	వివరాలు	31.12.2017తో ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయని	31.12.2017తో ముగిసిన సం. ఆడిట్‌చేయని	31.12.2016తో ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయని
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	55.66	95.03	43.12
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.33)	(75.29)	(63.00)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.33)	(75.29)	(63.00)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(2.33)	(75.29)	(63.00)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.33)	(75.29)	(63.00)
6	ఈక్విటీ వాటా మూలధనం	794.14	794.14	794.14
7	గత సం. యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహా)		(640.28)	
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ10/-ల చొ॥న) (కొనసాగు& కొనసాగని ఆపరేషన్ల కొరకు)-			
	1. బేసిక్:	(0.030)	0.6900	(0.790)
	2. డిల్యూటెడ్:	(0.030)	0.6900	(0.790)

గమనిక: సెబీ (లిస్టింగ్& అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో సమర్పించిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మెట్ స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్లు పై లభించును.

సం/- ప్రసాద్ వివిఎస్ గారపాటి, మేనేజింగ్ డైరెక్టర్, DIN: 00209436

ప్రదేశం: హైదరాబాద్
తేది:09.02.2018

ఫారం నం.సీఏఏ.2

(సెక్షన్ 233(1)(బి) మరియు (డి) మరియు రూల్ 25 మరియు 6 అనుసరించి)

కంపెనీల చట్టం, 2013 విషయంలో

మరియు

అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మరియు అక్టినోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వారి సదరు వాటాదారులు మరియు క్రెడిటర్స్ మధ్య విలీన పథకం విషయంలో

వీరి విషయంలో:

అక్టినోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్

కంపెనీల చట్టం, 1956 క్రింద ఒక కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (సిఐఎన్: యు85100ఏపి2010పిటిసి070469) దీని రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.80-డి, రోడ్ నం.20, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ (జెఎన్‌పిసి), పరవాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531021వద్దగలిగియున్నది ...దరఖాస్తుదారు/ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ

మరియు

అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్

కంపెనీల చట్టం, 1956 క్రింద ఒక కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (సిఐఎన్: యు24232టిజి2007పిటిసి055510) దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ లక్ష్మీస్పేసెస్, 5వ అంతస్తు, ప్లాట్ నం.7, బ్లాక్ నం.బి, కావూరిహిల్స్, ఫేజ్-1, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033 వద్దగలిగియున్నది ...దరఖాస్తుదారు/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సభ్యుల సమావేశం యొక్క ప్రకటన

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్లు 233 క్రింద వారి అక్టినోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మరియు సదరు వాటాదారులు మరియు క్రెడిటర్స్‌మధ్య ప్రతిపాదిత పరిగణన, మరియు తిరస్కృత, ఆమోదంతో లేదా మార్పుచేర్పులులేకుండా, సంధి లేదా ఏర్పాట్లు అవసరార్థం అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్(దరఖాస్తుదారు/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ), యొక్క ఈక్విటీ వాటాదారుల యొక్క సమావేశం నిర్వహించబడును.

ఇందుమూలంగా తదుపరి నోటీసు ఇవ్వడమేమనగా, అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సభ్యుల సమావేశం కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ లక్ష్మీ స్పేసెస్, 5వ అంతస్తు, ప్లాట్ నం.7, బ్లాక్ నం.బి, కావూరి హిల్స్, ఫేజ్-1, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033 వద్ద 19 ఫిబ్రవరి 2018 సోమవారం రోజున ఉ.11:00గం.లకు స్వల్ప ప్రకటనతో నిర్వహించబడును ఏదైతే, సమయం మరియు ప్రదేశం వద్ద సదరు సభ్యులు హాజరవలసిందిగా కోరబడుచున్నది.

సదరు విలీన పథకం యొక్క కాపీలు మరియు సెక్షన్ 230తో చదువగల సెక్షన్ 233 క్రింద నివేదికను కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఉచితంగా పొందవచ్చును. వ్యక్తులు సదరు సమావేశానికి హాజరగుటకు మరియు ఓటు వేయుటకు అనుమతించబడుదురు, వారు స్వయంగా లేదా ప్రతినిధి ద్వారా కూడా ఓటువేయవచ్చును, అన్ని ప్రాక్సీలకు సమకూర్చబడిన నిర్ణీత ఫారంను సమావేశానికి ముందు 48గంటలకు ఆలస్యం కాకుండా కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ లక్ష్మీ స్పేసెస్, 5వ అంతస్తు, ప్లాట్ నం.7, బ్లాక్ నం.బి, కావూరి హిల్స్, ఫేజ్-1, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033 వద్ద డిపాజిట్‌చేయవలెను.

ప్రాక్సీ యొక్క ఫారాలును ఏదేని పనిదినమున (ఆదివారాలు మరియు సెలవుదినాలు మినహా) కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు:శ్రీ లక్ష్మీ స్పేసెస్, 5వ అంతస్తు, ప్లాట్ నం.7, బ్లాక్ నం.బి, కావూరి హిల్స్, ఫేజ్-1, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033 వద్ద ఉచితంగా పొందవచ్చును.

పై పేర్కొన్న విలీన పథకం, సమావేశం ద్వారా ఆమోదించబడినచో, అది కేంద్ర ప్రభుత్వం (పవర్స్ డెలిగేటెడ్ టు రీజనల్ డైరెక్టర్, ఎస్ఈఆర్, హైదరాబాద్)వారి ఆమోదం ప్రాతిపదిక ఉంటుంది.

అక్టినోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
సం/-
సమావేశానికి చైర్మన్

తేది: 10.02.2018
ప్రదేశం: హైదరాబాద్

REIL ELECTRICALS INDIA LIMITED

Regd.Off: 8-2-409, Road No.06,Banjara Hills, Hyderabad- 500034

CIN: L31909TG1973PLC015448

EXTRACT OF UN-AUDITED FINANCIAL RESULTS FOR THE THRID QUARTER ENDED 31st DECEMBER 2017

S. No.	Particulars	Quarter ended 31-12-2017	Nine months ended 31-12-2017	Quarter ended 31-12-2016
		UNAUDITED	UNAUDITED	UNAUDITED
1	Total Income from operations	479.34	1,376.70	402.35
2	Net Profit / (Loss) for the period (before Tax and Exceptional items)	61.13	198.30	25.80
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	61.13	90.52	25.80
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	56.13	73.02	20.80
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	-	(107.78)	-
6	Equity share capital (Face value of Rs.2/- each)	377.50	377.50	377.50
7	Reserves (excluding revaluation reserves) as shown in the audited balance sheet of the previous year	1,094.49	1,094.49	925.71
8	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)			
	Basic:	1.49	1.93	0.55
	Diluted:	1.49	1.93	0.55

Notes:

1) The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results and segment results together with Limited Review Report are available on the Stock Exchange website i.e., www.bseindia.com. The above results were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company in their meeting held on 08th February 2018.

2) The Company has adopted Indian accounting Standards (Ind AS) prescribed under section 133 of the Companies Act, 2013, read with the relevant rules issued thereunder. The date of transition to Ind AS is 1st April, 2016 and accordingly, these unaudited financial results have been prepared in accordance with the recognition and measurement principles laid down in Ind AS 34 "Interim Financial Reporting" and the other accounting principles generally accepted in India. The impact of transition has been accounted for in the opening reserves and the comparative period figures have been reinstated accordingly.

3) Figures of Previous Period have been regrouped/reclassified wherever necessary to facilitate comparison.

For REIL Electricals India Limited
Sd/-
Bhupinder Singh Sahney
Chairman &MD

Place: Hyderabad
Date: 08-02-2018

MOSCHIP SEMICONDUCTOR TECHNOLOGY LIMITED

రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.83 & 84, 2వ అంతస్తు, [illegible] ప్లాజా, రోడ్ నం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.

CIN: L31909TG1999PLC032184

ప్రకటన

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా 31 డిసెంబర్, 2017తో ముగిసిన త్రైమాసిక & తొమ్మిది నెలల కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు రికార్డుపై చేర్చుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద బుధవారము 14 ఫిబ్రవరి 2018న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

For Moschip Semiconductor Technology Limited
సం/-
సి ఎస్ సురేష్ అద్దంకూర
కంపెనీ సెక్రటరీ

హైదరాబాద్
08 ఫిబ్రవరి, 2017

Grandeur Products Limited

CIN: L15500TG1983PLC110115

రిజిస్టర్డు ఆఫీస్: ఇ.నం.1-62-192, 2వ అంతస్తు [illegible], కావూరి హిల్స్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500033,

Tel: 040-48526655
E-mail: info@grandeurproducts.com
Website: www.grandeurproducts.com

ప్రకటన

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 29తో చదువగల రెగ్యులేషన్ 47 అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2017తో ముగిసిన మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు(స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్) పరిగణించుటకు మరియు రికార్డుపై తీసుకొనుటకు మంగళవారం, 13 ఫిబ్రవరి, 2018న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

మరియు కంపెనీ యొక్క డైరెక్టర్లు, డిజిగ్నేటెడ్ ఎంప్లాయిస్& ఆఫీసర్స్ (వారి డిపెండెంట్స్‌తోసహా) అందరి కొరకు కంపెనీ యొక్క సెక్యూరిటీస్‌లో లావాదేవీల కొరకు ట్రేడింగ్ విండో 6 ఫిబ్రవరి, 2018 నుండి 15 ఫిబ్రవరి, 2018 (రెండు రోజులతోసహా) మూసి యుండును.

తదుపరి వివరాల కొరకు దయచేసి పేర్కొన్న యుఆర్ఎల్‌ఎస్: http://www.bseindia.com/stock-share-price/grandeur-products-ltd/gpl/539235/ను పరిశీలించగలరు.

For GRANDEUR PRODUCTS LIMITED
సం/- [illegible]
(పూర్తికాల డైరెక్టర్)
DIN: 06991267

ప్రదేశం: హైదరాబాద్
తేది: 05.02.2018

IVRCL లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: M-22/3RT, విజయనగర్ కాలనీ, హైదరాబాద్-500 057

CIN : L45201AP1987PLC007959

టెలిఫోన్ నెం: +91-40-3093 1999, 2334 8467 / 3678 / 3550 ఫ్యాక్స్ నెం: +91-40-2334 5004

ఈమెయిల్ : info@ivrinfra.com వెబ్‌సైట్ : www.ivrcl.com

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క నియమాలను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31 డిసెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుట కొరకు హైదరాబాద్ వద్ద ఫిబ్రవరి 14, 2018న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

సం/-
బి. సుబ్రహ్మణ్యం
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08.02.2018

B N R UDYOG LIMITED

రిజిస్టర్డ్ ఆఫీస్: 6-3-650, 218, 2వ అంతస్తు, మహేశ్వరి చాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082

Contact No. 040-23375791/23375793 Email ID : info@bnrul.com

CIN : L67120AP1994PLC018841 Website : bnrul.com

31 డిసెంబర్, 2017తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2017	ముగిసిన త్రైమాసికం 30.09.2017	ముగిసిన త్రైమాసికం 31.12.2016	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2017	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2016
		ఆడిట్‌చేయనివి				
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం & ఇతర ఆదాయం	37.58	31.99	173.35	145.60	290.74
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-1.20	8.43	13.32	16.97	33.84
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1.20	8.43	13.56	16.97	34.07
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1.20	8.43	13.56	16.97	34.07
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కలిగియున్న లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	10.18	6.35	5.49	29.69	27.73
6.	ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00	300.00	300.00
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కంటిన్యూడ్ మరియు డిస్‌కంటిన్యూడ్ ఆపరేషన్స్ కొరకు)					
1.	బేసిక్ :	-0.04	0.28	0.45	0.57	1.14
2.	డిల్యూటెడ్ :	-0.04	0.28	0.45	0.57	1.14

గమనిక:

1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్ తో దాఖలు చేయబడిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క స్టాండ్అలోన్ యొక్క వివరణాత్మక ఫార్మాట్ పై పేర్కొన్నది సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు వాటి సారాంశం ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 9 ఫిబ్రవరి, 2018న నిర్వహించబడిన సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చే ఆమోదించబడినవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల స్టాండ్అలోన్ నివేదిక యొక్క పూర్తి ఫార్మెట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్(www.bnrul.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) పై లభించును.
2) [illegible]
3) [illegible]
4) గత కాలవ్యవధి యొక్క అంకెలు అవసరమైనచోట రిగ్రూప్/రీక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
BNR UDYOG LIMITED
సం/- కమల్ నారాయణ్ రఠి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00011549)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09.02.2018

LOKESH MACHINES LIMITED

Regd. Office: B-29, EEIE STAGE-II, BALANAGAR,HYDERABAD- 500037

E-mail I.D:info@lokeshmachines.com ; Website:www.lokeshmachines.com

CIN: L29219TG1983PLC004319

Extract of Unaudited Financial Results for the Quarter and nine months ended December 31, 2017 (in lakhs)

Particulars	Quarter Ended 31.12.2017 (UN-AUDITED)	Quarter Ended 30.09.2017 (UN-AUDITED)	Quarter Ended 31.12.2016 (UN-AUDITED)	Nine Months Ended 31.12.17 (UN-AUDITED)	Nine Months Ended 30.09.2017 (UN-AUDITED)	Nine Months Ended 31.12.2016 AUDITED
Total Income from Operations –Net	4,625.01	3,934.57	2,829.51	12,408.16	9008.88	13,177.82
Net Profit/(Loss) for the period (before tax and exceptional items)	184.49	144.44	3.84	370.94	101.63	347.57
Net Profit/(Loss) for the period (before tax after exceptional items)	184.49	144.44	3.84	370.94	101.63	347.57
Net Profit/(Loss) for the period after tax (after exceptional items)	126.58	95.07	2.13	250.68	66.72	225.65
Total comprehensive income for the period	126.58	95.07	2.13	250.68	66.72	225.65
Equity Share Capital	1,789.68	1,703.28	1,703.28	1,789.68	1,703.28	1,703.28
Earnings Per Share (Not Annualised):						
Basic : (\`)	0.71	0.56	0.01	1.40	0.39	1.32
Diluted : (\`)	0.71	0.56	0.01	1.40	0.39	1.26
Notes:						

Notes : The above is an extract of the detailed format of Quarter ending unaudited financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter ending unaudited financial results are available on the Stock Exchange Website (www.bseindia.com) and on the Company's Website: www.lokeshmachines.com.

The above unaudited financial results have been reviewed by the audit committee and approved by the board at their meeting held on February 09th, 2018. The statutory auditors of the company have carried out limited review of the results for the current quarter only. The results and other financial information for the quarter ended December 31, 2017 have not been subjected to limited review / audit. However, the management has exercised necessary due diligence to ensure that the standalone financial results provide a true and fair view of its affairs.

For and behalf of Board of Directors
Sd/-
M. Lokeswara Rao
Managing Director

Place: Hyderabad
Date : 09-02-2018

NETTLINX LIMITED

5-9-22, ఫ్లాట్ నం.303, 3వ అంతస్తు, మై హోమ్ సరోవర్ ప్లాజా, సెక్రటేరియట్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్-500 063, తెలంగాణ, ఇండియా.

Tel: +91-40-23232200 Fax: +91-40-23231610, E-mail: secretarial@nettlinx.com | URL : www.nettlinx.com | CIN Number : L67120TG1994PLC016930

31.12.2017తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ 31.12.2017తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయని)	స్టాండ్అలోన్ 30.09.2017తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ సమీక్షించబడినవి)	స్టాండ్అలోన్ 31.12.2016తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ సమీక్షించబడినవి)	స్టాండ్అలోన్ 31.03.2017తో ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ 31.12.2017తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయని)	కన్సాలిడేటెడ్ 30.09.2017తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ సమీక్షించబడినవి)	కన్సాలిడేటెడ్ 31.12.2016తో ముగిసిన త్రైమాసికం (ఆడిట్ సమీక్షించబడినవి)	కన్సాలిడేటెడ్ 31.03.2017తో ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	344.38	252.50	259.40	1066.21	528.23	403.31	478.97	2031.72
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	137.09	110.70	116.59	371.22	97.19	115.19	164.78	413.38
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	137.09	110.70	116.59	371.22	97.19	115.19	164.78	413.38
	పన్ను వ్యయాలు	34.27	65.00	0.00	88.09	34.27	99.27	0.00	88.50
4	డిఫర్డ్ టాక్స్	0.81	136.74	0.00	0.00	0.00	0.00	0.00	0.00
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	**102.01**	**(91.04)**	**116.59**	**283.13**	**62.92**	**15.92**	**164.78**	**324.88**
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి(పన్ను తర్వాత)కొరకు సమగ్ర లాభం/(నష్టం)	0.00	-173.77	0.00	0.33	0.81	-71.65	0.00	-67.98
	మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తర్వాత)	102.01	82.73	116.59	282.8	62.11	87.57	164.78	256.9
7	ఈక్విటీ వాటా మూలధనం	1146	1146	1146	1146	1146	1146	1146	1146
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొ॥న) (కొనసాగు మరియు కొనసాగని ఆపరేషన్ల కొరకు) (వార్షికం కాని)								
	బేసిక్	0.89	0.72	1.02	2.48	0.54	0.76	1.44	2.24
	డిల్యూటెడ్	0.77	0.62	0.88	2.15	0.47	0.66	1.24	1.94

గమనిక:

1. పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత ఫిబ్రవరి 09, 2018న నిర్వహించబడిన వారి సదరు సమావేశాల వద్ద బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. చట్టబద్ధ ఆడిటర్లు ఆర్థిక ఫలితాల యొక్క పరిమిత సమీక్షను చేపట్టారు.
2. కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు ఎంసిఏ ద్వారా గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌తో సంబంధించి తయారుచేయబడినవి.
3. గత సం॥/కాలవ్యవధి అంకెలు అవసరమైనచోట రిక్లాసిఫైడ్/రిగ్రూప్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
For NETTLINX LIMITED
సం/-
చంద్ర శేఖర్ పోగుల
CEO & WTD
DIN :00007536

తేది: 09.02.2018
ప్రదేశం: హైదరాబాద్



కిరణ్, సాయిమాధవ్ బుర్రా, సంజయ్ స్వరూప్, మంజుల, సందీప్‌కిషన్, అమైరా దస్తూర్

మనసుకు నచ్చింది ఆడియో ఆవిష్కరణ

సందీప్ కిషన్, అమైరా దస్తూర్, త్రిదా చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'మనసుకు నచ్చింది'. ఘట్టమనేని మంజుల ఈ చిత్రం ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, ఇందిరా ప్రొడక్షన్స్ పతాకాలపై పి.కిరణ్, సంజయ్ స్వరూప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాధాన్ సంగీతం అందించిన ఈ చిత్ర ఆడియో విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో జరిగింది. ఆడియో బిగ్ సీడీని సీనియర్ పాత్రికేయులు ఇన్‌కేబుల్ శ్రీను, నాగేంద్రప్రసాద్, చల్లా భాగ్యలక్ష్మి సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకురాలు మంజుల మాట్లాడుతూ, 'ఏదో ఒక సినిమా డైరెక్ట్ చేయాలని ఈ చిత్రం తీయలేదు. ఓ కొత్త విషయం ఉండటం వల్లే తీశా. అదేంటనేది సినిమా చూస్తే తెలుస్తుంది. బేసిక్‌గా నేను రొమాంటిక్ పర్సన్‌ని. నాకు లవ్ స్టోరీస్ ఇష్టం. అందుకే ఓ అందమైన ప్రేమ కథను రాసుకున్నా. కథ విని నిర్మాత కిరణ్ బాగుందన్నారు, సాయి మాధవ్ బుర్రా అద్భుతంగా ఉందన్నారు. కెమెరామెన్ ఛోటా కె.నాయుడు సినిమా చూసి ఎక్స్‌లెంట్ అన్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ప్రేమ కథా చిత్రం రాలేదు. సినిమా నచ్చని వారుండరు. హార్ట్ ఉన్న ప్రతి ఒక్కరికీ నచ్చే చిత్రమిది. మా వారు సంజయ్ ఇందులో ప్రత్యేక పాత్ర పోషించారు. ఆయన నటించిన సినిమాలన్నీ హిట్ అయ్యాయి. తను లక్కీ యాక్టర్. అలాగే మా పాప జాన్వి ముఖ్య పాత్ర పోషించింది. వాళ్ళిద్దరు నటించడం ప్రౌడ్‌గా ఫీలయ్యా. సందీప్, అమైరా పర్‌ఫెక్ట్ ఎక్స్‌ప్రెషన్స్ పలికించారు. కిరణ్ బడ్జెట్‌కు వెనకాడకుండా నిర్మించారు. మహేష్ నా మాట అస్సలు వినడు. నేను డైరెక్షన్ చేస్తున్నానంటే నమ్మలేదు. చిత్ర పాటలు, ట్రైలర్స్ చూశాక ఇంప్రెస్ అయి వాయిస్ ఓవర్ ఇచ్చాడు. సినిమాకది హైలైట్ అవుతుంది. దీంతోపాటు నా దగ్గర ఓ అద్భుతమైన సబ్జెక్ట్ ఉంది. అది పవన్ కళ్యాణ్‌కి బాగా సూట్ అవుతుంది. ఆ కథ పవన్ వింటే కచ్చితంగా సినిమా చేస్తాడు. ఈ సినిమా ఒకటి చేశాక ఆయన రాజకీయాల్లోకి వెళ్ళొచ్చు. నా నెక్ట్స్ సినిమా కూడా కిరణ్ నిర్మాణంలోనే ఉంటుంది' అని అన్నారు.

'ఫన్, స్వీట్ లవ్ స్టోరీతో రూపొందిన చిత్రమిది. సినిమా చూశాక మంచి కాఫీలాంటి సినిమా అనిపిస్తుంది. నాకు చెప్పిన కథను మంజుల అదే విధంగా తెరకెక్కించారు. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా చూసేలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ప్రతి ఒక్కరి లైఫ్‌లో జరిగిన కొన్ని సంఘటల్ని గుర్తు చేసే అందమైన చిత్రమిది. ఎవరూ ఊహించని ఓ సందేశం కూడా ఉంటుంది. అమైరా, త్రిదా చౌదరి అద్భుతంగా నటించారు. మా ముగ్గురు మధ్య జరిగే కథ ఆసక్తికరంగా సాగుతుంది. ప్రియదర్శి, ఆదిత్, పునర్వి రియల్ లైఫ్‌లో స్నేహితుల్లాగా నటించారు. అంతర్జాతీయ స్థాయిలో యష్‌రాజ్ ఫిల్మ్స్‌లా ఉండాలని కెమెరామెన్ రవి యాదవ్ ఈ చిత్రాన్ని అందంగా చిత్రీకరించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమా ఇచ్చిన కిరణ్‌కు థ్యాంక్స్. ఆయనతో నాకిది మూడవ చిత్రం. సినిమా చూసిన ప్రతి ఒక్కరు బాగా ఎంజాయ్ చేస్తారు. సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం' అని సందీప్ కిషన్ తెలిపారు. నిర్మాత పి.కిరణ్ చెబుతూ, 'నాకు లవ్ స్టోరీస్ ఇష్టం. మంజుల చెప్పిన కథ బాగా నచ్చింది. అందరికీ నచ్చుతుందని తీశాం. ఈ నెల 16న విడుదల చేయనున్నాం. ఆదరించాలని కోరుకుంటున్నాం' అని చెప్పారు. 'నాపై నమ్మకంతో ఈ ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. సందీప్ స్వీట్ పర్సన్. ఇంత మంచి చిత్రంలో నటించినందుకు గర్వంగా ఫీలవుతున్నా' అని అమైరా దస్తూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిమాధవ్ బుర్రా, సంజయ్ స్వరూప్, అనితా చౌదరి, హరి తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

పాటల సందడిలో శ్రీనుగాడి ప్రేమ



శ్రీనివాసరావు, కావేరి

శ్రీనివాసరావు హీరోగా నటిస్తూ సుష్మ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పతాకంపై నిర్మిస్తున్న చిత్రం 'శ్రీనుగాడి ప్రేమ'. 'సిన్సియర్ రా మామా' అనేది ట్యాగ్‌లైన్. ప్రణవి, కావేరి, చాందిని కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్.కె.దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. రమణ సాకే సంగీతం సమకూర్చిన ఈ చిత్ర పాటల విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. అతిథిగా విచ్చేసిన టీఎఫ్‌సీసీ చైర్మెన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆడియో తొలిసీడీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'పాటలు, టీజర్ చాలా బాగున్నాయి. కొత్త వారైనా ఎంతో అనుభవం ఉన్న నటీనటుల్లా నటించారు. దర్శకుడు ఆర్.కె. అన్ని వర్గాలకు నచ్చే విధంగా సినిమాను తీర్చిదిద్దారు. కొత్త వారు చిత్ర పరిశ్రమకు రావాలి. ఇలాంటి చిత్రాలను ఆదరించాలి' అని అన్నారు. 'నాకు నటన అంటే ఇష్టం. మా దర్శకుడు ఓ రోజు నేను డైలాగ్స్ చెప్పే విధానం చూసి హీరోగా నటించమన్నారు. కథ కూడా బాగుండటంతో నటిస్తూ, నేనే నిర్మించాను, దర్శకుడు ఆర్.కె సినిమాను అద్భుతంగా చిత్రీకరించారు. రమణ సాకే క్యాచీ ట్యూన్స్ అందించారు. టీమ్ సహకారంతో మంచి సినిమా తీశాం' అని హీరో,నిర్మాత శ్రీనివాసరావు తెలిపారు. దర్శకుడు ఆర్.కె చెబుతూ, 'శ్రీను అనే పేరున్న వ్యక్తులందరూ కనెక్ట్ అయ్యే చిత్రమిది. లవ్, కామెడీ, ఎమోషన్స్ ఇలా అన్ని అంశాల మేళవింపుగా ఉంటుంది. అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది. ఎన్ని ఇబ్బందులెదురైనా నిర్మాత రాజీపడకుండా సినిమాను నిర్మించారు. కచ్చితంగా సినిమా విజయం సాధిస్తుందన్న నమ్మకంతో ఉన్నాం' అని చెప్పారు. 'సినిమాకు మంచి మ్యూజిక్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. పూర్తి స్వేచ్ఛ ఇచ్చి మంచి ట్యూన్స్ రాబట్టుకున్నారు. పాటలు శ్రోతలను అలరిస్తాయి' అని సంగీత దర్శకుడు రమణ సాకే తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశంకర్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కె.సురేష్‌బాబు, బిందు, ప్రణవి, కావేరి, చాందిని, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తమన్నా



విమర్శలూ కీలకమే..

'సినిమాలపై నాకున్న ప్యాషనే నన్ను నేను తెలుసుకునేలా చేసింది' అని అంటోంది తమన్నా. ఈ ఏడాది తమిళంలో 'స్కెచ్' చిత్రంతో తమన్నా అందర్నీ అలరించింది. తెలుగులోనూ ఇదే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతోపాటు అరడజను సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్న తమన్నా నటిగా తన గురించి తాను చెబుతూ, 'కథానాయికగా నా ఎంట్రీ బాలీవుడ్ చిత్రం 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో ప్రారంభమైంది. అప్పట్నుంచే బాలీవుడ్‌లో ఓ మంచి స్థానం కోసం ప్రయత్నిస్తున్నా. ఈ క్రమంలో నన్ను నేను తెలుసుకున్నా. అదంతా నాకు సినిమాల పట్ల ఉన్న ప్యాషన్ వల్లే సాధ్యమైందని భావిస్తున్నా. నువ్వేంటనేది తెలియడానికి ప్యాషన్ గొప్ప మాధ్యమం. కాన్ఫిడెంట్‌గా ముందుకు వెళ్ళడం, నచ్చిన దానికోసం హార్డ్‌వర్క్ చేయడం వల్లే మనమేంటో తెలుస్తుంది. ఈ విషయంలో విమర్శలు కీలక పాత్ర పోషిస్తాయి. విమర్శల వల్ల నా తప్పులను తెలుసుకుని నన్ను నేను బెటర్‌మెంట్ చేసుకున్నాను. కొన్ని సార్లు విమర్శ హార్ష్‌గా ఉండొచ్చు, కానీ నాకు మాత్రం అదే హెల్ప్ అయ్యింది. ఎన్నో విభిన్న పాత్రలు చేసేలా దోహదపడింది' అని తెలిపింది. తమన్నా ప్రస్తుతం 'నా నువ్వే', 'క్వీన్', 'ఏ.బి.సి', 'ఖామోషి', 'కన్నె కలై మానె'తోపాటు కునాల్ కోహ్లి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

నవచిత్రం

వాట్ ఏ ఫాదర్..!




అమితాబ్ బచ్చన్, రిషి కపూర్

కన్న తల్లిదండ్రులపై కనికరం లేకుండా వృద్ధాశ్రమాలకు పంపిస్తున్న ఎంతో మంది కొడుకు, కూతుళ్ల గురించి మనం రోజూ ఏదో ఒక సందర్భంలో వింటూనే ఉంటుంటాం. తల్లిదండ్రుల ఆలనాపాలనా చూసుకోవాల్సిన పిల్లలే కర్కశంగా వ్యవరిస్తున్న తీరు ఎవ్వరికైనా బాధ కలిగిస్తుంది. అయితే దీనికి పూర్తి విరుద్ధంగా కన్న తండ్రే కొడుకును వృద్ధాశ్రమానికి పంపాడు. ఇది నమ్మశక్యంగా లేకపోయినప్పటికీ వాస్తవం. ఆ తండ్రి అలా ఎందుకు చేయాల్సి వచ్చిందనేది తెలియాలంటే '102 నాటౌట్' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ అగ్రనటులు అమితాబ్ బచ్చన్, రిషి కపూర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న తాజా చిత్రం '102 నాటౌట్'. దాదాపు 27ఏండ్ల తర్వాత ఈ ఇద్దరు కలిసి నటిస్తున్న చిత్రమిది. గతంలో 1977లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంటోని' చిత్రంలో ఈ ఇద్దరు అన్నదమ్ములుగా కనిపించగా, తాజా చిత్రంలో తండ్రీ కొడుకులుగా నటిస్తున్నారు. ఉమేష్ శుక్లా దర్శకత్వం వహించిన సినిమా టీజర్ శుక్రవారం విడుదలైంది. ఇందులో తండ్రీకొడుకులుగా అమితాబ్, రిషి కపూర్ పండించిన కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. 'దేశంలో కుమారుడిని వృద్ధాశ్రమానికి పంపిన ఏకైక తండ్రిని నేనే' అని అమితాబ్ చెప్తున్న డైలాగులు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇందులో అమితాబ్ 102 ఏండ్ల తండ్రిగా, రిషికపూర్ 75ఏండ్ల కుమారుడిగా నటిస్తున్నారు. గుజరాత్‌కు చెందిన '102 నాటౌట్' అనే నాటకం ఆధారంగా కామెడీ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సమ్మర్ స్పెషల్‌గా మే 4న విడుదల చేయనున్నారు.



రంగస్థలంలో సమంత



షారూఖ్ ఖాన్

కథలే నన్ను ఎంచుకుంటున్నాయ్..

'సినిమాల కోసం నేను వెతకను. సినిమా కథలే నన్ను ఎంచుకుంటాయి' అని అంటున్నారు షారూఖ్ ఖాన్. కమర్షియల్ సినిమాలతోపాటు భిన్న ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన షారూఖ్ తాజాగా 'జీరో' చిత్రంలో మరుగుజ్జుగా నటిస్తున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ దర్శకుడు. ఈ సందర్భంగా షారూఖ్ చెబుతూ, 'ప్రతి ఒక్క నటుడికి ఒక సొంత స్టయిల్ ఉంటుంది. ఎలాంటి కథలు చేయాలి?, ఎందుకు చేయాలని ఆలోచిస్తారు. అందుకనుగుణంగా సినిమాలు చేస్తారు. అలాంటి స్క్రిప్ట్స్ కోసం ఎదురు చూస్తుంటారు. కానీ నేనెప్పుడూ సినిమాల కోసం సెర్చ్ చేయలేదు. 15 ఏండ్లుగా నాకంటూ కొంత మంది నిర్మాతలున్నారు. కాబట్టి నేను నిర్మించాల్సిన అవసరం రాలేదు. అలాగే సినిమాలే నన్ను వెతుక్కుంటూ వస్తున్నాయి, ఆయా కథలు నన్ను ఎంచుకుంటున్నాయి. కొన్ని సార్లు సినిమాలు బాగా ఆడతాయి. కొన్ని ఆడవు. వాటిని అంగీకరించేందుకు నేను సిద్ధమే. నేను ఏ పరిస్థితుల్లో ఉన్నా నటించడం కోసం ఉదయాన్నే లేస్తాను. కానీ దీన్నొక జాబ్‌గా చూడటం లేదు. ఇతరులు కూడా ఇలా చేస్తున్నారని నేను భావించడం లేదు. ఇక్కడ డిఫరెంట్ స్ట్రోక్స్, డిఫరెంట్ ఫోక్స్ ఉంటాయి' అని తెలిపారు.

కంగనా రనౌత్



ఇకపై కూడా ఇమేజ్‌కు అతీతంగానే..



వరుణ్ తేజ్

'బాబాయ్ పవన్ 'తొలిప్రేమ'తో మా చిత్రానికి పోలిక లేదు. అది ఆనాటి పరిస్థితులకు అద్దం పడితే, ఇది నేటి యువత ఆలోచనలు, అభిరుచులు, భావోద్వేగాలను, మారుతున్న ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది' అని అంటున్నారు వరుణ్ తేజ్. వెంకీ అట్లూరిని దర్శకుడిగా పరిచయం చేస్తూ వరుణ్ తేజ్, రాశీఖన్నా జంటగా నటించిన చిత్రం 'తొలిప్రేమ'. నేడు(శనివారం) ఈ సినిమా విడుదల కానుంది. ఈసందర్భంగా శుక్రవారం వరుణ్ తేజ్ మీడియాతో మాట్లాడుతూ, 'మూడు స్టేజెస్‌లో సినిమా సాగుతుంది. టీనేజ్‌లో ఉన్నప్పుడు, లండన్‌లో, కాలేజ్ డేస్‌లో తొలి ప్రేమ ఎలా సాగిందో చెబుతుంది. మూడు వేరియేషన్స్ చూపించడం కోసం బాగా కష్టపడాల్సి వచ్చింది. నేటితరం తొలి ప్రేమను తెలిపే చిత్రమిది. వ్యక్తిగతంగా నాకు అలాంటి క్రషెస్ లేవు. దానికి నేను టైమ్ కేటాయించలేదు. ట్రీట్‌మెంట్ కొత్తగా ఉంటుంది. ఇందులో నేను అగ్రెసివ్‌గా ఉండే పాత్రలో కనిపిస్తాను. ఈ సినిమా ప్రతి ఒక్కరికి తమ 'తొలి ప్రేమ'ను గుర్తు చేస్తుంది. ఇటీవల అమెరికాలో ప్రీమియర్ చూసి, కొంతమంది తమ ఫస్ట్‌లవ్ గుర్తొచ్చిందంటూ కాల్ చేశారు. అందుకు చాలా హ్యాపీగా ఉంది. వెంకీని నమ్మి సినిమా తీశాం. నమ్మకం నిజమవుతుందని ఆశిస్తున్నాం. కథల ఎంపికలో నాకు నమ్మకాన్ని కలిగించిన చిత్రం 'ఫిదా'. అందులోని నా పాత్రకు, దీనికి సంబంధం ఉండదు. దేనికదే భిన్నమైనవి. ఇమేజ్‌కు అతీతంగా, హిట్, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా విభిన్నమైన కథలు చేయాలనుకుంటున్నాను. అదే పంథాను ఫాలో అవుతున్నా. నెక్ట్స్ 'ఘాజి' ఫేమ్ సంకల్ప్ దర్శకత్వంలో స్పేస్ బేస్డ్ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటించబోతున్నాను. అనిల్ రావిపూడి దర్శకత్వంలోని మల్టీస్టారర్ చిత్రానికి సంబంధించి చర్చలు జరిగాయి. ఇంకా స్క్రిప్ట్ ఫైనలైజ్ కాలేదు' అని అన్నారు.

మేం తీస్తున్నది ప్రేమకథ కాదు..చరిత్ర

'ఝాన్సీ లక్ష్మిబాయి జీవితంలో తెలియని కోణాలను మా చిత్రంలో చూపిస్తున్నాం. ఇందులో ఆమె ప్రేమ కథను చూపిస్తున్నారనే వార్తల్లో వాస్తవం లేదు' అని అంటోంది కంగనా రనౌత్. ప్రస్తుతం క్రిష్ దర్శకత్వంలో 'మణికర్ణిక: ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ' చిత్రంలో కంగనా నటిస్తోంది. ఈ చిత్రంలో రాణి లక్ష్మిబాయికి, బ్రిటీష్ అధికారికి మధ్య ప్రేమను చూపిస్తున్నారని ఇటీవల పలు హిందూత్వం సంస్థలు ఆరోపించినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై కంగనా స్పందించింది. 'ఈ సినిమాపై ఇప్పటి వరకు ఎలాంటి విమర్శలు రాలేదు. కొందరు ప్రచారం కోసమే ఇలాంటి తప్పుడు వార్తల్ని సృష్టిస్తున్నారు. ఇద్దరి మధ్య ప్రేమాయణం నడిచినట్టు చూపించడానికి మేం తీస్తున్నది ప్రేమ కథ కాదు, చరిత్ర. భారతీయ మహిళలందరూ గర్వించదగ్గ వీరనారిపై ఇలాంటి విమర్శలేంటి?. చరిత్ర తెలియని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు. ఝాన్సీ జీవిత చరిత్రలో ఎక్కడైనా ప్రేమ విషయాన్ని చదివారా?, పోనీ ఎవరైన చెబితే విన్నారా?, శత్రువులు చుట్టిముట్టినప్పుడు ఆమె చేసిన వీరసాహసం గురించి తెలియదా? ఆ టైమ్‌లో ఆమె చూపించిన ధైర్య పరాక్రమాలు మర్చిపోయారా? .. వీటన్నింటినీ ఈ సినిమాలో చూపిస్తున్నాం. విజయేంద్రప్రసాద్ ఎంతో గొప్ప కథ అందించారు' అని కంగనా తెలిపింది. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ రాజస్థాన్‌లో జరుగుతోంది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి ఏప్రిల్ 27న సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

యుద్ధ నేపథ్య ప్రేమకథ..



పూరీ జగన్నాథ్, ఆకాష్ పూరీ

తనయుడు ఆకాష్ పూరీ హీరోగా పూరీ జగన్నాథ్ 'మెహబూబా' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. 1971 భారత్-పాకిస్థాన్ యుద్ధ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమ కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. పాక్-భారత్ సరిహద్దు గేటు తెరవడం, యుద్ధం జరుగుతున్న టైమ్‌లో ఆకాశ్ సైనికాధికారి గెటప్‌లో ప్రియురాలు నేహాశెట్టి చేయి పట్టుకుని పరిగెత్తడం, 'మెహబూబా..' అనే పాట బ్యాక్‌గ్రౌండ్‌లో రావడం టీజర్‌లో ఆకట్టుకుంటోంది. 'ఆంధ్రాపోరీ' తర్వాత ఆకాష్ పూరీ హీరోగా నటిస్తున్న చిత్రమిది. పూరీ టూరింగ్ టాకీస్, పూరీ కనెక్ట్ పతాకాలపై ఈ సినిమా తెరకెక్కుతోంది. సందీప్ చౌతా సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సమ్మర్ స్పెషల్‌గా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

మైండ్ గేమ్ కాన్సెప్ట్..

రవికుమార్ చావలి దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'సూపర్ స్కెచ్'. నర్సింగ్, ఇంద్ర, సమీర్ దత్, కార్తీక్, చక్రి మాగంటి, అనిక, సుభాంగీతోపాటు విదేశీ నటులు సోఫియా, గ్యారీ టాన్ టోనీ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. యారో సినిమాస్ సమర్పణలో యు అండ్ ఐ ఫ్రెండ్స్ ఫిల్మ్ అకాడమీ సహకారంతో శ్రీ శుక్ల క్రియేషన్స్ పతాకంపై బలరామ్ మక్కల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గురించి నిర్మాత మాట్లాడుతూ, 'గతంలో బాలకృష్ణతో 'శ్రీమన్నారాయణ', జగపతిబాబుతో 'సామాన్యుడు', సుమంత్‌తో 'దగ్గరగా దూరంగా', నితిన్‌తో 'విక్టరీ', ఆదితో 'ప్యార్ మే పడిపోయా', 'ది ఎండ్' వంటి విజయవంతమైన సినిమాలు రూపొందించిన రవి చావలి మరో వైవిధ్యమైన కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో కొంత మంది కొత్త ఆర్టిస్టులను, టెక్నీషియన్లను పరిచయం చేస్తున్నారు. మైండ్ గేమ్ కాన్సెప్ట్‌తో సినిమా సాగుతుంది' అని తెలిపింది. దర్శకుడు రవికుమార్ చావలి తెలియజేస్తూ, 'గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో, వైవిధ్యమైన పాయింట్‌తో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కిస్తున్నాం. ఇటీవలే చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాల్లో భాగంగా డబ్బింగ్ వర్క్ జరుగుతుంది. మన వాళ్ళతో పాటు విదేశీ నటులు సోఫియా, గ్యారీ టాన్ టోనీ(ఇంగ్లండ్) పాత్రలు మెప్పిస్తాయి. నిర్మాత ఖర్చుకు వెనకాడకుండా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను అలరిస్తుంది' అని తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సురేందర్‌రెడ్డి, ఎడిటింగ్: జునైద్, సంగీతం: కార్తీక్ కొడకండ్ల.



'సూపర్ స్కెచ్'లో సోఫియా

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

ఇద్దరు కట్టా బినామీల అరెస్ట్

వీరి వద్ద అవినీతి అధికారి కోట్ల రూపాయల పెట్టుబడి

- మరి కొన్ని అక్రమాస్తులపై ఏసీబీ దాడులు



నవ తెలంగాణ, ప్రత్యేక ప్రతినిధి

కోట్లాది రూపాయల అక్రమాస్తులు కలిగి ఉన్న హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ కట్టా పురుషోత్తంరెడ్డికి బినామీలుగా తేలిన ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు యాదవరెడ్డి, నిషాంత్‌రెడ్డిలను ఏసీబీ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. వీరి కన్‌స్ట్రక్షన్ కంపెనీలలో పురుషోత్తంరెడ్డి కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టినట్టు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఏసీబీ డైరెక్టర్ జె.పూర్ణచంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం.. తన అక్రమాస్తులపై దాడులు జరగడంతో ఏసీబీకి దొరక్కుండా నిందితుడు పురుషోత్తంరెడ్డి తప్పించుకుని తిరుగుతున్న విషయం తెలిసిందే. కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు సాగిస్తున్న అధికారులకు తాజాగా కట్టాకు ఉన్న ఇద్దరు బినామీ రియల్ ఎస్టేట్ వ్యాపారుల గురించి వెల్లడైంది. హబ్సీగూడలోని సాయి రియల్‌ఎస్టేట్ వ్యాపారి యాదవరెడ్డి వద్ద తన బావ మరింది శ్రీనివాస్‌రెడ్డి పేరిట భారీ మొత్తంలో పురుషోత్తంరెడ్డి పెట్టుబడులు పెట్టినట్టుగా తేలింది. నిజానికి ఎలాంటి వ్యాపారం లేని శ్రీనివాస్‌రెడ్డి ఇంత భారీ మొత్తంలో ఎలా పెట్టుబడి పెట్టాడనేది ఏసీబీ వాకబు చేయగా ఆ డబ్బంతా తన బావ పురుషోత్తంరెడ్డిదని తేలింది. దీంతో పాటు యాదవరెడ్డి అల్లుడు రంగారెడ్డి జిల్లా మంచిరేవలు నివాసి అయిన నిషాంత్‌రెడ్డి కన్‌స్ట్రక్షన్ కంపెనీలో సైతం కోట్ల రూపాయలను పురుషత్తంరెడ్డి పెట్టుబడిగా పెట్టాడని, ఆ డబ్బులు కూడా శ్రీనివాస్‌రెడ్డి పేరిటే నమోదు చేశారని తేలింది. 2009 లో తొలిసారిగా అక్రమాస్తుల కేసులో చిక్కుకున్న పురుషోత్తంరెడ్డి ఆ సమయంలో తన భార్య పేరిట ఈ ఆస్తులు నమోదు చేసి బుక్కయ్యాడు. ఆ తర్వాత ఇలాంటి బెడద రాకుండా చూడటానికి గాను తన బావమరిది శ్రీనివాస్‌రెడ్డి తో పాటు అత్త సుధేష్ణ పేరిట అక్రమాస్తులను నమోదు చేయించి వారి ద్వారానే ఇతరుల వద్ద పెట్టుబడులను పెట్టించి నిందితుడు జాగ్రత్త పడినట్టు ఏసీబీకి తెలిసింది. దీంతో బినామీలుగా పూర్తి ఆధారాలతో తేలిన యాదవరెడ్డి, నిషాంత్‌రెడ్డిలను అరెస్టు చేసి హైదరాబాద్ ఏసీబీ కేసుల ప్రిన్సిపాల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. వీరిద్దరినీ 15 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించినట్టు డీఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఇదిలా ఉంటే మాదాపూర్ సాగర్‌సొసైటీలోని పురుషోత్తంరెడ్డి నివాసాన్ని, అతని బ్యాంకు లాకర్లను ఇంకా తెరువాల్సి ఉందని, పురుషోత్తంరెడ్డి వచ్చి లొంగిపోతే అతని ద్వారానే ఇంటి తాళాలను తెరిపించి సోదాలను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఈ ఇద్దరు బినామీల ఆస్తుల గురించి ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులతో పాటు, ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ అధికారులకు కూడా సమాచారం ఇచ్చామని తెలిపారు. కాగా కట్టా అక్రమాస్తుల కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం జమ్‌రుద్ రెసిడెన్సీలోని చరన్ లైఫ్ డివైస్ కంపెనీ (ఐఓబీ బ్యాక్ సెకండ్ ఫ్లోర్, సోమాజీగూడ) సోదాలను నిర్వహించి ఆస్తుల డాక్యుమెంట్లు, కొంత బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇవి పురుషోత్తంరెడ్డి సమీప బంధువు రాధాచరణ్‌రెడ్డివని వాటిని ఇంకా విచారిస్తున్నామని తెలిపారు. కాగా తన బావమరిది శ్రీనివాస్‌రెడ్డితో పాటు తప్పించుకుని తిరుగుతన్న నిందితుడు పురుషోత్తంరెడ్డి వెంటనే తమకు లొంగిపోవాలని ఏసీబీ అధికారులు విజ్ఞప్తి చేశారు. వారి ఆచూకీ తెలిసిన పక్షంలో తమకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ అశోక్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

ఇది రాజకీయ అహం..

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

మీలా మేము మాట్లాడగలం...కానీ మాకు సంస్కారం, సభ్యత, నైతికత ఉంది. ఎదుటి వారిని చులకన చేసి మాట్లాడితే రాజకీయాల్లో ఉన్నతులు కాబోరని ప్రతిపక్ష నేత కె జానారెడ్డి మంత్రి కేటీఆర్‌కు చురకలు అంటించారు. ఇతర పార్టీలను విడిచి గొప్పోళ్లు కాబోరని ఉద్బోధించారు. కాంగ్రెస్ పార్టీకి ఎవరెన్ని సవాళ్లు విసిరినా వచ్చే ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీదే విజయమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా కొత్త రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలోని మీడియా హాల్‌లో సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, పీసీసీ చైర్పర్సన్ గీతారెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ మాటలు, మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. రాహుల్ మీద ఆయన వాడిన పదజాలాన్ని నేను, సీఎల్పీ ఖండిస్తోందన్నారు. ఇది రాజకీయ అహం, దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఎదుటి వారిని చులకన చేస్తే ఉన్నతులు అనుకోవడం మంచిది కాదన్నారు. రాజకీయాల్లో హేయమైన మాటలు వారికి అలవాటుగా మారుతున్నాయన్నారు. రాజకీయాల్లో సంస్కారం, వ్యవహార తీరును ప్రతిసారి గుర్తు చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌గానీ, టీఆర్ఎస్ నేతలుగానీ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడినప్పుడు కూడా ఆ విధంగా మాట్లాడకూడదని సలహా ఇచ్చానన్నారు. హుందాగా, సంయమనంతో ఉండాలని, వాస్తవానికి తగ్గట్టు మర్యాదగా, పద్ధతిగా ఉండాలని, వచ్చే తరానికి తెలిసేలా ఉండాలని హితబోధ చేశారు. ఇలాంటి మాటల వల్ల సభ్యతా, సంస్కారం నశిస్తాయి....రాజకీయ విలువలు దిగజారుతున్నాయని... అయుందంటే మాటలు మాట్లాడాలంటే మేము మాట్లాడగలమని, కాంగ్రెస్‌ను లోఫర్ అంటే...టీఆర్ఎస్ బ్రోకర్ పార్టీ అని ఎవరన్నా అంటే ఏం చెప్తాగలరు అని ప్రశ్నించారు. మీడియాలో పడటం కోసం ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. కాలి గోరుతో పోల్చితే...కాళ్ళు పట్టుకున్న దాన్ని ఏమనాలి? సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు కనీస గౌరవం ఇవ్వకపోవడం ప్రజలను బాధిస్తున్నదన్నారు. తెలంగాణ ప్రజలు సమయం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అలాంటి కుసంస్కృతి చూపించే వారు రాజకీయాలకు తగరని చెప్పారు. గుజరాత్‌లో మోడీకి చుక్కలు చూపించిన నేత రాహుల్‌గాంధీ అని గీతారెడ్డి అన్నారు. సవాల్ చేసిన వారికి మా పార్టీ నాయకులు ఇప్పటికే సమాధానమిచ్చారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటును మోడీ అవమానిస్తే టీఆర్ఎస్ ఎంపీలు నోటికి బట్ట కట్టుకొని కూర్చున్నారని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి విమర్శించారు. సీబీఐకి భయపడి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై అవాకులు చెవాకులు మానుకోవాలని రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు.

క్లీన్‌స్వీప్ చేసిన శ్రీచైతన్య స్కూల్స్

- **ఆంధ్రప్రదేశ్ ఎన్‌టీఎస్ఈ ఫలితాలలో.. స్టేజ్–1ఫలితాల్లో ఏపీ నుంచి 142మంది విద్యార్థులుఎంపిక**
- **అందులో 111మంది చైతన్య విద్యార్థులే**
- **టాప్‌టెన్ ర్యాంకులు కైవసం**

హైదరాబాద్: కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2017 సంవత్సరానికి గాను నిర్వహించిన ఎన్‌టీఎస్ఈ స్టేజ్–1 పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య విజయపతాకం ఎగురవేశారని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ తెలిపారు. ఏపీ నుంచి 142మంది విద్యార్థులు ఎంపికవ్వగా వారిలో 111మంది(78శాతం) శ్రీచైతన్య నుంచే ఎంపికయ్యారన్నారు. టాప్‌టెన్ ర్యాంకులను చైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారని, తమ సంస్థకు దరిదాపుల్లో మరే ఇతర విద్యాసంస్థలేదని ఆమె తెలిపారు. ఏడేండ్ల నుంచి శ్రీచైతన్య–టెక్నో కరిక్యులమ్ ఎన్‌టీఎస్ఈలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ నెంబర్1గా కొనసాగుతున్నదని తెలిపారు.

ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ బి ఎస్ రావు అభినందనలు తెలిపారు. సీ–బ్యాచ్, సీ–ఐపీఎల్, మెడికాన్, ఎంపీఎల్‌వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వల్లే ఇలాంటి అద్భుతాలను సాధ్యమవుతున్నాయన్నారు.

మంత్రికి చేదు అనుభవం

(మొదటిపేజీ తరువాయి)

లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఉమ్మడి ఏపీ సీఎం ను అవమానించారని కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసిన రెండు రోజులు కూడా గడవకముందే.. బీజేపీకి చెందిన ఓ కేంద్రమంత్రి రాష్ట్రమంత్రికి అవమానకరంగా పార్లమెంట్ లాబీలో వినతిపత్రం తీసుకుని పంపించారు. పైగా ఎయిమ్స్ నిధుల కేటాయింపుపై సైతం 'చేద్దాం.. చూద్దాం' అన్నరీతిలో స్పందించారని తెలిసింది. ఎయిమ్స్ నిధుల అంశంపై వైద్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి శుక్రవారం పార్టీ ఎంపీలతో కలిసి కేంద్రమంత్రులు అరుణ్‌జైట్లీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఎయిమ్స్ ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర సదుపాయాలు కల్పిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. మంత్రి వెంట ఎంపీలు జితేందర్‌రెడ్డి, సీతారాంనాయక్, నగేష్, విశ్వేశ్వరరెడ్డి, ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి ఉన్నారు.

'నీట్' ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి 11.50 గంటలు..ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు చివరి తేదీ. ఆన్‌లైన్ దరఖాస్తులో ఆధార్ సంఖ్యను తెలియజేయటం తప్పనిసరి చేశారు. ఆధార్‌లో ఉన్న జన్మతేదీ, పేరు..తదితరమైన వివరాలకు, ఆన్‌లైన్ దరఖాస్తు వివరాలకు తేడా వస్తే దరఖాస్తు స్వీకరణ జరగదు. అయితే దీని నుంచి అస్సాం, జమ్ముకాశ్మీర్, మేఘాలయ రాష్ట్రాల విద్యార్థులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. 2018, డిసెంబరు 31నాటికి 17 ఏండ్లు పూర్తిచేసుకున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. గరిష్ట వయస్సు 25 ఏండ్లు (పరీక్ష తేదీ నాటికి), ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు, వికలాంగులకు మరో 5 ఏండ్లు మినహాయింపు ఉంది.

అఖిల భారత మహాసభల జయప్రదానికి కృషి చేయండి : రాఘవులు



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

హైదరాబాద్‌లో ఏప్రిల్ 18 నుంచి 22 వరకు జరిగే సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభల జయప్రదానికి కృషి చేయాలని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో చుక్కా రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహాసభల సందర్భంగా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా కళారూపాలను రూపొందించాలని అన్నారు. గత మూడేండ్ల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించేందుకు వీలుగా కరపత్రాలు, పోస్టర్లు, బుక్‌లెట్ల ద్వారా ప్రచారం నిర్వహించాలని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయటంలో టీఆర్ఎస్ సర్కారు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్ కూడా పాల్గొన్నారు.

తెలంగాణ న్యాయం జరిగేలా పోరాడండి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై అటు బడ్జెట్‌లోగాని, ఇటు ప్రధాని మోడీ ప్రసంగంలోగానీ స్పష్టతలేదని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి విమర్శించారు. మోడీ ఉపన్యాసం.. ఏపీ ప్రతిపక్ష నేత ప్రసంగంలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై కేంద్రంపై పోరాడాలని టీఆర్ఎస్ ఎంపీలకు ఆయన సూచించారు. ఇందుకోసం విపక్షాలను కలుపుకుని పోవాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్ సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డితో కలిసి సురవరం విలేకరుల సమావేశం నిర్వహించారు. విపక్షాలపై విషం కక్కేందుకు ప్రధాని మోడీ.. పార్లమెంటును వేదికగా చేసుకోవటం శోచనీయమని అన్నారు. దేశంలో ఉన్న అసలు సమస్యలను ప్రస్తావించని ప్రధాని.. వాటిని పక్కదోవ పట్టించేందుకు వీలుగా రాజకీయ ఉపన్యాసాలు దంచుతున్నారని విమర్శించారు.

అనేకాంశాల్లో విఫలమైన ఎన్డీయే సర్కారు.. తన వైఫల్యాలను విపక్షాలపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలోనే నెహ్రూను, వల్లభాయిపటేల్‌నుద్దేశించి మోడీ వ్యాఖ్యానిస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శలు.. ప్రకటనల స్థాయి నుంచి తిట్ల స్థాయి వరకు వెళ్లటం శోచనీయమని అన్నారు. చివరికి లోఫర్ అనే పదజాలాన్ని వాడటం దారుణమని వ్యాఖ్యానించారు. ఇలాంటి భాషను, తిట్లను మొదట వాడింది కేసీఆరేనని గుర్తుచేశారు.

ఇలాంటి చర్యల వల్ల రాజకీయ పార్టీలు, నాయకుల పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంస్కారవంతంగా మాట్లాడాలని హితవు పలికారు.

గుంజుకున్నరు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ వచ్చాకే పరిహారం ఇస్తామంటూ నాన్చుతున్నారు. నిర్వాసితులకు మాత్రం నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి కంపెనీకి భూమిని అప్పగించారు.

16 ఫిబ్రవరి, 2017లో వర్క్ ఆర్డర్ ఇవ్వడంతో పాటు 15 జులై 2017న భూమిని నిర్మాణ కంపెనీకి అప్పగించారు. దాంతో పనులు మొదలెట్టి బావుల్ని పూడ్చివేసి, బోర్లు, పంటల్ని ధ్వంసం చేసి చుట్టూ గోడ నిర్మాణం చేశారు. విద్యుత్ వైర్లతో పాటు, భవన నిర్మాణానికి కావల్సిన ఇనుము, లైన్ల నిర్మాణానికి పరికరాలు అన్నీ వచ్చాయి. రోజూ రాత్రింబవళ్లు 250 నుంచి 300 మంది కార్మికులు పనిచేస్తున్నారు. జూన్ నాటికి సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి కావల్సి ఉండగా ఏడాదిలోగా లైన్లు పూర్తి చేసి ఇక్కడి నుండే హైదరాబాద్‌కు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంటుంది. అంతా బాగానే ఉన్నా నెలరోజుల్లో పరిహారం అందజేస్తామన్న అధికారులు ఇంతవరకు పట్టించుకోవడం లేదు.

పనుల్ని అడ్డుకొని పేదల నిరసన

వడ్లకొండ గ్రామానికి చెందిన భూనిర్వాసితులు పనుల్ని అడ్డుకొని నిరసన తెలుపుతున్నారు. తమ భూముల్ని లాక్కొని ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా పనులు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మూడు రోజులుగా పిల్లాపాపలతో సబ్‌స్టేషన్ నిర్మాణం వద్దే టెంటు వేసుకొని నిరసన తెలుపుతున్నారు. అయితే, వారిని పోలీసులతో బెదిరించేందుకు అధికారులు ప్రయత్నించినా వెనుకడుగు వేయకుండా ఆందోళన కొనసాగిస్తు న్నారు. సబ్‌స్టేషన్ కోసం సామాగ్రి తెచ్చె లారీలను నిలిపేశారు.

పరిహారం ఇచ్చే వరకు పనులు జరగనివ్వం : భూ నిర్వాసితులు

తమ భూముల్ని లాక్కున్న ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా పనులెలా చేస్తది..? ఇచ్చేవరకు అడ్డుకుంటాం అని నిర్వాసితులు పన్నీరు లక్ష్మణ్, తిప్పరబోయిన సిద్దులు, గువ్వ సంజీవ, నామాల నరేందర్, గాదు మదు, తిప్పరబోయిన సిద్దులు, స్వామి, పన్నీరు వెంకటమ్మ, తిప్పరబోయిన యాదగిరి, నామాల స్వరూప, భాగ్యమ్మ తెలిపారు. ఆరు మాసాల నుంచి పరిహారం ఇస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములను లాక్కుని ఉపాధిని దెబ్బతీశారు.. కనీసం పరిహారం కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

ఎప్పుడో రెవెన్యూకు అప్పజెప్పాం : జత్యానాయక్, ట్రాన్స్‌కో జెడి

భూములకు సంబంధించిన పరిహారాన్ని ఎప్పుడో రెవెన్యూ శాఖకు అప్పగించాం. 7కోట్ల 14లక్షల 56వేల రూపాయలు ఆర్‌డిఓ అకౌంట్‌లో జమచేశాం. పరిహారం ఇవ్వాల్సింది రెవెన్యూ శాఖ తప్ప మేం కాదు. భూనిర్వాసితులు పనుల్ని అడ్డగించడం వల్ల 300 మంది కూలీలు పనులకు దూరంగా ఉండాల్సి వస్తోంది. గడువులోపు పూర్తి కావాలంటే పనులు జరగాలి. రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలి.

ప్రభుత్వం వద్ద ఫైల్ : వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓ

వడ్లకొండ సబ్‌స్టేషన్ భూముల్లో 81 ఎకరాలు అసైన్డ్ భూములు కావడంతో పరిహారం చెల్లించాలా.. వద్దా అనే వివరణ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశాం. ప్రభుత్వం భూమి ఇచ్చింది ఒకరికైతే, ప్రస్తుతం కాస్తులో వేరొకరు ఉన్నారు. ట్రాన్స్‌కో డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమే. అయితే, పరిహారం ఎవరికి ఇవ్వాలనే విషయంపై ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాగానే పరిహారం అందజేస్తాం.

కేంద్రం ముందు అడుక్కోం..

- **నిధులివ్వడానికి మీరెవరూ... మేమే అదనంగా ఇస్తున్నాం**
- **తెలంగాణలో బీజేపీకి డిపాజిట్ కూడా దక్కలే.. దక్కదు కూడా : రాజ్యసభలో కేకే**

నవతెలంగాణ–న్యూఢిల్లీబ్యూరో

'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అధికంగా నిధులు ఇవ్వాలని మీలాంటి(బీజేపీ) వాళ్ల ముందు అడుక్కోం. పోరాడి సాధించుకుంటాం. అయినా నిధులు ఇవ్వడానికి మీరెవరు? మేమే ప్రతి యేడాది రూ.13 వేల కోట్లు అదనంగా కేంద్రపూల్‌కు ఇస్తున్నాం. ప్రతిసారీ కేంద్రమంత్రి వచ్చి అంత ఇస్తున్నాం. ఇంత ఇస్తున్నాం అని అంటున్నారు. మీ డబ్బులెవడికి కావాలి. మీరేమీ ఛారిటీకి ఇవ్వడం లేదు' అని కేంద్ర ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎంపీ కే కేశవరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సర్కారు పనితీరు కేంద్రమంత్రులకు తెలుసని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలపై వేలెత్తి చూపొద్దని హెచ్చరించారు. 'మా ప్రాధాన్యతలపై ఒక్క వేలూ చూపకండి. మా పాలన ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఐదుసార్లు ఎన్నికల్లో పోటీ చేశారు. డిపాజిట్ కూడా రాలేదు. భవిష్యత్తులో పోటీ చేసినా రాదు. గుర్తుంచుకోండి. మీకు గనుక డిపాజిట్ వస్తే పార్టీ వదిలేస్తాం' అని సవాల్ విసిరారు. శుక్రవారం రాజ్యసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో కే కేశవరావు మాట్లాడారు. ఏపీకి అన్యాయం జరిగిందంటూ ఆ రాష్ట్రానికి చెందిన ఎంపీలు చేస్తున్న పోరాటంపై కేకే తనదైన శైలిలో స్పందించారు. 'సభలో ఏం జరుగుతోంది. ప్లకార్డులు పట్టుకుని సభ్యులను పోరాటం ఎలా చేయనీస్తారు? ఒకవేళ ఆ రాష్ట్రానికి అన్యాయం జరిగితే కేంద్రమంత్రి చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలి. అంతేకానీ ఒక పార్టీకి చెందిన సభ్యున్ని ఏమో సభ నుంచి పంపిస్తామంటారు. మరో పార్టీ వాళ్లకేమో కూర్చోలిస్తాం అంటారా. మీ మ్యాచ్‌ఫిక్సింగ్ ఆపండి. పార్లమెంట్‌ను మజాక్ చేస్తున్నారా?' అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అశాస్త్రీయంగా జరిగిందన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. 'దేశానికి చెందిన ఒక ప్రధానమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారు? లోక్‌సభ, రాజ్యసభలో నిబంధనల ప్రకారం 15 రోజుల పాటు చర్చ జరిగింది. ఆ తరువాతే బిల్లు ఆమోదం పొందింది. విభజన అశాస్త్రీయమని ప్రధాని ఎలా అంటారు' అని నిలదీశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్రంలో రెండు నదులు 90 శాతం ప్రవహిస్తున్నా కేవలం 18 శాతం నీళ్లు మాత్రమే దక్కుతున్నాయని అన్నారు. 'ఎన్డీయే సర్కారు ఏపీ, తెలంగాణకు అన్నీ సమానంగా ఇస్తామంది. ఏపీకి 13 సంస్థలు ఇచ్చారు. తెలంగాణకు ఒక్కటైనా కేటాయించారా? జైట్లీ లోక్‌సభలో ఏపీకి కేటాయించిన నిధుల జాబితాను చదివి వినిపించారు. కానీ అందులో ఒక్క రూపాయి కూడా తెలంగాణకు ఇవ్వలేదు' అని విమర్శించారు. అయితే కేంద్రసాయంగా పది వేల కోట్లు ఇవ్వాలని కోరితే బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిమ్స్ విషయంలోనూ అఖిలపక్ష సమావేశంలో మూడు సార్లు జైట్లీ హామీనిచ్చారని, గతేడాది సభలో ప్రకటించారని కానీ ఇప్పటి వరకు కేటాయింపులు జరపలేదని అన్నారు. 'ఎయిమ్స్ గురించి అడిగితే ప్రతీసారి వస్తుంది అంటున్నారు. కరక్టే. జైట్లీ చెప్పినట్టు లారీలో వస్తుందేమో' అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ప్రతిరాష్ట్రంలో ప్రత్యేక హైకోర్టు ఉండాలని కానీ తెలంగాణలో నాలుగేండ్లు అవుతున్నా ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు.

రైతుకు అండగా..

(మొదటిపేజీ తరువాయి)

మద్దతు ధరలు నిర్ణయించాలని కోరారు. ఈ విషయంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో భూప్రక్షాళన పూర్తయిన దృష్ట్యా మే 11న రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నడుమ ఏకకాలంలో 72లక్షల మంది రైతులకు కొత్త డిజిటల్ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. ప్రస్తుతం రైతులు పెట్టుబడుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు అందించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదన్నారు. తక్కువ కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పనచేశామని, పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 40 లక్షల ఎకరాలకుపైగా సాగునీరు అందుతుందన్నారు. ప్రతి సీజన్‌లో రైతుల పెట్టుబడిపోనూ ఎకరానికి రూ. 50వేలు మిగిలే విధంగా కృషి చేస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో రైతులకు అన్ని రకాల సేవలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆచార్య జయశంకర్ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి వ్యవసాయాధికారిని అగ్రానమిస్ట్‌గా తయారు చేసేందుకు ఇప్పటికే 8 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తయిందని చెప్పారు. వర్సిటీ విద్యా, బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు విస్తృతం చేయబోతున్నట్టు చెప్పారు.

పాస్ పుస్తకాలపై నాఫొటో వద్దు

రైతులకు ఇచ్చే కొత్త పాస్ పుస్తకాలపై తన ఫొటో ముద్రించవద్దని సీఎం కేసీఆర్ అధికారులకు సూచించారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాల నమూనాలను శుక్రవారం ప్రగతి భవన్‌లో అధికారులు సీఎంకు సూచించారు. పంటలకు గుర్తుగా ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్న పాస్ పుస్తకాన్ని సీఎం ఎంపిక చేశారు. పాస్ పుస్తకంలో ముఖ్యమంత్రి ఫొటో ఉన్న నమూనాలను కూడా ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. దీనిపై స్పందించిన సీఎం కేసీఆర్ పాస్ పుస్తకంపై రైతు ఫొటో తప్ప రాజకీయ నాయకుల ఫొటోలు ఉండొద్దని స్పష్టం చేశారు. కేవలం రైతు ఫొటో, తెలంగాణ ప్రభుత్వం ముద్ర మాత్రమే పాస్ పుస్తకంపై ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

అక్రమాలు నిజమే

నవతెలంగాణ బ్యూరో– హైదరాబాద్

క్రీడాకోటా మెడికల్ సీట్ల వ్యవహారంలో అక్రమాలు నిజమేనని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ(సాట్స్) నియమించిన కమిటీ తేల్చింది. పాయింట్ల కేటాయింపుల్లో తప్పు జరిగినట్టు సర్టిఫికేట్ల పరిశీలన అధికారులూ ఒప్పుకున్నారు. అయితే ఈ పొరపాటు పనిఒత్తిడి, తక్కువ సమయం ఉండటంతోనే జరిగిందని విచారణ కమిటీ సైతం రిపోర్టులో వారికి వత్తాసు పలకడం గమనార్హం. 2017–18 విద్యాసంవత్సరానికి గానూ మెడికల్ సీట్లలో అక్రమాలు జరిగాయని 'ప్రతిభ ఉంటే కాదు..పైసలుంటేనే' శీర్షికతో నవతెలంగాణ జనవరి ఒకటిన కథనం ప్రచురించింది. అధికారుల అక్రమాలపైనా పలు కథనాలు వెలుపడ్డాయి. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయించాలని సాట్స్ ఎండీ దినకర్‌బాబును ఆదేశించించిన విషయం తెలిసిందే.

2017–18 విద్యాసంవత్సరంలో జరిగిన కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలో స్పోర్ట్స్ కోటాకు 0.5శాతం కింద 10సీట్లు కేటాయించారు. వీటిని జీవోనెంబర్ 10 ఆధారంగా ప్రాధాన్యత ఇచ్చి సీట్లు కేటాయిస్తారు. విద్యార్థుల సర్టిఫికేట్ల పరిశీలన కోసం 9 మంది సభ్యులతో పాటు ఇద్దరు సప్పోర్టింగ్ స్టాఫ్‌తో కూడిన కమిటీని వేశారు. స్పోర్ట్స్ కోటా కింద 2017–18 సంవత్సరంలో మెడికల్ సీట్ల కోసం 235 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కమిటీ వీటిని పరిశీలించి వారిలో 162 మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించారు. వీరిలోనూ టాప్ 10 విద్యార్థుల వివరాలను పరిశీలించేందుకు మరో నలుగురితో ఓ కమిటీ వేశారు. ఈరెండు కమిటీల్లోనూ సాట్స్ డిప్యూటీ డైరెక్టర్ జి వెంకటరమణ, కేవీబీఆర్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ జి రవీందర్, సైక్లింగ్ వెల్‌డ్రోమ్ అడ్మినిస్ట్రేటర్ చంద్రారెడ్డి, డీఈఓ స్టాఫ్ సునీల్ మాధవ్(సపోర్టింగ్ స్టాఫ్) ఉన్నారు. అయితే సీట్ల కేటాయింపులో అంతర్జాతీయ స్థాయిలో ఆడిన విద్యార్థికి కాకుండా ఎక్కువ పాయింట్లు ఉన్న మరో విద్యార్థిని(ఏపీ)కి సీటు కేటాయించారు. దీనిపై విద్యార్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఈక్రమంలోనే 'నవతెలంగాణ'లో వరుస కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించి, విచారణకు ఆదేశించారు. జనవరి 5న ఎల్‌బీస్టేడియంలో స్విమ్మింగ్ కోచ్ హాజీరా అబ్బాసీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఏఓ) డి విమలాకర్‌రావుతో కమిటీని నియమించారు. వారు మూడు రోజుల్లో విచారణ జరిపి 8న ఎండీకి నివేదికను అందించారు. దాన్ని జనవరి 17న ప్రభుత్వ కార్యదర్శి(స్పోర్ట్స్) బుర్ర వెంకటేశంకు నివేదికకు అందించారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ నివేదిక అలాగే పెండింగ్‌లో ఉంది. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

నివేదికంతా వన్‌సైడ్...!

ఆంధ్రప్రాంతానికి చెందిన ఓ విద్యార్థిని రూలర్ స్కేటింగ్ ఇన్‌లైన్ హాకీలో జాతీయస్థాయిలో 2017లో పాల్గొన్నది. కానీ పతకం రాలేదు. అయినా సాట్స్ సర్టిఫికేట్ల పరిశీలన అధికారులు మాత్రం ఆమెకు పతకం వచ్చినట్టు పాయింట్లు ఇచ్చారు. దీనికి జీవో నెంబర్ 10 ప్రకారం ఆమెకు 27టీ(పాటిస్‌పేషన్) ప్రాధాన్యత పాయింట్లు ఇవ్వాల్సి ఉండగా, 25టీ (కాంస్య పతకం) ప్రాధాన్యత పాయింట్లు ఇచ్చారు. దీంతో ఆమెకు మెడికల్ సీటు లభించింది. ఈ తప్పిదాన్ని నివేదికలో పొందుపర్చారు. అయితే ఇది కావాలని చేయలేదనీ, కేవలం తక్కువ సమయం ఉండటం, పని ఒత్తిడి ఉంటడంతోనే ఇదంతా జరిగిందని, ఉద్దేశపూర్వకంగా చేయలేదని నివేదికలో విచారణ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఏదిఏమైనా అధికారుల తప్పిదంతో మరో విద్యార్థి మెడికల్ సీటు కోల్పోవల్సి వచ్చింది. మెడికల్ సీటు పొందిన ఆ విద్యార్థిని నాన్‌లోకల్‌లో విభాగంలో సీటు వచ్చినట్టు సాట్స్‌కు సంబంధం లేని అంశాన్ని ఆ నివేదికలో పేర్కొనడం గమనార్హం. దీనికితోడు రూలర్ స్కేటింగ్ ఇన్‌లైన్ హాకీ ఇంటర్నేషనల్ పోటీల్లో సర్టిఫికేట్లను ఇంటర్నేషనల్ సంస్థ కాకుండా జాతీయ ఫెడరేషన్ ఇచ్చిందని కమిటీ తప్పుపట్టింది. వాస్తవానికి ఇప్పటికే స్కేటింగ్ ఇన్‌లైన్ హాకీ ఫెడరేషన్‌కు సాట్స్ అధికారులు లేఖ రాస్తే, సర్టిఫికేట్ల పరిశీలనలో ఉన్న వారిలో ముగ్గురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఆడినట్టు లేఖ పంపించారు. దీన్ని విచారణ కమిటీ పట్టించుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటే వాళ్లు పాల్గొన్న వారి పేర్లను మన దేశానికి పంపిస్తే, దాని ప్రకారం ఆ క్రీడాఫెడరేషన్ వారికి సర్టిఫికేట్లు అందిస్తుంది. దీనికితోడు బాలబాలికలకు వేర్వేరుగా క్రీడాపోటీలు నిర్వహించిన తేదీలను సర్టిఫికేట్లలో పొందుపర్చారు. దీన్ని విచారణ కమిటీ తప్పుబట్టింది. వాస్తవానికి ఆ తేదీల్లో క్రీడాపోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారా లేదా అనే విషయాన్ని మాత్రం పట్టించుకోలేదు. విచారణ కమిటీ తన నివేదిక అంతా సర్టిఫికేట్ల పరిశీలన కమిటీకి అనుకూలంగా ఇచ్చే ప్రయత్నం చేసినట్టు స్పష్టమవుతోంది.

డిప్యూటీ డైరెక్టర్లపై కిందిస్థాయివారితో విచారణ..?

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారులున్నారు. దీంతో వీరి కంటే పైస్థాయి అధికారులతో విచారణ చేయించాలి. కానీ ఇక్కడ అది జరగలేదు. వారి కంటే తక్కువస్థాయి హోదాలో ఉన్న ఇద్దరు అధికారులతో విచారణ కమిటీ వేశారు. వారిలో స్విమ్మింగ్‌పూల్ కోచ్, మరొకరు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్(రిటైర్డ్) ఉన్నారు. అయితే విచారణ కమిటీ మాత్రం కేవలం సర్టిఫికేట్ల పరిశీలన సభ్యుల వాదనలు తీసుకున్నది కానీ ఫిర్యాదుదారులు, బాధితుల వాదనలు తీసుకోకపోవడం గమనార్హం.

ఆరోగ్య సూచీలో కేరళదే అగ్రస్థానం

(మొదటిపేజీ తరువాయి)

కవరేజ్, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రసవాలు అత్యధికంగా ఉన్నవాటికి మంచి ర్యాంక్ దక్కింది. అన్ని విభాగాల్లో ఉత్తమ నిర్వహణ ఉన్నందుకు కేరళ, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లక్షద్వీప్‌కు మంచి ర్యాంకింగ్ దక్కింది. చిన్నరాష్ట్రాల్లో మిజోరాం, మణిపూర్, గోవా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో వైద్య సేవలు మెరుగుపడలేదు. పెద్ద రాష్ట్రాల జాబితాలో ఏపీ, తెలంగాణాకు వరుసగా 8,11 ర్యాంకులు దక్కాయి.

భారత్‌లో ప్రజావైద్యమంతా ప్రాథమిక, జిల్లా హాస్పిటల్స్‌తో ముడిపడి ఉందని 'నిటి ఆయోగ్' అభిప్రాయపడింది. అనేక రాష్ట్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా హాస్పిటల్స్ వైద్యులు, ఇతర సిబ్బంది కొరతతో బాధపడుతున్నాయని, మానవ వనరుల కొరత గ్రామీణ వైద్యరంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదని నివేదిక తెలిపింది.

రాష్ట్రాల పరపతిని పెంచుతుంది : 'నిటి ఆయోగ్' సీఈఓ అమితాబ్ కాంత్

'నిటి ఆయోగ్' సీఈఓ అమితాబ్ కాంత్ మాట్లాడుతూ, "సమాఖ్య వ్యవస్థలో ఉండే సహకారం, పోటీకి సంబంధించి రాష్ట్రాల పరపతిని తాజా 'ఆరోగ్య సూచీ' పెంచుతుంది. ముందు ముందు అనేక అంశాల్లో ఇది ఒక ప్రధాన అంశంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వంలోని మేథోవర్గం భావిస్తోంది. ప్రజా వైద్యంలో రాష్ట్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని నమ్ముతున్నాం. ఈ ఏడాది జూన్‌కల్లా దేశంలోని 730 జిల్లా హాస్పిటల్స్‌కు కూడా ర్యాంకులు ప్రకటిస్తాం. జిల్లా హాస్పిటల్స్‌లో వైద్య సేవలు, నిర్వహణ పరిగణనలోకి తీసుకొని ఈ ర్యాంకులు ఇస్తాం. చక్కటి వైద్య సేవలు అందజేస్తున్న ప్రభుత్వ హాస్పిటల్స్‌ను ప్రోత్సహించాలన్నదే మా ఉద్దేశం. అలాగే వైద్య సేవల్లో వెనుకపడ్డవారికి ఓ హెచ్చరిక కూడా ఇందులో ఉంటుంది"అని చెప్పారు. 'నిటి ఆయోగ్' సభ్యుడు డాక్టర్ వినోద్‌కుమార్ పాల్ మాట్లాడుతూ, ప్రజా వైద్యం ద్వారా అందుతున్న కనిష్ట, గరిష్ట సేవల్ని మదింపు చేసుకోవటం కోసమే ఈ 'హెల్త్ ఇండెక్స్' అన్నారు. ఇందులో ఇచ్చే ర్యాంకులు, సమాచారం...ద్వారా ఇతర రాష్ట్రాల వైద్య సేవలపై దృష్టి పడుతుందని, రాష్ట్రాల మధ్య స్ఫూర్తివంతమైన పోటీకి దారి తీస్తుందని అన్నారు. హెల్త్ ఇండెక్స్‌లో మంచి ఫలితాలు సాధించిన రాష్ట్రాలకు త్వరలో 'ఇన్సెంటీవ్స్' ప్రకటిస్తామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రీతీ సుదాన్ చెప్పారు. పెద్ద రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు...అనే మూడు విభాగాల్లో 'ఆరోగ్య సూచీ' ర్యాంకుల్ని నిటి ఆయోగ్ ప్రకటించింది. వైద్య సేవలు (70 శాతం), పాలన, సమాచారం (12 శాతం), వివిధ విభాగాల్లో కీలకమైనవి(18 శాతం)...అనే మూడు అంశాల్ని పరిగణనలోకి తీసుకొని 'నిటి ఆయోగ్' తాజా ర్యాంకింగ్స్‌ను విడుదలచేసింది.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

సెన్సెక్స్ ▼407	నిఫ్టీ ▼122
34,005	10,454

తెలంగాణ కేంద్రంగా సేవల విస్తరణ



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థ నేషనల్ పెట్రోలియం కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ (ఎన్‌పీసీసీ) తెలంగాణ కేంద్రంగా తమ సేవలను భారత్‌లో విస్తరించనుంది. తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ఆ కంపెనీ హైదరాబాద్‌లో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ముంబయి తరువాత ఈ సంస్థ హైదరాబాద్‌లోనే తన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఎన్‌పీసీసీ నూతన కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి. పార్థసారథితో పాటుగా ఎన్‌పీసీఎల్ అండ్ అనిమా బోర్డ్ చైర్మెన్ అఖిల్ మిర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల్ మిర్ మాట్లాడుతూ భారత్‌తో పాటు వివిధ తీర ప్రాంత దేశాలకు అత్యుత్తమ నాణ్యత కలిగిన సేవలను చేరువ చేసేందుకుగాను హైదరాబాద్ కేంద్రం తమకు ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు.

అన్నదాతల కోసం మొబైల్ యాప్: టాఫ్



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: రైతులకు స్వయం సమృద్ధిని అందించడంతో పాటు.. వారికి స్థిరమైన జీవనోపాధిని చేరువచేయడమే ప్రధాన ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తోందని ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టాఫ్) అధ్యక్షుడు, సీవోవో టి.ఆర్.కేశవన్ అన్నారు. చిన్న, మధ్య తరగతి అన్నదాతల మధ్య వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడానికి, అత్యాధునిక మెలకువలను పరిచయం చేసేందుకు గాను తాము సరికొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టుగా ఆయన వివరించారు. ఈ యాప్ కారణంగా రైతులు మేటి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకోవడంతో పాటు తమతమ సంపదను వృద్ధి చేసుకొనేందుకు వీలవుతుందన్నారు.

వేడుకగా బీవోఎం 'మహా చైతన్య దివస్'



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం) 83వ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు హైదరాబాద్ జోన్‌లో ఘనంగా జరిగాయి. 'మహా చైతన్య దివస్' పేరుతో ఈ వేడుకలను నిర్వహించారు. బ్యాంకు ఉద్యోగుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేలా ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ దీపక్ బండారి ప్రారంభోపన్యాసం చేశారు. 1935లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వ్యవస్థాపకులు ఎంతో దూరదృష్టితో ఏర్పాటు చేశారని వివరించారు. బలమైన మూలాలతో కూడుకున్న బ్యాంకుగా ఎదగడం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కార్పొరేట్ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జోనల్ మేనేజర్ జి.ఎస్.బగ్వొర్కర్‌తో పాటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, వ్యాపార భాగస్వామ్య సంస్థలైన జీవిత బీమా సంస్థ, రిలయన్స్ నిప్పన్ సంస్థలకు చెందిన ఎగ్జిక్యూటివ్ అధికారులు పాల్గొన్నారు. తరువాత బ్యాంకు సిబ్బంది పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో ఉద్యోగులు ఆనందంగా పాలు పంచుకున్నారు. విజేతలకు అవార్డులను అందజేశారు.

మళ్లీ.. మార్కెట్లు మటాష్!

అమెరికా మార్కెట్ల దాటికి నష్టాల్లోకి..
- ఎరుపెక్కిన ఆసియా, ఐరోపా మార్కెట్లు
- మరోసారి కుదేలైన దేశీయ మార్కెట్లు
- 407 పాయింట్ల మేర పడిన సెన్సెక్స్
- 10,455 పాయింట్లకు ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ
- మదుపరులకు వారాంతంలోనూ నష్టాలు



ముంబయి: ప్రపంచ మార్కెట్ల ప్రభావానికి దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి కుదేలయ్యాయి. వరుస నష్టాల నుంచి తేరుకున్నాయనుకునేలోపే.. అమెరికా మార్కెట్ల పతనం కారణంగా వారాంతంలో దేశీయ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. దీనికి తోడు రానున్న రోజుల్లో బ్యాంకుల నిరర్థక ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉందంటూ ఇండియా రేటింగ్స్ సంస్థ వెల్లడించిన సర్వే కారణంగా బ్యాంకింగ్ షేర్లు కూడా కకావికలం అయ్యాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 400 పాయింట్లు కోల్పోయి దాదాపు నెల రోజుల కనిష్టస్థాయికి చేరింది.. నిఫ్టీ 10,500 దిగువకు పడిపోయింది. జనవరి 29న 35,443.98 పాయింట్ల ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన సెన్సెక్స్ ఆ తరువాత నుంచి క్రమంగా క్షీణిస్తూ శుక్రవారం నాటికి దాదాపు 2,439 పాయింట్ల మేర పడిపోయినట్లయింది. మరోవైపు ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా 716.60 పాయింట్ల మేర కుంగింది.

అమెరికాయే అసలు కారణం..

అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగనుందన్న అంచనాలు, ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు నేపథ్యంలో మదుపర్లు అక్కడి మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. దీంతో గురువారం డోజోన్స్ ఏకంగా 4.15 శాతం లేదా 1033 పాయింట్లు కుప్పకూలింది. ఎస్అండ్‌పీ 101 పాయింట్లు (3.75 శాతం), నాస్‌డాక్ 275 పాయింట్లు లేదా (4 శాతం) చొప్పున పతనమయ్యాయి. గ్లోబల్ మార్కెట్ల పతనం ఇన్వెస్టర్లను దడదడలాడించింది. చిన్న చితకా ఇన్వెస్టర్ల నుంచి బడా ఇన్వెస్టర్ల వరకూ అందరూ భయాందోళనలకు లోనై ఒక్కసారిగా విక్రయాలకు దిగారు. యూరప్ మార్కెట్లు 2 శాతం మేర నష్టపోయాయి. ఈ దెబ్బతో ఆసియన్ మార్కెట్లు రెండు నెలల కనిష్ఠాన్ని చవి చూశాయి. షాంఘై సూచీ 6 శాతం విలువ కోల్పోయింది. జపాన్ నిక్కీ 2.3 శాతం పడిపోయింది.

ప్రారంభం నుంచి నష్టాల్లోనే

దేశీయ మార్కెట్లు కూడా ఆరంభం నుంచే భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్లకు పైగా దిగజారింది. ఆ తర్వాత కాస్త కోలుకున్నట్లు కన్పించినా.. బ్యాంకింగ్ షేర్ల పతనంతో నష్టాల నుంచి బయటపడలేకపోయింది. చివరకు మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 407 పాయింట్లు నష్టపోయి 34,006 పాయింట్ల వద్ద స్థిరపడింది. జనవరి 4 తరువాత బీఎస్‌ఈ సెన్సెక్స్ ఇంత దిగువకు పడిపోవడం ఇదే తొలిసారి. మరోవైపు ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ 122 పాయింట్ల నష్టంతో 10,455 వద్ద స్థిరపడింది. ఒక దశలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 34000 స్థాయికి దిగువకు జారి 33,850 స్థాయిని కన్పిస్తున్నట్లు తాకింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.37గా కొనసాగుతోంది.

బేరుమన్న బ్యాంకింగ్ షేర్లు

మదుపరుల విక్రయాల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగ బ్యాంకుల సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. యెస్ బ్యాంకు 9.90 శాతం, ఎస్‌బీఐ 6 శాతం, ఐసీఐసీఐ బ్యాంకు 6.35 శాతం, యాక్సిస్ బ్యాంకు 10.40 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు 28.95 శాతం నష్టపోయాయి. ఇతర సూచీల్లో అధికంగా విప్రో 1.76 శాతం, హీరో మోటో కార్ప్ 1.46 శాతం, టాటా మోటార్స్ 1.24 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 1.21 శాతం, ఎల్అండ్‌టి 1.17 శాతం చొప్పున నష్టాలు చవి చూశాయి.

ఎస్‌బీఐ ఏకీకృత నష్టం 2416 కోట్లు

ముంబయి: దేశంలో అతిపెద్ద ప్రభుత్వం రంగ బ్యాంకింగ్ సంస్థ 'భారతీయ స్టేట్ బ్యాంకు' (ఎస్‌బీఐ) డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి ఆందోళనకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు మూడు నెలల కాలానికి బ్యాంకు రూ.2,416.37 కోట్ల ఏకీకృత నికర నష్టాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకుకు నికర లాభాలు రూ.2,610 కోట్లుగా ఉన్నాయి. అనుమానాస్పద రుణాలకు సంబంధించి కేటాయింపులు పెరగడం, కంటింజెన్సీల కేటాయింపులు 111 శాతం పెరిగి రూ.18,876.21 కోట్లకు చేరినట్టుగా బ్యాంకు తెలిపింది. 2016-17 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం కేవలం రూ.8,942.83 కోట్లగా మాత్రమే ఉన్నాయి. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) కూడా డిసెంబరు త్రైమాసికంలో రూ.1.99 లక్షల కోట్లకు పెరిగాయి. గత ఏడాది ఇదే కాలంలో ఎన్‌పీఏలు రూ.1.08 లక్షల కోట్లగా నమోదు అయ్యాయి. కేవలం నికర వడ్డీ ఆదాయాలు మాత్రమే 26.88 శాతం పెరిగి రూ.18,687.57 కోట్లగా రికార్డయ్యాయి. ఇతర ఆదాయలు 16.3 శాతం క్షీణించాయి. నికర ఎన్‌పీఏలు కూడా బాగా పెరిగాయి. బ్యాంకు ఈ మేర నష్టాలు నమోదు చేయడానికి ప్రధాన కారణం భారీగా ప్రొవిజన్లు పెరగడం, అసెట్ క్వాలిటీ సీక్వెన్షియల్‌గా దెబ్బతినడమేనని సంస్థ వెల్లడించింది. ఫలితాల ప్రకటన నేపథ్యంలో ఎస్‌బీఐ షేర్లు 1.68 శాతం నష్టంలో రూ.296.40 వద్ద ముగిశాయి. మార్కెట్ అవర్స్ తర్వాత ఎస్‌బీఐ తన ఫలితాలను ప్రకటించింది.

దేశాన్ని యువత శాసిస్తోంది



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: భారత్‌కు యువ శక్తే బలమని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. దేశ యువత మేటిగా రాణిస్తోందని.. దేశాన్ని యువతే శాసిస్తోందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని ఆయన వివరించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. 15 రోజుల్లోనే పరిశ్రమలకు అన్ని రకాల అనుమతులిస్తున్నట్లు చెప్పారు. హెచ్‌ఐసీసీలో క్రెడాయ్ యూత్‌కాన్-2018 సదస్సును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సదస్సులో కేటీఆర్ ప్రసంగిస్తూ టీఎస్‌ఐపాస్ వచ్చిన రెండేళ్లలో 6వేల పరిశ్రమలకు అనుమతులిచ్చామన్నారు. దాదాపు రూ. లక్షా 20వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు వెల్లడించారు. ఈ సదస్సుకు జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా, మాజీ కేంద్రమంత్రి సచిన్ పైలట్, క్రెడాయ్ నెషన్‌ల అధ్యక్షుడు జాక్సీషాతో పాటు పలువురు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధునిక యువత స్థిరాస్తి రంగంలో ఎలాంటి అభిరుచులతో ఉన్నారనే అంశాన్ని తెలియజేస్తూ 'క్రెడాయ్-యూత్ బారోమీటర్' నివేదికను విడుదల చేశారు.

2లక్షల కోట్లకు కార్పొరేట్ మొండి బాకీలు

ముంబయి: రానున్న ఏడాది, ఏడాదిన్న కాలంలో బ్యాంకుల నిరర్థక ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇండియా రేటింగ్స్ గురువారం ఒక నివేదికలో ఆవేదన వ్యక్తం చేసింది. 12-18 నెలల కాలంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల వరకు బ్యాంకుల రుణాలు మొండి బాకీలుగా మారే అవకాశాలున్నట్లుగా ఇండియా రేటింగ్స్ సంస్థ విశ్లేషించింది. అయితే అదనంగా నిరర్థక రుణాలుగా వచ్చి చేరే బాకీల మొత్తం తగ్గుముఖం పడుతున్నట్టుగా ఈ నివేదికలో విశ్లేషించింది. చాలా వరకు మధ్య తరహా కార్పొరేట్ సంస్థలకు చెందిన ఒత్తిళ్లలోని రుణ మొత్తాలు బ్యాంకు పుస్తకాలలో ఎలాంటి నమోదులు లేకుండా ఉన్నాయని.. ఇవి సమీప భవిష్యత్తులో నిరర్థక రుణాలుగా మారే అవకాశం ఉన్నట్టుగా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ సీనియర్ విశ్లేషకులు ఉదిత్ కారివాల్ ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ మొత్తం సెప్టెంబరు నాటికి బ్యాంకులు జరిపిన మొత్తం రుణ వితరణలో 1.6శాతానికి సమానంగా ఉండొచ్చని నివేదిక పేర్కొంది. దీనికి అదనంగా మరో 1% ఒత్తిడిలో రుణాలు కూడా మొండి బాకీలుగా మారే అవకాశం ఉన్నట్టుగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ రుణాలు ప్రస్తుతం కేంద్ర బ్యాంకు అందుబాటులోకి తెచ్చిన రుణాల పునర్‌నిర్మాణ ప్రక్రియలో ఉన్నాయని అన్నారు. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న కార్పొరేట్ సంస్థ రుణాల మొత్తం దాదాపు రూ.9.6 లక్షల కోట్లకు చేరువైనట్లుగా ఆయన తెలిపారు.

'పెగా'కు 'ఈ-ప్రగతి' పనులు



నవతెలంగాణ, వాణిజ్య విభాగం

ఆంధ్రప్రదేశ్ సర్కారు అందుబాటులోకి తేనున్న కేంద్రీకృత సేవల పోర్టల్ 'ఈ-ప్రగతి' రూపకల్ప న పనులను పెగా సిస్టమ్స్ చేజిక్కించుకుంది. ఈ పోర్టల్ లో భాగంగా 33 శాఖలకు చెందిన పనులను సంస్థ ఒక వేదికపైకి తీసుకురానుంది. ఈ-ప్రగతి ద్వారా దాదాపుగా అన్నిరకాల సర్కారు సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని పెగాసిస్టమ్స్ ఇండి యా మేనే జింగ్ డైరెక్టర్ సుమన్ రెడ్డి తెలిపారు. దీనివల్ల 315 ఏజెన్సీలు, 745పౌర సేవలకు ప్రయో జనం ఉంటుందన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద రాష్ట్ర డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టు అని అన్నారు.

నేడు వర్కింగ్ డే : ప్రభుత్వ ఆదేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు యధావిధిగా పని చేయాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. రెండో శనివారమైనప్పటికీ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసులకు రావాల్సిందేనని సూచించింది. జనవరి ఒకటిన సెలవు ఇచ్చినందున.. దాని బదులు శనివారం పనిదినంగా ప్రకటించినట్టు ఒక ప్రకటనలో తెలిపింది.

న్యాక్ ఉంటేనే సొంతంగా పరీక్ష

- పీహెచ్‌డీ ప్రవేశాలపై ఉన్నత విద్యామండలి నిర్ణయం
- లేని వర్సిటీలు యూజీసీ మార్గదర్శకాలతోనే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


తెలంగాణలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాల్లోనే పీహెచ్‌డీ అర్హత పరీక్ష నిర్వహించుకునే అవకాశముంది. పీహెచ్‌డీ ప్రవేశాలపై ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. న్యాక్ గుర్తింపు లేని విశ్వవిద్యాలయాలు పీహెచ్‌డీ ప్రవేశాలను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మార్గదర్శకాల ద్వారా చేపట్టాలని ప్రకటించింది. ఈ మేరకు జేఎన్‌టీయూ హైదరాబాద్ వీసీ ప్రొఫెసర్ ఎ వేణుగోపాల్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎ రామచంద్రం, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ కె సీతారామారావులతో నియమించిన కమిటీ ఉన్నత విద్యామండలికి నివేదిక సమర్పించింది. ఆ నివేదికను పరిశీలించిన ఉన్నత విద్యామండలి న్యాక్ ఎ, ఎప్లస్, ఎప్లస్ ప్లస్ గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలు రూపొందిస్తూ సొంతంగా రాతపరీక్ష నిర్వహించడానికి అవకాశముంది. ఆ రాతపరీక్షలో వచ్చిన మెరిట్ ఆధారంగానే పీహెచ్‌డీ ప్రవేశాలు చేపట్టాలి. యూజీసీ నిబంధనల ప్రకారం నెట్, సెట్, జేఆర్‌ఎఫ్, సీఎస్‌ఐఆర్, ఆర్‌జీఎన్‌ఎఫ్, ఆర్‌జేఎన్‌ఎఫ్ ఉన్న వారికి ప్రాధాన్యతనివ్వాలి. ఆ తర్వాత న్యాక్ గుర్తింపు ఉండే విశ్వవిద్యాలయం నిర్వహించిన రాతపరీక్షలో మెరిట్ అభ్యర్థులకు పీహెచ్‌డీ సీట్లను కేటాయించాలి. తెలంగాణలో 11 విశ్వవిద్యాలయాలున్నాయి. వాటిలో ఓయూకు ఎ ప్లస్, కేయూకు ఎ, జేఎన్టీయూహెచ్‌కు ఎ న్యాక్ గ్రేడ్‌లున్నాయి. ఎంజీయూకు బి, టీయూకు బి ప్లస్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బి ప్లస్ గ్రేడ్‌లో ఉన్నాయి. శాతవాహన విశ్వవిద్యాలయానికి, ఆర్‌జీయూకేటీకి రెగ్యులర్ వీసీ లేనందున న్యాక్ గుర్తింపు లేదు. ఇక పాలమూరు విశ్వవిద్యాలయంలో నిబంధనలకు అనుగుణంగా ప్రమాణాలు, అధ్యాపకులు లేకపోవడంతో న్యాక్ గుర్తింపు కోసం దరఖాస్తు చేయలేదు. ఇక జేఎన్‌ఏఎఫ్‌ఏయూకు సకాలంలో రెగ్యులర్ వీసీని నియమించకపోవడం వల్ల న్యాక్ గ్రేడ్ కోసం దరఖాస్తు చేయలేదు. ఉన్నత విద్యామండలి నిర్ణయం ప్రకారం ఓయూ, జేఎన్టీయూహెచ్, కేయూకు మాత్రమే సొంతంగా రాతపరీక్షలు నిర్వహించుకొని పీహెచ్‌డీ ప్రవేశాలు నిర్వహించుకునే అవకాశముంది. ఇక మిగిలిన ఎనిమిది విశ్వవిద్యాలయాలు యూజీసీ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నెట్, సెట్, జేఆర్‌ఎఫ్, సీఎస్‌ఐఆర్, ఆర్‌జీఎన్‌ఎఫ్, ఆర్‌జేఎన్‌ఎఫ్ ఉంటేనే పీహెచ్‌డీ ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను అనుసరించి విశ్వవిద్యాలయాలు పీహెచ్‌డీలు ప్రవేశాలు చేపడతాయని ఉన్నత విద్యామండలి చైర్మెన్ తుమ్మల పాపిరెడ్డి చెప్పారు.

త్వరలో 'టీపీసీసీ ఎంబీసీ విభాగం'?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ అనేక వర్గాలను ఆకర్షించడానికి కొత్త అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసింది. ఇప్పటికే చేనేత, ఎన్‌ఆర్‌ఐ, ఓబీసీ, మత్స్య విభాగాలను కొత్తగా ఏర్పాటు చేసింది. ఈక్రమంలోనే అత్యంత వెనకబడిన కులాలైన ఎంబీసీలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. త్వరలోనే 'టీపీసీసీ ఎంబీసీ విభాగం' కొత్తగా ఏర్పాటు చేయనుంది. ఇదిలా ఉండగా టీపీసీసీ బీసీ సెల్ ఉండగానే కొత్తగా ఓబీసీ విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీంతో బీసీ సెల్ చైర్మెన్ చిత్తరంజన్ దాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కొత్తగా ఏర్పడిన టీపీసీసీ ఓబీసీ విభాగంలో ఎంబీసీలకు ప్రాతినిధ్యం లేదని కొంత మంది ఎంబీసీకి చెందిన నేతలు అంటున్నారు. ఎంబీసీ కార్పొరేషన్ నిధులు ఆవర్గాలకు సక్రమంగా అందించడానికి నిరంతరం కృషి చేయాలంటే టీపీసీసీ ఎంబీసీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని పార్టీనేతలు ఉత్తమ్‌ను కోరినట్టు తెలిసింది.

ఆన్‌లైన్ దోపిడీ!



పీజీ విద్యార్థులపై అదనపు భారం!
- పెరగనున్న దరఖాస్తు ఫీజు
- ఒక్కొక్కరి నుంచి రూ.100 వసూలు
- ఉన్నత విద్యామండలి సమాలోచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎదురుచూసే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. పీజీ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల పేరుతో విద్యార్థులపై భారం పెంచేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతున్నది. దరఖాస్తు ఫీజును పెంచి విద్యార్థులను నిలువు దోపిడీ చేయాలని భావిస్తున్నది. అందులో భాగంగానే ఒక్కో విద్యార్థిపై రూ.100 వరకు అదనంగా వసూలు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు వచ్చే విద్యాసంవత్సరం (2018-19) నుంచి ఆన్‌లైన్‌లో ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్‌ఈ) నిర్ణయించిన విషయం తెలిసిందే. పీజీ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతనూ ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)కు అప్పగించింది. ప్రస్తుతం పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఓయూ, కేయూ వేర్వేరుగా ప్రవేశ పరీక్షలను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నాయి. వాటి స్థానంలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలను ఒకే విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. జరగనున్నాయి. ఓయూసెట్-2017లో ఒక సబ్జెక్టుకు దరఖాస్తు చేయాలంటే ఓసీ, బీసీలకు రూ.500, ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు రూ. 375 ఫీజు చెల్లించారు. ఇక కేయూసెట్-2017కు దరఖా స్తు చేయాలంటే ఒక సబ్జెక్టుకు ఓసీ, బీసీలు రూ.450, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ.350 కట్టారు. ఆన్‌లైన్ ప్రవేశాల పరీక్షల నేపథ్యంలో ఒక్కో విద్యార్థి రెండు విశ్వవిద్యాలయాల కు చెల్లించాల్సిన అవసరముండదు. కానీ ఒక సబ్జెక్టుకు దరఖాస్తు చేయాలంటే ఓయూ పరిధిలో రూ.500 ఉన్న ఫీజు ఆన్‌లైన్ పేరుతో రూ.600లకు పెరిగే అవకాశం లేక పోలేదు. ఒక్కో సబ్జెక్టు రూ.600 చొప్పున చెల్లించాలంటే విద్యార్థులకు కష్టమే. పీజీ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపు తున్నది గ్రామీణ పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థు లే. దీంతో ఆ విద్యార్థులు పీజీ కోర్సులకు దరఖాస్తు చేయాలంటేనే ఫీజును చూసి భయపడిపోయే పరిస్థితి రానుంది. అందుకే ఎక్కువ సబ్జెక్టులు రాయాలనుకునే విద్యార్థులు ఒక సబ్జెక్టుకు దరఖాస్తు చేసే పరిస్థితి ఉత్పన్నం కానుంది.

ఏకీకృత సిలబస్‌పై సమాలోచనలు

ప్రస్తుతం ఓయూ, కేయూ పరిధిలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు వేర్వేరు సిలబస్‌లున్నాయి. వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ఒకే పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండడంతో ఏకీకృత సిలబస్‌ను పీజీ కోర్సులకు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. సబ్జెక్టుల వారీగా విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆ పనిలోనే ఉన్నట్టు సమాచారం. పీజీ ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్ వచ్చే నాటికి సిలబస్‌ను తయారు చేయాలని విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్యామండలి ఆదేశించినట్టు సమాచారం. ఏకీకృత సిలబస్ రూపొందిస్తుండడంతో గతంలో ఉన్న సిలబస్‌లో స్వల్పంగా మార్పులుండే అవకాశమున్నట్టు తెలిసింది. అన్ని విశ్వవిద్యాలయాలనూ దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను రూపొందించనున్నారు. ఇంకోవైపు ప్రవేశ పరీక్షల ఆన్‌లైన్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించినట్టు సమాచారం.

విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా ఆన్‌లైన్ పరీక్షలు : పాపిరెడ్డి

పీజీ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలను జిల్లా కేంద్రాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ తుమ్మల పాపిరెడ్డి చెప్పారు. కంప్యూటర్లు, ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉందా?లేదా, మౌలిక వసతులున్నాయా? లేదా వంటి అంశాలనూ పరిశీలిస్తామన్నారు. విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికే ఓయూ అధికారులు పలు అంశాలపై సమాలోచనలు చేస్తున్నారని చెప్పారు.

రెండేండ్ల తర్వాతే

గ్రేటర్‌లో ఔటర్ లోపలి గ్రామాల విలీనంపై వెనక్కి తగ్గిన సర్కారు
- ముందుగా నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్పు
- ఆస్తిపన్ను పెంపూ అప్పుడే
- ఎన్నికల నేపథ్యంలోనేనా?

నవతెలంగాణ - సిటీబ్యూరో/నిరంజన్ కొప్పు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి గ్రామాల విలీనంపై రాష్ట్ర సర్కారు వెనక్కి తగ్గింది. ముందుగా ఆ గ్రామాలను నగర పంచాయతీలుగా, మున్సిపాలిటీలుగా మార్చాలని నిర్ణయించుకుంది. విలీనంపైనా, పన్నులపైనా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండటం, ఎన్నికల నేపథ్యంలో ఆ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వంపై పడే అవకాశం ఉండటంతోనే వెనక్కి తగ్గినట్టు తెలుస్తున్నది. ఎన్నికల తర్వాత విలీనం చేసి ఆస్తిపన్నునూ పెంచే అవకాశం ఉంది.

గ్రేటర్‌లో ఔటర్‌రింగ్‌రోడ్డు లోపలి గ్రామాలను విలీనం చేయాలని సర్కారు భావించింది. కానీ, ఈ విషయంపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం సరైందికాదని ఎమ్మెల్యేలు, సర్పంచులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించన సమావేశంలో ఇదే అభిప్రాయం వచ్చింది. విలీనం కంటే ముఖ్యంగా ఔటర్‌రింగ్ రోడ్డు లోపలి గ్రామాల (హైదరాబాద్ గ్రోత్‌కారిడార్ లోపలి)ను నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా చేస్తే బాగుంటుందన్న నిర్ణయానికి వచ్చారు. రెండేండ్ల వరకు ఎలాంటి పన్నులు వేయబోమని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అలా చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, ఏడాది వరకు మినహాయింపు ఇచ్చి తర్వాత వేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా, భవిష్యత్‌లో అభివృద్ధి అంశాల ప్రాతిపదికగా శివారు గ్రామాల విలీనం కచ్చితంగా ఉంటుందనే సంకేతాలున్నాయి. దీంతోపాటు కొత్తగా ఏర్పడిన నగరపంచాయతీలు, మున్సిపాలిటీలకు రెండేండ్ల వరకు ఎలాంటి పన్నులు ఉండవని కేటీఆర్ ప్రకటించారు. ఎన్నికల తర్వాత ఆస్తిపన్ను పెంపు ఉండే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా

2007లో శివారు మున్సిపాలిటీలను ఎంసీహెచ్‌లో విలీనం చేసి 625 చదరపు మీటర్ల విస్తీర్ణంతో జీహెచ్ఎంసీగా మార్చారు. ప్రస్తుతం శివారు గ్రామాలను విలీనం చేస్తే విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది. ఔటర్‌రింగ్‌రోడ్డుకు లోపలున్న గ్రామాలు, నగర పంచాయతీలు, మున్సిపాలిటీలను సైతం విలీనం చేసి అతిపెద్ద మహానగరంగా మార్చాలని సర్కార్ యోచిస్తున్నది. ప్రజాప్రతినిధుల నుంచి వ్యతిరేకత రావడంతో వాయిదా వేశారు. విలీనం చేయాలనే గ్రామాలను ముందుగా నగరపంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్చి తర్వాత బల్దియాలో విలీనం చేయాలని ప్రణాళికలు రూపొందించే పనిలో అధికారులు పడ్డారు. అయితే శివారు గ్రామాల విలీనం తాత్కాలికంగా కాకుండా భవిష్యత్ అవసరాలు, అభివృద్ధి అవకాశాలు, విశాల ప్రాతిపదికన ప్రతిపాదనలు రూపొందించాలని రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు జారీచేసినట్టు సమాచారం. రంగారెడ్డి జిల్లా పరిధిలోని జిల్లెలగూడ, మీర్‌పేట, జల్‌పల్లి, పెద్ద అంబర్‌పేట, బడంగ్‌పేట, మేడ్చల్ జిల్లా పరిధిలోని మేడ్చల్ నగర పంచాయతీ, ఫీర్జాదిగూడ నగర పంచాయతీ, బోడుప్పల్ మున్సిపాలిటీలను విలీనం చేసే అవకాశాలున్నాయి. వీటితోపాటు ఔటర్ లోపల, వెలుపల రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో 167 గ్రామాలున్నాయి. వీటిలో జనాభా ప్రాతిపదికన నగరపంచాయతీలు, మున్సిపాలిటీలుగా చేయాలని కేటీఆర్ సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు. 15 వేల జనాభా దాటితే నగరపంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్చాలని భావిస్తున్నారు. దీంతో కొత్తగా 25 గ్రామాలను పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్చనున్నారు.



తక్షణ విలీన గ్రామాలివే

ఔటర్ లోపల గ్రామాల విలీనం తాత్కాలికంగా వాయిదాపడినా గ్రేటర్‌కు దగ్గరగా ఉన్న బండ్లగూడ, గండిపేట, హైదర్షాకోట్, కోకాపేట, మంచిరేవుల, మణికొండ, నార్సింగ్, నెక్నంపూర్, పీరంచెరువు, పుప్పాలగూడ, వట్టినాగులపల్లి, హయత్‌నగర్‌లోని తొర్రూర్, బ్రాహ్మణపల్లి, మనుగనూరు, కోహెడ, కుత్బుల్లాపూర్ మండలంలోని నిజాంపేట, బాచుపల్లి, ప్రగతినగర్ గ్రామాలను జీహెచ్ఎంసీలో విలీనం చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

ఔటర్ లోపల..వెలుపల

హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్‌రింగ్ రోడ్డు లోపలి వరకు విస్తరించాలనే ఆలోచన ఉంది. దీంతోపాటు ఔటర్‌లో పల గ్రేటర్‌ను అభివృద్ధి చేసి ఔటర్‌కు వెలుపల కొత్తగా చేపట్టనున్న రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో మరిన్ని టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో శివారు గ్రామాల విలీనం తాత్కాలికంగా వాయిదావేసి నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా మార్చాలని కేటీఆర్ ఆదేశాలు జారీచేశారు.

ఆస్తిపన్ను పెంపూ...(దీన్ని బాక్సులో పెట్టుకోవాలి..)

జీహెచ్ఎంసీ పరిధిలో 2008 నుంచి ఆస్తిపన్ను పెంచలేదు. అయితే మధ్యలో వాణిజ్య భవనాలకు చెందిన పన్ను మాత్రం పెంచారు. ప్రతి ఐదేండ్లకోసారి ఆస్తిపన్ను సవరణ జరగాలి. అది జరగలేదు. 2018లో ఆస్తిపన్ను రేట్ల సవరణ చేయాలనే చర్చ మొదలైంది. కానీ, ఎన్నికల నేపథ్యంలో పన్ను పెంపును గ్రామాల విలీనం మాదిరిగానే సర్కార్ వాయిదా వేసింది. ఎన్నికల తర్వాత సవరణ చేస్తున్నట్టు ప్రకటించే అవకాశముంది. ప్రభుత్వం ప్రకటన నుంచి మొదలుపెడితే జీహెచ్ఎంసీతో పాటు ఇతర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ రెసిడెన్షియల్, వాణిజ్య భవనాలకు సంబంధించిన సర్వే చేయించే వరకు సుమారు ఏడాది పట్టే అవకాశముంది. అంటే వచ్చే రెండేండ్లలో ఆస్తిపన్ను పెంచే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలోనే కొత్తగా ఏర్పడే నగర పంచాయతీలు, మున్సిపాలిటీలకు రెండేండ్ల వరకు ఎలాంటి పన్ను ఉండదని మంత్రి కేటీఆర్ ప్రకటించినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి.





సంగీతం వింటూ ఈ ప్రపంచాన్ని మరిచిపోయేవారు కొందరైతే.. సంగీతం వింటూ.. ఉత్తేజాన్ని పొందేవారు మరికొందరు. మనుషులనే కాదు పశుపక్ష్యాదులను సైతం మురిపించే శక్తి సంగీతానికి ఉంది. శతాబ్ధం కిందట కొందరి ఇండ్లకే గ్రామ్‌ఫోన్ రికార్డులు పరిమితమయ్యాయి. ఇప్పుడు మొబైల్ ఉన్న ప్రతివ్యక్తి చేతిలో గ్రామ్‌ఫోన్ రికార్డు ఉన్నట్లే. సంగీత ప్రియుల అభిరుచికి అనుగుణంగా పాతమెలోడీలతో పాటు.. లేటెస్ట్ సాంగ్స్ వరకు అందించే ఎన్నో ఆప్స్ అందుబాటులోకి వచ్చాయి.

ఆప్స్ విందు.. మ్యూజిక్ పసందు..!

గూగుల్ ప్లే మ్యూజిక్

సెర్చింజన్‌గా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన గూగుల్ సంగీత ప్రియులను సైతం అలరిస్తుంది. నచ్చిన పాటను.. వినే సదుపాయం కల్పిస్తుంది. ఎంతో ప్రజాదరణ పొందిన గూగుల్ ప్లే మ్యూజిక్‌లో మీకు నచ్చిన పాటలను వినడంతో పాటు ఇష్టమై పాటలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దాదాపు యాభైవేల పాటల వరకు అప్‌లోడ్ చేసే సదుపాయం ఉంది. వీటిని ఎక్కడైనా.. ఎప్పుడైనా వినివచ్చు. అనేక మ్యూజిక్ ప్లే లిస్టులోని మీకు నచ్చిన పాటను.. సెలక్ట్ చేసుకుని విని ఆనందించవచ్చు.

ఏడాది నుంచి అందించే ప్రయత్నం చేస్తుంది.

Tomahawk

అన్ని రకాల మ్యూజిక్ ట్యూన్స్‌ని వింటూ సంగీత సాగరంలో మునగాలంటే Tomahawk ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీని ద్వారా అన్ని రకాల రేడియో స్టేషన్స్‌ని బ్రౌజ్ చేయడంతో పాటు మీరు వినాలనుకునే ట్రాక్స్‌ని సులభంగా వినవచ్చు. అంతేకాదు మీకు నచ్చిన పాటలను సోషల్ మీడియా వాల్స్‌పై పోస్ట్ చేయవచ్చు. మ్యూజిక్ ఇష్టపడేవారంతా ఒక గ్రూప్‌గా ఏర్పడి మ్యూజిక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.

జెట్‌ఆడియో *HD*

సంగీతమంటే చెవికోసుకునేవారి కోసం ఈ ఆప్ ఎంతో ఉపయోగపడుతుంది. ఆండ్రాయిడ్ వినియోగదారుల ఎక్కువ సంఖ్యలో వాడుతున్న మ్యూజిక్ ఆప్‌లో jetAudio HD ఒకటి. కోరుకున్న పాటలతో పాటు హెచ్‌డి టెక్నాలజీతో మ్యూజిక్‌ను అందించడం ఈ ఆప్ ప్రత్యేకత. మీరు సాధారణ కంటే కొంచం ఎక్కువ బీట్‌లో మీకు ఇష్టమైన సంగీతం వినవచ్చు. బాస్ బూస్ట్, ట్యాగ్ ఎడిటర్, విడ్జెట్స్, ప్లేబ్యాక్ మరిన్ని ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయి.

MediaMonkey

మ్యూజిక్ వినడంతో పాటు కొత్త ట్రాక్ ప్లే చేయాలనుకునేవారికి ఈ ఆప్ ఎంతో ఉపయోగపడుతుంది. కంపోజింగ్‌కు అనువుగా రూపొందించబడిన ఈ ఆప్‌లో వేలాది పాటలు అందుబాటులో ఉన్నాయి. కొత్తగా మ్యూజిగ్ కంపోజింగ్ నేర్చుకునేవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇష్టమైన బీట్‌లో నచ్చిన పాటను సెట్ చేసుకోవచ్చు.

BlackPlayer

చాలామంది ఉపయోగిస్తున్న మ్యూజిగ్ ఆప్‌ల్లో బ్లాక్‌ప్లేయర్ ఒకటి. ఇది టాబ్లెట్‌లో ఉపయోగించడానికి అనుగుణంగా ఉంటుంది. మధురమైన సంగీతాన్ని మరింత చేరువ చేసే ఈ ఆప్ ద్వారా ఎక్కడికి వెళ్లినా సంగీత సామ్రాజ్యాన్ని మీ వెంటే తీసుకువెళ్లవచ్చు. సంగీత అభిమానుల అద్భుతమైన ఎంపికగా ఈ ఆప్‌ను చెప్పవచ్చు. ఇందులో ఉండే చాలా ఫీచర్లు మధురమైన సంగీతాన్ని అందిస్తాయి.

YouTube

ప్రపంచంలోని అత్యంత జనాదరణ పొందిన వెబ్‌సైట్లలో యూట్యూబ్ ఒకటి. కేవలం వీడియోలకే కాదు.. ఎంపి3 వర్షన్‌లో అద్భుతమైన ఆడియో రికార్డులు కూడా యూట్యూబ్‌లో అందుబాటులో ఉంటాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా మ్యూజిక్ వినవచ్చు. మీకు నచ్చిన వాటిని డౌన్‌లోడ్ చేసుకుని ఆఫ్‌లైన్‌లోనూ వీక్షించే, వినే సదుపాయం ఉంది. అంతేకాదు మీకు ఇష్టమైన వారికి మీకు నచ్చిన పాటలను, వీడియోలను షేర్ చేయవచ్చు. సినిమా పాటలే కాదు మ్యూజిక్ ఆల్బమ్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను గుర్తించిన యూట్యూబ్ సరికొత్త మ్యూజిగ్ స్ట్రీమింగ్ సర్వీస్‌ను ఈ

Clementine Music Player

సిస్టంలో సేవ్ చేసుకున్న పాటల్ని మాత్రమే కాకుండా ఆన్‌లైన్‌లో రన్ అయ్యే ఇంటర్నెట్ రేడియో స్టేషన్లను వినాలనుకుంటే Clementine Music Player ఇన్‌స్టాల్ చేసుకోవాలి. సిస్టంలోని 'లోకల్ మ్యూజిక్ లైబ్రరీ' నుంచి మీకు ఇష్టమైన పాటలను సులువుగా వెతకవచ్చు. ఆన్‌లైన్ రేడియో స్టేషన్లు Spotify, Groveshark, Last.fm, Sky.fm, Jamendo...లలో టెలికాస్ట్ అయ్యే ఆడియోలను వినొచ్చు. అంతేకాదు.. Dropbox, Google Drive, Skydrive... మొదలైన క్లౌడ్ స్టోరేజ్ సర్వీసుల్లో దాచుకున్న ట్రాక్స్‌ని కూడా వినే సదుపాయం ఉంది. మీకు నచ్చిన పాటలతో 'ప్లేలిస్ట్'లను క్రియేట్ చేయవచ్చు.

నయామాల్

14న షియోమీ రెడ్ మీ 5 విడుదల

చైనాకు చెందిన మొబైల్స్ తయారీదారు షియోమీ తన నూతన స్మార్ట్‌ఫోన్ రెడ్‌మీ 5ను ఈ నెల 14వ తేదీన విడుదల చేయనుంది. రెడ్‌మీ 5తోపాటు రెడ్‌మీ నోట్ 5 , రెడ్‌మీ 5 ప్లస్ ఫోన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు తెలిసింది. ధర దాదాపు 15,400 రూపాయలు ఉండవచ్చని మార్కెటు వర్గాల అంచనా.

షియోమీ రెడ్‌మీ 5 ఫీచర్లు



- 5.7 ఇంచ్ హెచ్‌డీ ప్లస్ 2.5డి కర్వ్‌డ్ గ్లాస్ డిస్‌ప్లే
- 1440 – 720 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్
- 1.8 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 450 ప్రాసెసర్
- 2/3 జీబీ ర్యామ్, 16/32 జీబీ స్టోరేజ్
- 128 జీబీ ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్
- ఆండ్రాయిడ్ 7.1.2 నూగట్
- హైబ్రిడ్ డ్యుయల్‌సిమ్
- 12 మెగాపిక్సల్ బ్యాక్ కెమెరా, 5 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా
- ఫింగర్‌ప్రింట్ సెన్సార్, ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్
- 4జీ వీవోఎల్‌టీఈ, బ్లూటూత్ 4.2
- 3300 ఎంఏహెచ్ బ్యాటరీ



సెల్ఫీ లవర్స్ కోసం ..!

సెల్ఫీ తీసుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోవడం తో మొబైల్ తయారీ సంస్థలు కూడా ప్రత్యేకంగా సెల్ఫీ ప్రేమికులకు కోసం స్మార్ట్‌ఫోన్లు తయారు చేస్తున్నాయి. తాజాగా సోనీ ఇండియా ప్రీమియం మొబైల్ ఎక్స్‌పీరియా ఎల్2ను మార్కెట్లోకి ప్రవేశ పెట్టింది. ఈ మొబైల్ గోల్డ్, బ్లాక్ రంగుల్లో లభిస్తోంది. 5.5 వైడ్ స్క్రీన్ హెచ్‌డీ డిస్ప్లే, రెండు శక్తివంతమైన కెమెరాలు, 8 మెగా పిక్సెల్ 120 డిగ్రీ సూపర్ వైడ్ యాంగిల్ సెల్ఫీ కెమెరా, 13 మెగా పిక్సెల్ ఎఫ్2.0 ప్రధాన కెమెరాతో వస్తుంది. 3300 ఎంఎహెచ్ బ్యాటరీతో లభిస్తుంది. ఇంటిగ్రేటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్, ఆండ్రాయిడ్ నౌగాట్ ఆపరేటింగ్ సిస్టం, 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ మెమరీ , ఎక్స్‌టర్నల్ మెమరీని 256 జీబీ వరకు పెంచుకోవచ్చు. ధర సుమారు రూ. 19,990.


టెక్‌చాట్..

రోబోటిక్ డాగ్..



ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో వినియోగదారులను ఆకట్టుకుంటున్న సోనీ కంపెనీ మరో సరికొత్త ఆవిష్కరణతో వార్తల్లో నిలిచింది. ఈ సంస్థ రూపొందింటచన రోబోటిక్ డాగ్ 'ఐబో' గత నెల లాస్‌వెగాస్‌లో జరిగిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్)లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. డ్యాన్స్ చేస్తూ ప్రేక్షకులను అలరించింట. కుటుంబ సభ్యుల ముఖాలను చూసి గుర్తించడం ఈ ఐబో ప్రత్యేకత! ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యంతో పనిచేసే ఈ రోబోటిగ్ డాగ్‌లో ప్రధాన కెమెరా రోబో ముక్కులో అమర్చారు. తల పైభాగంలో..టచ్ సెన్సార్లు ఉన్నాయి. తల ఊపుతూ నిజమైన కుక్కలాగే ఐబో కదలికలు ఉన్నాయి. అంతేకాదు ఇంగ్లిషు, జపనీస్ భాషలను అర్థం చేసుకుంటుంది. 1999లో సోనీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ మొదటిసారి రోబోటిక్ డాగ్‌ను రూపొందించింది. అంచనాలను తారుమారు చేస్తూ.. మొదటి 20 నిమిషాల్లోనే వేలసంఖ్యలో రోబోలు అమ్ముడైపోయాయి. ఆ తర్వాత 2006లో రోబోటిక్ పప్పీల ఉత్పత్తిని ఆపేసింది. మళ్లీ పుష్కర కాలం తర్వాత సోనీ తయారుచేసిన రోబోటిగ్ డాగ్ మార్కెట్‌లో సందడి ప్రారంభించింట. ఆధునికీకరించిన ఈ రోబోటిక్ డాగ్ ఎన్ని వేలమంది ఇండ్లలో ప్రత్యక్షమవుతుందో వేచిచూడాలి.

న్యూ ట్రెండ్



సెల్ఫీనీ కార్టూన్‌గా ..

తరచుగా సెల్ఫీలు తీసుకుని సోషల్ సైట్‌ల్లో పోస్ట్ చేసే అలవాటున్న వారికి మరింత అద్భుతంగా వారి సెల్ఫీలను ప్రెసెంట్ చేసే అవకాశం వచ్చింది. సెల్ఫీలను ఆర్ట్‌వర్క్ చేసిన కార్టూన్స్‌గా మార్చుకు నేలా ఆప్స్ అందుబాటులోకి వచ్చాయి. 'ఫివెర్ ఫేసెస్' ఆప్ ఈ సదుపాయాన్ని కల్పిస్తుంది. ప్లేస్టోర్ నుంచి ఈ ఆప్‌ను డౌన్‌లోడ్ చేయండి. ఆ తర్వాత మీరు తీసుకున్న సెల్ఫీని, మీకు నచ్చిన ఇమేజ్‌ని అప్‌లోడ్ చేయండి. ఆర్ట్‌వర్క్ మాదిరిగా సెల్ఫీ, ఇమెజ్ మారిపోతుంది. అంతేకాదు ఈ ఆప్‌లో నుంచి సెల్ఫీలు తీసుకోవచ్చు. తరువాత రకరకాల స్టైయిల్ టెంప్లేట్స్‌ను ఎంచుకుంటే సరిపోతుంది. సెల్ఫీలకు స్టిక్కర్స్, యానిమేటెడ్ గ్రాఫిక్స్‌ను జత చేయాలన్న ఆసక్తి ఉన్నవారు 'సెల్ఫీకామ్' ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ సెల్ఫీలను మరింత అందంగా మార్చుకుని సోషల్ సైట్‌ల్లో అప్‌లోడ్ చేసుకోవచ్చు.

ఫేస్ బుక్ నుంచి మరో ఫీచర్!



ఫేస్ బుక్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్. ఇకపై అవసరంలేని పోస్టులు మీ టైంలైన్‌లో నిండిపోయే సమస్య నుంచి పరిష్కారం లభించింది. ఇందుకోసం ఫేస్‌బుక్ సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. 'స్నూజ్' గా పిలువబడుతున్న ఈ ఫీచర్‌తో మీకు ఇష్టం లేని పోస్టులను, అపరిచిత వ్యక్తులను నుంచి బయటపడవచ్చు.

ఇటీవల ఫేస్ బుక్ అందుబాటులోకి తీసుకువచ్చిన 'స్నూజ్ ' ఫీచర్ ద్వారా ఫ్రెండ్స్, పేజీలు, గ్రూప్స్‌ను తాత్కాలికంగా మ్యూట్ చేయవచ్చు. ఈ ఫీచర్లో 30 రోజుల వరకు పోస్టులను కనిపించకుండా ఆపేందుకు బెస్ట్ ఆప్షన్స్ ఉన్నాయి. 30రోజులు దాటిన తర్వాత...ఆటోమెటిగ్గా పేజీ సాధారణ స్థితికి వస్తుంది. అయితే తిరిగి మళ్లీ మ్యూట్ చేసుకునే సదుపాయం ఉంది.

ఉపయోగించడం సులభమే..

స్నూజ్ బటన్ ద్వారా ఫేస్ బుక్ అకౌంట్లో కనిపించే న్యూస్ ఫీడ్ ఉంటుంది. అందులో ఫ్రెండ్స్ కు సంబంధించిన ఫాలో పేజీలు, గ్రూపుల నుంచి వస్తున్న పోస్టులు ఉంటాయి.

అయితే ఫ్రెండ్, పేజీ నుంచి ఒక పోస్ట్ చూసినప్పుడు...మీరు చేయాల్సిందల్లా ఆ పోస్ట్ రైట్ సైడ్‌లో కనిపించే త్రీడాట్స్ పై క్లిక్ చేయాలి. డ్రాప్ డౌన్ మెను ఓపెన్ కావడంతో పాటు 'స్నూజ్ ఫర్ 30డేస్' ఆప్షన్ కనిపిస్తుంది. దీన్ని సెలక్ట్ చేసుకుంటే 30రోజుల పాటు మీ టైంలైన్‌పై మీరు మ్యూట్ చేసిన వ్యక్తుల, పేజీల సమాచారం కనిపించదు. మీరు పేజీని అన్ ఫాలో చేసినప్పుడు...మీరు ఆ పేజీని చూడలేరు. మీరు ఫాలో కావద్దని అనుకు న్నప్పుడు లేదా...ఫ్రెండ్ గా ఉండాలనుకున్న ప్పుడు కూడా ఇలా చేయవచ్చు. అభ్యంతరకమైన పోస్టులనుంచి తప్పించుకోవచ్చు. దీనికి బెస్ట్ ఆప్షన్ స్నూజ్. దీంతో మీకు ఎలాంటి పోస్టులు వచ్చే అవకాశం ఉండదు.

నమ్మకాలు నిజాలు

చంద్రగ్రహణంతో నష్టమా?

ప్రశ్న : ఈ మధ్యనే సూపర్ మూన్, బ్లడ్ మూన్, బ్లూ మూన్ లనే త్రినామకరణంతో భాసిల్లిన చంద్రుడు గ్రహణానికి గురైనపుడు వివిధ రకాల వాదనల్ని మీడియాలోను, సామాజిక మాధ్యమా ల్లోను చూశాము. ఇలాంటి గ్రహణాలవల్ల నష్టమేమీ లేదా?

- ఎం.జగన్మోహన్‌రెడ్డి, హన్మకొండ

జవాబు: భూమి చుట్టూ తిరిగే ఏకైక సహజ ఉపగ్రహం చంద్రుడు. భూమి సూర్యుని చుట్టూ తిరిగే గ్రహం. సూర్యుడి చుట్టూ భూమి ఓ చుట్టు తిరగడానికి పట్టే కాలాన్ని పరిభ్రమణ కాలం (Period) అంటారు. ఇది సుమారుగా 365 రోజులు. భూమి సూర్యుని చుట్టూ తిరిగే క్రమంలో ఆగమనం ద్వారా సంభవించే కోణీయ ద్రవ్య వేగాన్ని (Angular momentum) ను బాలన్స్ చేయడానికి తన చుట్టూ తాను తిరుగుతుంది. ఈ గమనాన్ని భ్రమణం (spin) అంటాము. భూమికున్న భ్రమణ కాలం (Period of Spin) సుమారు 24 గంటలు. భూమి చుట్టూ తిరిగే చంద్రుడి పరిభ్రమణ కాలం సుమారు 28 రోజులు. అంతేకాదు. చంద్రుడి భ్రమణకాలం కూడా సుమారు 28 రోజులే. అందువల్లే చంద్రుని ఒక సగభాగాన్ని (Hemisphere) మాత్రమే మనం చూస్తాము. నక్షత్రం కావడం వల్ల సూర్యుడు స్వయం ప్రకాశకంగా ఉంటాడు. కానీ భూమి, చంద్రుడు గ్రహ, ఉపగ్రహాలు కాబట్టి వాటికి స్వయం ప్రకాశకత్వం లేదు. సూర్యుడి కాంతి భూమి గుత్త సొమ్ము కాదు. తనకు ఏదేని ప్రాంతానికి మధ్య అడ్డులేనట్లయితే ఏ విధమైన కారణాల ద్వారానూ కాంతి బలహీనం కానట్లయితే సూర్యకాంతి అన్ని ప్రాంతాల మీదా, అన్ని వ్యవస్థల మీదా పడ్తుంది, అలాగే భూమి మీద పడ్డట్టే చంద్రుడి మీద పడ్తుంది. భూమి రోజుకోమారు భ్రమణం చెందడం వల్ల భూమధ్యరేఖకు కొంచెం అటుయిటు సుమారు 12 గంటల పాటు వెలుగు వున్న పగలు, సుమారు 12 గంటల పాటు వెలుగులేని (చీకటి వున్న) రాత్రి ద్యోతకమవుతాయి. అయితే చంద్రుడు మన భూమి చుట్టూ తిరుగుతుండడం వల్ల మన భూమికి సూర్యుడికి మధ్యలో వచ్చేలా కొన్ని రోజులు (భూమికన్నా చంద్రుడే సూర్యుడికి దగ్గరగా వున్నట్లు). మన భూమికి ఆవలగా సూర్యుడికి దూరంగా వున్నట్టు (సూర్యుడి నుంచి భూమికన్నా చంద్రుడే ఎక్కువ దూరంలో వున్నట్టు) మరికొన్ని రోజులు తిరుగుతుంటాడు. ఈ ప్రక్రియలో చంద్రుడి మీద పడ్డ సూర్యకాంతి పరావర్తనం చెంది మన భూమివైపు అగుపించే భాగంలో తేడాలు ఉండడం వల్ల శుక్ల, కష్ణపక్షాలు, అమావాస్య, పౌర్ణమిలు సంభవిస్తాయి.

సూర్యుడి చుట్టూ భూమి తిరిగే దీర్ఘ వ త్తాకార కక్ష్యోపరితలాన్ని (orbital plane) ఎక్లిప్టిక్ (Ecliptic) అంటాము. ఖగోళ పరిభాషలో చెప్పాలంటే భూమి నుంచి చూస్తే సూర్యుడి మార్గాన్ని సాదశ్యంగా(apparently)చూపే గమనోపరితలాన్ని ఎక్లిప్టిక్ అంటారు. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే పరిభ్రమణోపరితలానికి ఖచ్చితమైన పేరులేకున్నా దాన్ని చంద్ర కక్ష్యోపరితలం అనే పిలుద్దాము.

కాసేపు ఎక్లిప్టిక్, చంద్రకక్ష్యోపరితలం రెండూ ఒకే ఉపరితలాన్ని (coplanar) ఆక్రమిస్తున్నా యనుకుందాం. అలాంటప్పుడు భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వస్తాడు. అంటే ప్రతి 28 రోజులకోమారు అంటే ప్రతి అమావాస్య నాడు సూర్యుడికాంతి పడని పగటి భాగం భూమిపై కొంత వుండే అవకాశం వుంది. అంటే ప్రతి 28 రోజులకోసారి సూర్యగ్రహణం వచ్చే అవకాశం వుంది. అలాగే ప్రతి 28 రోజులకోసారి సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి అడ్డు వస్తుంది కాబట్టి ప్రతి 28 రోజులకోసారి అంటే ప్రతి పౌర్ణమినాడు చంద్రగ్రహణం వచ్చే అవకాశమూ వుంది. కానీ అలా జరగడం లేదు. ఎందుకని? అందుకు కారణం ఎక్లిప్టిక్, చందకక్ష్యోపరితలమూ ఒకే ఉపరితలాన్ని ఆక్రమించకపోవడమే. ఈ రెండు ఉపరితలాల మధ్య దాదాపు 5 డిగ్రీల సందు (కోణం లేదా Dihedral angle) వుంది. అందువల్లే అడపాదడపా మాత్రమే సౌరగ్రహణాలు దాదాపు సంవత్సరానికి రెండుసార్లయినా చంద్రగ్రహణాలు (Lunar Eclipses) వస్తాయి. 28 రోజుల వ్యవధిలో పౌర్ణమి పునరావ తం అవుతుంది. ఈ జనవరి నెల 2న భారత దేశంలో పౌర్ణమి సంభవించింది. మళ్లీ అదే జనవరి 31వ తేదీన మరో పౌర్ణమి సంభవించింది. ఇలా ఒకే నెలలో రెండు దఫాలు పౌర్ణమి వచ్చినట్లయితే ఆ రెండో పౌర్ణమి చంద్రుణి? బ్లూ మూన్ అంటారు. ఇలా బ్లూ మూన్ రావడానికి కారణం పౌర్ణమికి, పౌర్ణమికి మధ్య ఉన్న కాలం సుమారు 29 రోజులు కావడం, ప్రతి నెలలో విధిగా 29 రోజులు లేకపోవడం, కాబట్టి సంవత్సరంలో (12 నెలల్లో) సుమారు 13 పౌర?మిలు వచ్చే అవకాశం వుండడానికి వీలుంది. ఒక నోటి లెక్క ప్రకారం ప్రతి 10 సంవత్సరాల వ్యవధిలో సుమారు 7 సార్లు బ్లూ మూన్ పరిస్థితి సంభవిస్తుంది. ఈ పరిస్థితి భూమ్మీద అన్ని దేశాలకు ఒకే విధంగా ఉండదు. మన దేశంలో మళ్లీ మార్చి 2, మార్చి 31న పౌర్ణమి వస్తాయి. అంటే మార్చి 31, 2018 నాటి పౌర్ణమి చంద్రుడు కూడా బ్లూ మూన్ అన్నమాట.

చంద్ర కక్ష్య పూర్తి వ త్తాకారంలో వుండదు. కొంచెం దీర్ఘవ త్తాకారం (Elliptical)లో వుంటుంది. దీని దీర్ఘాక్షం(Apogee) విలువ సుమారు 4 లక్షల కి.మీ. కాగా హ్రస్వాక్షపు (Perigee) విలువ సుమారు 360 వేల కి.మీ. అంటే భూమికి కనిష్ఠంగా 1.8 లక్షల కి.మీ., గరిష్ఠంగా 2 లక్షల కి.మీ. ఉండేలా చంద్రుడు భూమి చుట్టూ పరిభ్రమిస్తాడు. భూమికి అత్యంత చేరువగా వచ్చే సందర్భంలో పౌర్ణమి సంభవిస్తే ఆ పౌర్ణమి చంద్రుడు మామూలు చంద్రుని పరిమాణం కన్నా దాదాపు 14 శాతం పెద్దగా కనిపిస్తాడు. ఇలాంటి గరిష్ఠ రూప పౌర్ణమి చంద్రుణ్ణి సూపర్ మూన్ అంటారు.

చంద్రుడి మీద సౌరకాంతి మూడు మార్గాల ద్వారా పడుతుంది. సూర్యుని కాంతి సరాసరి పడడం, ఇది చాలా ప్రకాశంతం. భూమ్మీద ఉన్న వాతావరణం ద్వారా వక్రీభవనం చెంది చంద్రుని మీద పడే అదేవైపు సౌరకాంతి రెండో వనరు. ఇది పైన పేర్కొన్న దాంతో పోల్చితే చాలా తక్కువ. సౌరకాంతి భూమి మీద పడడం వల్ల భూమికున్న ప్రకాశవంతమైన వాతావరణం మీద (భూ వెన్నెల లాగా) నుంచి పరావర్తనం చెంది కొద్దోగొప్పో చంద్రుని మీద పడ్డ కాంతి మూడో వనరు. ఇది కూడా చాలా స్వల్పం. అయితే అన్ని కాంతుల కన్నా ఎరుపు కాంతికి తక్కువ పరిక్షేపణ నష్టం (Scattering Loss) ఉండడం వల్ల రెండవ, మూడవ వనరుల ద్వారా వచ్చే కాంతిలో అధిక భాగం ఎరుపురంగులోనే చంద్రుణ్ణి చేరుతుంది. మామూలు రోజుల్లోని పౌర్ణమి కాంతి (మొదటి వనరు) తో పోలిస్తే రెండవ, మూడవ వనరుల కాంతి స్వల్పం కాబట్టి పౌర్ణమి వెన్నెల (బ్లూ మూన్ అయినా, సూపర్ మూన్ అయినా) సాధారణంగా తెలుపుగానే వుంటుంది. కానీ చంద్రగ్రహణం సమయంలో మొదటి వనరును దాదాపు భూమి అడ్డుకోవడం వల్ల రెండవ, మూడవ వనరుల ప్రభావం ద్యోతకం అవుతుంది. ఆ ద శ్యం సూపర్‌మూన్ సందర్భంలో మరింత హెచ్చుగా కనిపిస్తుంది. అంటే గ్రహణ చంద్రుడు పూర్తిగా మాయం అయినట్లు కాకుండా కొంచెం ఎరుపు రొట్టెలా కనిపిస్తాడు. ఇలాంటి చంద్రుణ్ణి బ్లడ్ మూన్ అంటారు. ఈ జనవరి 31న సంభవించిన చంద్రగ్రహణం బ్లూ మూన్ కావడంతో పాటు, సూపర్ మూన్ కావడం వల్ల బ్లడ్ మూన్‌గా అవతరించాడు. ఇలాంటి అరుదయిన సంఘటన ఎపుడుబడితే అపుడురాదు. దాదాపు 150 సంవత్సరాల తర్వాత మొన్న జనవరి 31న సూపర్ బ్లడ్ మూన్ గ్రహణం జరిగింది. మన తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం సుమారు 6 గంటల నుండి సుమారుడు రాత్రి 9 గంటల వరకు సాగిన బహన్నీలారుణ (Super Blue Red) చంద్రగ్రహణం ఓ అదుతే ఘట్టం. ఒకరి జీవితంలో ఒకసారి కన్నా ఎక్కువసార్లు సంభవించే అవకాశం లేదు. కొన్ని జీవితాలకు ఆ ఆవకాశమేమీ లేకపోవచ్చు. అలాంటి అరుదయిన ఘట్టాన్ని చూడకుండా నాలుగ్గోడల మధ్య దాక్కున్న మూఢ నమ్మకస్తుల తప్పిదాలు ఆ మూఢత్వాన్ని పోషించే మత రాజకీయాల తంతు కూడా తెలుసుకుందాం.





ప్రొ॥ ఎ. రామచంద్రయ్య
సంపాదకులు, చెకుముకి,
జన విజ్ఞాన వేదిక

డియర్ రీడర్స్..

టెక్నాలజీపరంగా మీరేదైనా సమస్యను ఎదుర్కొన్నారా.. దానిని మీరెలా పరిష్కరించారు..? ఇలాంటి అను భవాలేమైనా ఉంటే మాకు రాసి పంపండి. మా చిరునామా : 'టెక్‌ప్లస్' పేజీ, నవ తెలంగాణ దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్ నెం. 21/1, ఆజమాబాద్, ఆర్.టి.సి కల్యాణ మండపం వీధి, హైదరాబాద్ - 500020.

tech+@navatelangana.com

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

ఆటలు

12

హైదరాబాద్

శనివారం 10 ఫిబ్రవరి 2018

నవతెలంగాణ

పారా సైక్లిస్టులకు పతకాలు

● ఆసియా పారా సైక్లింగ్ చాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ : భారత పారా సైక్లిస్టుల బృందం ఆసియా పారా సైక్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో మూడు పతకాలు గెల్చుకుంది. గతేడాది రజత విజేత దివిజ్ షా భారత బృందాన్ని నడిపించటంతో పాటు, ఈ ఏడాది మరోసారి రజతం గెలిచాడు. హరీందర్ సింగ్ కాంస్యం నెగ్గాడు. గతేడాది పోటీల్లో సైతం హరీందర్ కాంస్య పతకం సాధించాడు. హ్యాండ్ సైక్లింగ్ విభాగంలో మహిళా సైక్లిస్టు మధు బాగ్రి కాంస్యం గెలిచి రికార్డు సృష్టించింది. హ్యాండ్ సైక్లింగ్ విభాగంలో భారత్ తొలిసారి పాల్గొనగా, పాల్గొన్న తొలిసారే పతకం గెలవటం విశేషం. మధు బాగ్రి మాజీ జాతీయ వీల్‌చైర్ టెన్నిస్ చాంపియన్ కాగా గతేడాది కోచ్ సలహాతో ఆమె సైక్లింగ్ సాధన చేసి బరిలో దిగింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పతకాలు నెగ్గటంపై సైక్లిస్టులు హర్షం వ్యక్తం చేశారు.



ఘనంగా ప్రారంభమైన
వింటర్ ఒలింపిక్స్

భారత్ తరపున ఇద్దరే ఆటగాళ్లు



పియాంగ్‌చాంగ్ (దక్షిణకొరియా): ఎముకలు కొరికే చలిలో దక్షిణకొరియాలోని పియాంగ్‌చాంగ్ ఒలింపిక్ స్టేడియంలో కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలు, బాణసంచా వెలుగుల మధ్య వింటర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. దక్షిణకొరియా అధ్యక్షుడు మూన్ జే యిన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొత్తం 92 దేశాల నుంచి జట్లు ఈ ఒలింపిక్స్‌లో పోటీపడుతున్నాయి. ప్రతి దేశానికి చెందిన జట్టు ఆటగాళ్లు వేడుకల్లో పాల్గొన్నారు. తమ జాతీయ పతాకాన్ని చేత పట్టుకుని రెట్టించిన ఉత్సాహంతో క్రీడాకారులు స్టేడియంలో సందడి చేశారు. స్కీయింగ్, స్కేటింగ్, లుజ్, ఐస్ హాకీ సహా 15 క్రీడల్లో 102 ఈవెంట్లలో నిర్వాహకులు పోటీలు నిర్వహించనున్నారు. ఈ విశ్వ క్రీడల కోసం కొరియా రూ. 83 వేల కోట్ల రూపాయలను ఖర్చుచేసినట్టు సమాచారం. మొత్తం 13 వేదికల్లో పోటీలు జరగనున్నాయి. పోటీలకు ముందు ఉద్రిక్త పరిస్థితులకు కారణమైన నార్త్ కొరియా ఆ తర్వాత మెత్తబడడం మెగా ఈవెంట్‌కు సానుకూలాంశం కాగా ఒకానొక సమయంలో ఇరు కొరియా దేశాల మధ్య సంయుక్త మహిళా హాకీ జట్టును బరిలోకి దించాలనే చర్చలు కూడా జరిగాయి.

ఇక శీతాకాల ఒలింపిక్స్‌లో ఇద్దరు ఆటగాళ్లు భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లూగ్ విభాగంలో కేశవన్, 15 కిమీ. ఫ్రీస్టైల్ స్కీయింగ్‌లో జగదీష్ సింగ్ బరిలోకి దిగనున్నారు. కేశవన్‌కు ఇదే చివరి ఒలింపిక్స్. జగదీష్‌పై పతక ఆశలు ఉన్నాయి. ఈ నెల 10, 11 తేదీల్లో కేశవన్ పాల్గొనే పోటీలు జరుగుతాయి. 16న జరిగే ఫ్రీస్టైల్ స్కీయింగ్‌లో జగదీష్ బరిలోకి దిగనున్నాడు. ఈ నెల 25 వరకు వింటర్ ఒలింపిక్స్ జరగనున్నాయి.

అంకిత దూకుడు

● హాంగ్‌కాంగ్‌పై భారత్ విజయం ● ఫెడ్ కప్



అంకిత రైనా

న్యూఢిల్లీ : అద్భుతమైన ఫామ్‌తో చెలరేగుతున్న భారత అగ్ర శ్రేణి టెన్నిస్ క్రీడాకారిణి అంకిత రైనా దూకుడు కొనసాగించింది. ఫెడ్ కప్ టైలో భాగంగా జరుగుతోన్న ఆసియా/ఓసియానా గ్రూప్ 1 మ్యాచుల్లో వరుసగా మూడో వ్యక్తిగత విజయాన్ని నమోదు చేసింది. శుక్రవారం హాంగ్‌కాంగ్‌తో జరిగిన పోరులో భారత్ 3-0తో గెలుపొందింది. తొలుత కర్మాన్ కౌర్ తాండి 6-3, 6-4తో యూడిస్ చాంగ్‌పై నెగ్గి భారత్‌కు 1-0 ఆధిక్యాన్నిచ్చింది. మ్యాచ్‌లో పలుమార్లు అనవసర తప్పిదాలు చేసినా పట్టువదలని కర్మాన్.. వరుసగా నాల్గు పరాజయాల అనంతరం గెలుపు రుచి చూసింది. ఇక మొక్కవోని దీక్షతో ఫెడ్ కప్ పోరులో పోరాడుతోన్న అంకిత.. మరోసారి తనకన్నా మెరగైన ర్యాంకర్‌ను మట్టికరిపించింది. లింగ్ జాంగ్‌పై 6-3, 6-2తో పైచేయి సాధించింది. సింగిల్స్ విజయాల జోరుతో డబుల్స్ క్రీడాకారిణీలు సైతం ఈవెంట్‌లో తొలిసారి మెరిశారు. ప్రార్థన తొంబరే, ప్రాంజల యడ్లపల్లి జోడీ 6-2, 6-4తో క్వాన్ యౌ ఎన్‌జీ, చింగ్ హువులపై సునాయసంగా గెలుపొందింది. 2016 ఫిబ్రవరిలో కజకిస్థాన్‌పై 3-0తో గెలుపొందిన తర్వాత.. అలాంటి విజయం భారత్‌కు దక్కటం ఇదే తొలిసారి. పూల్ బిలో నాల్గో స్థానంలో ఉన్న చైనీస్ తైపేయితో భారత్ నేడు ఎలిమినేషన్ ప్లే ఆఫ్‌లో తలపడనున్నది.

అక్షత్, అంబటి అదరహో

● నాల్గు వికెట్ల తేడాతో సౌరాష్ట్రపై హైదరాబాద్ విజయం
● విజయ్ హజారే ట్రోఫీ



అంబటి రాయుడు

హైదరాబాద్ : ఉత్కంట పోరులో హైదరాబాద్ విజయం సాధించింది. అంబటి రాయుడు సారథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్‌లో మూడో గెలుపు అందుకున్నది. శుక్రవారం జరిగిన గ్రూప్ డి పోరులో సౌరాష్ట్రపై నాల్గు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ అక్షత్ రెడ్డి (94, 96 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ అంబటి రాయుడు (76, 83 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగటంతో మరో నాల్గు వికెట్లు చేతిలో ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. అంతకు ముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. సామర్థ్ వ్యాస్ (57), ప్రేరక్ మన్‌కడ్ (62) అర్థ శతకాలతో మెరిశారు. ఆర్పిత్ వసవాడా (49), చిరాగ్ జాని (39)లు రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ ఒక్కడే మూడు వికెట్లు కూల్చగా.. రవితేజ, రవికిరణ్, మెహదీ హసన్, ఆకాశ్ భండారీలు తలా ఓ వికెట్ తీసుకున్నారు. లక్ష్య ఛేదనలో అక్షత్, అంబటిలు హాఫ్ సెంచరీలతో చెలరేగగా ఆల్‌రౌండర్ ఆకాశ్ భండారీ (41 నాటౌట్) ఒత్తిడికి లోను కాకుండా ఆడి.. మరో మూడు బంతులుండగానే హైదరాబాద్ విజయాన్ని ఖాయం చేశాడు. సాకేత్ సాయిరాం (7 నాటౌట్) ఆకాశ్‌కు తోడుగా నిలిచాడు. తాజా విజయంతో గ్రూప్‌లో 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది రాయుడు సేన. జమ్ము కశ్మీర్‌తో హైదరాబాద్ తదుపరి లీగ్ మ్యాచ్ సోమవారం జరుగుతుంది.

భారత జట్లు ఔట్

● సింధు, కిదాంబి మెరిసినా క్వార్టర్స్‌లో ఓటమి ● ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్



కిదాంబి శ్రీకాంత్



సింధు

న్యూఢిల్లీ : ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత జట్లు నిష్క్రమించాయి. స్టార్ షట్లర్ల మెరుపులు భారత్‌ను సెమీస్‌లో నిలుపలేకపోయాయి. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో పురుషుల జట్టు చైనా చేతిలో 1-3తో ఓడగా.. మహిళల జట్టు ఇండోనేషియా చేతిలో 1-3తో ఓటమి పాలైంది. శుక్రవారం జపాన్‌తో పోరులో మాదిరిగానే మహిళల టీమ్‌లో సింధు మాత్రమే విజయం సాధించింది. ఫిట్రియానితో జరిగిన తొలి సింగిల్స్‌లో 21-13, 24-22తో గెలుపొందింది. ఆ తర్వాత వరుసగా మూడు పరాజయాలు చవిచూసిన జట్టు ఫలితంపై ప్రభావం చూపబోని నాల్గో పోరు ఆడకుండానే టోర్నీ నుంచి వెనుదిరిగింది. అశ్విని పొన్నప్ప, ఎన్ సిక్కి రెడ్డిల జోడీ 5-21, 16-21తో గ్రేసియా పొల్లి, అప్రియాని రహాయులకు తలవంచారు. మరో సింగిల్స్‌లో హన్నా రమదిని తెలుగమ్మాయి కుదరవల్లి శ్రీ కృష్ణ ప్రియను 21-8, 21-15తో ఓడించింది. సంయోగిత గోర్పాడె, సింధుల రెండో డబుల్స్ జంట 9-21, 18-21తో ఇండోనేషియా జంట అంగియా అవాండా, మహాదేవి ఇస్తారని చేతిలో ఓడిపోయింది. పురుషుల జట్టుది సైతం అదే పరిస్థితి. కిదాంబి శ్రీకాంత్ 14-21, 21-16, 21-7తో యుకి షిపై తొలి గెలుపు సాధించినా.. తదుపరి మ్యాచుల్లో షట్లర్లు ఓటమి బారిన పడ్డారు. సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు 17-21, 18-21తో.. మను అత్రి, బి సుమీత్ రెడ్డిల జంట 21-14, 19-21, 14-21తో చైనా జోడీల చేతిలో పోరాడి ఓడారు. బి సాయి ప్రణీత్ సైతం 21-9తో శుభారంభం చేసినా, తదుపరి సెట్లలో 11-21, 17-21తో వెనుకంజ వేశాడు. దీంతో సమీర్ వర్మ ఆడాల్సిన సింగిల్స్ మ్యాచు ఆడకుండానే భారత్ ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది.

చరిత్ర సృష్టిస్తారా?

భారత్, దక్షిణాఫ్రికాల మధ్య నాల్గో వన్డే నేడు

ఇప్పటివరకు దక్షిణాఫ్రికా గడ్డపై ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో రెండు వన్డేలకు మించి గెలవని భారత్ తాజా పర్యటనలో.. ఆరు వన్డేల సిరీస్‌లో వరుస విజయాలతో 3-0తో ముందంజ వేసి చరిత్ర తిరగరాసింది. పరుగుల యంత్రం విరాట్ కోహ్లి భీకర బ్యాటింగ్ విన్యాసాలు ఓ పక్క.. సఫారీలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న మణికట్టు స్పిన్నర్ల ద్వయం యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్ ఓ పక్క అద్భుత ఫామ్ అంటే ఇదే అనుకునేలా ఆకట్టుకుంటోన్న టీమ్ ఇండియా.. నాల్గో వన్డే విజయంపై కన్నేసింది. సిరీస్ సాధించి చరిత్ర సృష్టించడానికి సిద్ధమైంది. నాల్గో వన్డేలో నైనా సఫారీలు భారత్‌కు పోటీనివ్వగలరా అనేది సందేహమే.

● సిరీస్ విజయంపై కన్నేసిన కోహ్లి సేన
● డివిలియర్స్ రాకతో ఉత్సాహంలో సఫారీలు
● సాయంత్రం 4.30 నుంచి సోనీ టెన్‌లో..

నవ తెలంగాణ- జోహనెస్‌బర్గ్



సాధనలో విరాట్ కోహ్లి ..

ఉపఖండం వీడితే భారత్ గర్జించే పులి కాదు అన్న వారి నోళ్లు మూత పడేలా.. బౌన్సీ పిచ్‌లపై తడబడినపుడు వేలెత్తి చూపిన విమర్శకుల నుంచే తర్వాత ప్రశంసలు అందుకునేలా.. వరుస విజయాలతో కోహ్లి సేన దూసుకుపోతున్నది. ఆఖరు టెస్టు విజయం తర్వాత ఆత్మ విశ్వాసంతో ఆడటం మొదలెట్టిన టీమ్ ఇండియా మరోసారి వెనుతిరిగి చూడలేదు. వరుసగా మూడు వన్డేల్లోనూ సాధికారిక విజయాలు నమోదు చేసింది. దక్షిణాఫ్రికా జట్టులో సీనియర్ ఆటగాళ్ల లేకపోవటం వల్లే భారత్ గెలుపు సులువైంది అనుకుంటే అది ముమ్మాటికీ తప్పే. ఎందుకుంటే స్వదేశంలో సఫారీలది తిరుగులేని రికార్డు. ప్రత్యేకించి భారత్‌పై మెరుగైన రికార్డు వారి సొంతం. అలాంటిది దక్షిణాఫ్రికా పచ్చిక పిచ్‌లపై బ్యాటింగ్, బౌలింగ్‌లలో సమిష్టిగా రాణిస్తూ.. సిరీస్ సాధన దిశగా అడుగులేస్తోన్నది టీమ్ ఇండియా. ఆరు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే 3-0తో ముందంజలో ఉన్న భారత్.. న్యూవాండరర్స్ మైదానంలో నేడు జరుగనున్న నాల్గో వన్డే విజయంతో సిరీస్‌పై కన్నేసింది. భారత్‌కు కనీస పోటీనివ్వలేకపోయిన దక్షిణాఫ్రికా జట్టు డివిలియర్స్ పునరాగమనంతో కొంత ఉత్సాహంగానే కనిపిస్తోన్నా.. భారత్‌కు కనీస పోటీనిస్తే అది గొప్పే అవుతుంది.

మిడిలార్డర్ రాణించాలి : భారత బ్యాటింగ్ లైనప్‌లో మిడిలార్డర్ ఆటగాళ్లు రాణించాల్సిన అవసరం ఉన్నది. ఓపెనర్ రోహిత్ శర్మ సహా పాండ్య, జాదవ్‌లు నిలకడగా ఆడితే మేలు. భారమంతా సారథి కోహ్లి భుజస్కందాలపై మోపటం జట్టుకు ఏమాత్రం ఆరోగ్యకరం కాదు. కీలక సమయాల్లో బ్యాట్‌తో మెరుస్తోన్న భువనేశ్వర్ నిలకడను చూసి మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉన్నది. మిగిలిన బ్యాట్స్‌మెన్ ఫెయిలైతే, కోహ్లిని ఔట్ చేస్తే సఫారీలలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అది భారత్‌కు ప్రతికూల అంశం. కాబట్టి ఓపెనర్లు, కోహ్లినే గాక మిగిలిన బృందం పరుగుల సాధనపై దృష్టి పెడితే మంచిది. సామాజికి మాధ్యమాలల్లో సైతం అభిమానులు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తుండటం యాధృచ్ఛికమేమీ కాదు. ఇక బౌలింగ్ విషయానికోస్తే మణికట్టు మాంత్రికులు మరోసారి చెలరేగాలనే ఉత్సాహంతో ఉన్నారు. జశ్‌ప్రీత్ బుమ్రా సహా భువనేశ్వర్ కుమర్ పేస్ బాధ్యతను పంచుకోనున్నారు.



ఏబీ డివిలియర్స్

డివియర్స్ పునరాగమనం: విధ్వంసక బ్యాట్స్‌మన్ ఏబీ డివిలియర్స్ వేలు గాయం నుంచి కోలుకున్నాడు. నాల్గో వన్డేలో బరిలోకి దిగుతాడని టీమ్ మేనేజ్‌మెంట్ తెలపింది. ప్రతికూల పరిస్థితుల్లో సైతం మ్యాచ్‌ను మలుపు తిప్పగల సత్తా ఏబీ సొంతం. దీంతో సఫారీలు కొంత ఉత్సాహంగా ఉన్నారు. అయినా డివిలియర్స్ ఒక్కడి ప్రదర్శనతోనే గెలిచేయటం కష్టం. ఓపెనర్లు ఏడెన్ మార్క్‌రం, హషీమ్ ఆమ్లాలు రాణించాలని చూస్తోన్నారు. ఇప్పటికే బ్యాట్స్‌మెన్ అంతా నెట్ సెషన్లలో స్పిన్నర్లతో సాధన చేశారు. మరి భారత మణికట్టు మాంత్రికులను ఎదుర్కోగలరో లేదో మైదానంలో దిగితే తప్ప తెలియదు. బౌలింగ్ బృందంలో మోర్నీ మోర్కెల్ తుది జట్టులోకి వస్తుండటంతో కగిసో రబాడా, లుంగిసాని ఎంగిడిలలో ఒకరికే బరిలో దిగే అవకాశం వస్తుంది. డివిలియర్స్ రాకతో ఖాయా జొండో మరోసారి బెంచ్‌కు పరిమితం కానున్నాడు.

పిచ్/వాతావరణం : వాండరర్స్ చక్కటి బ్యాటింగ్ పిచ్. దీంతో పరుగుల వరద ఆశించవచ్చు. నాల్గో వన్డేకు వర్ష సూచన ఉన్నది. చిరు జల్లులు కురవొచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం మొదలయ్యే మ్యాచ్ దక్షిణాఫ్రికాలో డే-నైట్ మ్యాచ్ కావటంతో రెండో ఇన్నింగ్స్ ఆడే జట్టును వరుణుడు పలకరించే ఆస్కారమున్నది. చినుకులు పడితే మాత్రం పిచ్ సీమర్లకు అనుకూలిస్తుంది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లి, అజింక్య రహానె, హార్దిక్ పాండ్య, ఎమ్ఎస్ ధోని, కేదార్ జాదవ్, భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహాల్, జశ్‌ప్రీత్ బుమ్రా

దక్షిణాఫ్రికా : ఏడెన్ మార్క్‌రం, హషీమ్ ఆమ్లా, జేపీ డుమిని, ఏబీ డివిలియర్స్, డెవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, క్రిస్ మోరిస్, ఆండిలె ఫెహ్లుక్వాయో, కగిసో రబాడా/లుంగిసాని ఎంగిడి, మోర్నీ మోర్కెల్, ఇమ్రాన్ తాహిర్.

క్లీన్ స్వీప్ గురి

మహిళల ఆఖరు వన్డే నేడు



పోచెఫ్‌స్ట్రూమ్ : 2-0తో సిరీస్ గెల్చిన మిథాలీ సేన.. ఆఖరు వన్డే విజయంతో సఫారీలను వైట్‌వాష్ చేయాలని చూస్తోంది. ప్రపంచ కప్ రన్నరప్ అనంతరం దాదాపు ఆరు నెలల విరామం తర్వాత మైదానంలో దిగిన అమ్మాయిలు అదిరిపోయే ఫామ్‌లో ఉన్నారు. పురుషుల జట్టుకు మాదిరే సమిష్టిగా రాణిస్తూ సిరీస్ క్వీన్‌స్వీప్‌కు సిద్ధమయ్యారు. ఇక సఫారీలు మూడు వన్డేల సిరీస్‌లో తుది వన్డే గెల్చి పరువు నిలుపుకోవాలిని చూస్తోన్నారు. భారత్ తరపున స్మృథి మంధాన, మిథాలీ, హర్మన్‌ప్రీత్‌లు కీలకం. బౌలింగ్‌లో జులన్ గోస్వామి మెరుపులను మరోసారి జట్టు ఆశిస్తోంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

ముగిసిన జాతీయ రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలు



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

మూడు రోజులుగా హైదరాబాద్‌లోని ఎల్‌బీస్టేడియంలో జరుగుతున్న 63వ ఎస్‌జీఎఫ్ఐ బాలబాలికల రగ్బీ నేషనల్ చాంపియన్‌షిప్-2018 పోటీలు శుక్రవారం ముగిసాయి. ఈ పోటీల్లో 14 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. అండర్-19 బాలుర విభాగంలో బీహార్ జట్టు 17-14 స్కోరుతో ఒడిస్సా జట్టుపై గెలుపొంది విజేతగా నిలిచింది. అండర్ -19 బాలికల విభాగంలో ఒడిస్సా జట్టు 31-05 స్కోరుతో బీహార్ జట్టుపై గెలుపొంది విజేతగా నిలిచింది. అండర్-17 బాలుర విభాగంలో ఢిల్లీ, బాలికల విభాగంలో బీహార్ రాష్ట్రాలు విజేతలుగా నిలిచాయి. శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు సాట్స్ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి పతకాలను, ట్రోఫీలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సత్యనారాయణరెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రాంరెడ్డి, ప్రేమ్‌రాజ్, సుధాకర్‌రెడ్డి, సోమేశ్వర్‌రావు పాల్గొన్నారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-00020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en